PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 45 సంచిక : 101 | విజయవాడ, బుధవారం 12 నవంబర్ 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 12 November 2025 | Rs

పారిశ్రామిక సమ్మిట్ పేరిట కార్పొరేట్లకు వరాలు.. కార్మికులపై భారాలా ?

- 'ఆంధ్రప్రదేశ్ లేబర్ సమ్మిట్ - 2025'లో పలువురు వక్తలు

8



టీమిండియా సాధన షురూ

14నుంచి దక్షిణాఫ్రికాతో తొలిటెస్ట్

8

తక్షణ సాయంగా రూ.2,622 కోట్లు

కేంద్ర బృందాన్ని కోరిన సిఎం • 10 లక్షల మంది తుపాన్‌తో ఇబ్బందులు పడ్డారని వివరణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రానికి మొంథా తుఫాను వల్ల తీవ్రంగా నష్టపోయిన రాష్ట్రానికి 2,622 కోట్ల రూపాయలు తక్షణ సాయంగా మంజూరు చేసేలా సిఫార్సు చేయాలని కేంద్ర బృందాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. తుపాను నష్టంపై రాష్ట్రానికి వచ్చిన కేంద్ర బృందం సభ్యులు మంగళవారం సిఎం క్యాంపు కార్యాలయంలో ఆయనతో సమావేశమయ్యారు. క్షేత్రస్థాయి పరిశీలనలు సిఎం దృష్టికి తీసుకొచ్చారు. కోనసీమ, తూర్పుగోదావరి, ఏలూరు, కృష్ణా, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో వేర్వేరు ప్రాంతాలను సందర్శించినట్లు సిఎంకు బృంద నాయకులు పాసుమీ బసు వివరించారు. అనంతరం సిఎం మాట్లాడుతూ నష్టంపై త్వరితగతిన నివేదికను కేంద్రానికి ఇచ్చి, ఉదారంగా ఆదుకునేలా సిఫార్సు చేయాలని కోరారు. రహదారులు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు తక్షణ సాయంగా రూ.2,622 కోట్లు కావాల్సి వస్తుందని చెప్పారు. తుపాను కారణంగా ఇళ్లు, రహదారులు, విద్యుత్ స్తంభాలు, పంటలు, ఆక్వా, చేనేత రంగాలు దెబ్బతిన్నాయని మొత్తంగా రూ.6384 కోట్ల నష్టం వాటిల్లిందని తెలిపారు. నష్టం అంచనాలను ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా బృందానికి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 443 మండలాల్లో 3,109 గ్రామాలు మొంథా తుపానుకు ప్రభావితమయ్యాయని వివరించారు. దాదాపు 10 లక్షల మంది తుపానుతో ఇబ్బందులు పడ్డారని తెలిపారు. 1.11 లక్షల కుటుంబాల ప్రజలు నిరాశ్రయులయ్యారని చెప్పారు. 3.36 లక్షల కుటుంబాలకు రూ.3000 చొప్పున సాయం అందించామని చెప్పారు.



కేంద్ర బృందంతో చర్చిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు

సముద్ర కోత నివారణకు నిధులు

తూర్పుకోస్తాలో ఉన్న ఆంధ్రప్రదేశ్ తరచూ తుపాన్ల సమయంలో ప్రభావితమౌతోందని, ముందస్తు హెచ్చరికలు చేస్తున్నా నష్టాన్ని నివారించలేకపోతున్నామని ముఖ్యమంత్రి కేంద్ర బృందానికి తెలిపారు. సముద్రపునీరు, వాగుల నుండి వచ్చే ఆకస్మిక వరదల వల్ల పంటలు, రహదారులు పెద్దఎత్తున దెబ్బతింటున్నాయని వివరించారు. తీర ప్రాంతాల్లో వేర్వేరు చోట్ల కోతలను నివారించేందుకు అవసరమైన పనులు చేపట్టేందుకు నిధులిచ్చేలా చూడాలని కోరారు. కాకినాడ సమీపంలోని ఉప్పాడ వద్ద సముద్రపుకోత నివారణ కోసం చేపట్టే పనులకు రూ.323 కోట్లు విశాఖ సమీపంలో రూ.203 కోట్లు, శ్రీకాకుళం సమీపంలో రూ.98 కోట్లు అవసరముందని, వాటిని కేటాయించాలని కోరారు. అలాగే పిడుగుల హెచ్చరికల వ్యవస్థకు రూ.11.77 కోట్లు, అగ్నిప్రమాదాల నివారణవ్యవస్థల ఏర్పాటుకు రూ.18.48 కోట్లు ఇప్పించాలని సూచించారు. వ్యవసాయ పంటలతో పాటు ఆక్వా, పశుసంవర్ధకం, చేనేతరంగం కూడా తీవ్రంగా నష్టపోయినట్లు కేంద్ర ప్రభుత్వ బృందానికి ఇచ్చిన నివేదికలో పేర్కొంది.

కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో భేటీ

కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి కలిశారు. వీరిద్దరి మధ్య రాష్ట్రంలోని వ్యవసాయం, మైనర్ ఇరిగేషన్‌తో పాటు పలు అంశాలపై గంటపాటు చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల మొంథా తుపాన్‌తో రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని కేంద్రమంత్రికి సిఎం వివరించారు. మైనర్ ఇరిగేషన్ కింద సాగుచేసే రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారం కావాలని కోరారు. పిఎం-ఆర్‌కెవివై-పిడిఎంసి స్కీమ్ కింద అదనపు నిధులు కేటాయించాలని సిఎం విజ్ఞప్తి చేశారు. 2024-25, 2025-26 ఆర్థిక సంవత్సరాలకు కలిపి రూ.695 కోట్లు ఇవ్వాలని కోరారు.

నష్టం వివరాలు

దెబ్బతిన్న ఇళ్లు :	4,566
దెబ్బతిన్న పంట :	1.61 లక్షల హెక్టార్లు
దెబ్బతిన్న రహదారులు :	4,794 కిలోమీటర్లు
పాడైన ట్రాన్స్‌ఫార్మర్లు :	2318
పాడైన విద్యుత్ స్తంభాలు :	12,856
రిలీఫ్ క్యాంపులకు తరలించిన వారు :	1.92లక్షల మంది

ఢిల్లీ పేలుళ్లపై దర్యాప్తు ముమ్మరం

- కేసు ఎన్ఐఎకి అప్పగింత
- అదుపులో ముగ్గురు వైద్యులు

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన దేశ రాజధాని ఢిల్లీలో ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుళ్ల దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. ఈ ఘటనకు సంబంధించి ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ వివిధ ప్రాంతాల్లో ముగ్గురు వైద్యులను అదుపులోకి తీసుకుంది. పేలుడు జరిగిన కారులోని వ్యక్తిని పుల్వామా నివాసి డాక్టర్ ఉమర్‌గా భావిస్తున్నామని ప్రభుత్వ వర్గాలు మీడియాకు తెలిపాయి. ఢిల్లీ పోలీసులు యుఎపిఎ కింద, పేలుళ్ల చట్టం కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారంతో దర్యాప్తు బాధ్యతలను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ)కు అప్పగించారు. కాగా నిన్నటి ఘటనలో మృతుల సంఖ్య 13కి చేరుకుంది. ఢిల్లీలోని వివిధ ఆసుపత్రుల వద్ద బాధితుల బంధువుల రోదనలతో పరిసర ప్రాంతాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. బూటన్ రాజు జన్మదిన సంబరాల్లో పాల్గొనేందుకు వెళ్లిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేలుళ్ల ఘటనను తీవ్రంగా ఖండించారు. ఈ దారుణానికి బాధ్యులైన వారిని, కుట్ర పన్నిన వారిని ఎవరినీ వదిలిపెట్టేది లేదని ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం స్పష్టం చేశారు. మరోవైపు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇప్పటికి రెండుసార్లు ఉన్నతస్థాయి భద్రతా సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని కోణాల్లో నుండి దర్యాప్తు జరుగుతోందని చెప్పారు. బాధితులకు రూ.10 లక్షల నష్టపరిహారాన్ని ముఖ్యమంత్రి రేఖా గుప్తా ప్రకటించారు.

ముగ్గురు డాక్టర్లు అదుపులోకి

దర్యాప్తు ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో ఫరీదాబాద్ అల్ ఫలాహ్ యూనివర్శిటీ నుండి మరో ముగ్గురు డాక్టర్లను అదుపులోకి తీసుకున్నారు. వారిని ముజామ్మిల్ షకీల్, ఉమర్ మహ్మద్, షాహీన్ షాహిద్‌లుగా గుర్తించారు. వీరిలో షాహిన్ లక్నోకు చెందిన వ్యక్తి కాగా మిగిలిన ఇద్దరు కాశ్మీర్‌కు చెందినవారు. వీరు ముగ్గురు కూడా ఫరీదాబాద్ ఆస్పత్రిలోనే పనిచేస్తున్నారని దర్యాప్తు అధికారులు గుర్తించారు. పైగా యూనివర్శిటీ కమ్ ఆస్పత్రి అయిన ఆ సెంటర్‌లో వీరు సీనియర్ డాక్టర్లుగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఫరీదాబాద్‌లో 2900కిలోల పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్న కేసులో ముజామ్మిల్ పేరు బయటకు వచ్చింది. ఫరీదాబాద్‌లో ముజామ్మిల్ అద్దెకు తీసుకున్న రెండు గదుల నుండి వీటిని స్వాధీనం చేసుకున్నారు. నిజానికి ముజామ్మిల్ యూనివర్శిటీ కేంపస్‌లోనే వుంటున్నా ఈ గదులు అద్దెకు తీసుకున్నాడు. పైగా ముజామ్మిల్ సహచరునికి చెందిన కారు నుండి రైఫిల్స్, మందుగుండు సామాగ్రిని కూడా స్వాధీనం చేసుకున్నారు. జైషే మహ్మద్ మహిళా విభాగానికి భారత్‌లో ఒక బ్రాంచిని ఏర్పాటు చేసే బాధ్యతను షాహిన్‌కు అప్పగించినట్లు తెలుస్తోంది. ఎర్రకోట మెట్రో స్టేషన్‌ను బుధవారం కూడా మూసివేస్తున్నట్లు ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ ప్రకటించింది. పేలుళ్ల నేపథ్యంలో భారత్-నేపాల్ సరిహద్దు వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు.

మూడు రోజులుగా అజ్ఞాతం

ఢిల్లీ ఆత్మాహుతి దాడి అనుమానితుడుగా భావిస్తున్న డాక్టర్ ఉమర్ ఈ ఘటనకు ముందు మూడు రోజులుగా తన ఫోన్‌ను స్విచ్ఛాఫ్ చేసుకుని అజ్ఞాతంలో వున్నట్లు తెలుస్తోంది. పేలుడు జరిగిన ఐ 20 కారును చివరిగా కొనుగోలు చేసిన వ్యక్తి కూడా తనే అని అనుమానిస్తున్నారు. ఈ కారు ఉమర్ చేతికి రావడానికి ముందుగా అనేక చేతులు మారింది. ఈ పేలుడులో ఉపయోగించిన పేలుడు పదార్థాలు ఏమిటనేది తెలుసుకోవడానికి ఫోరెన్సిక్ నివేదిక కోసం వేచి వున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఫరీదాబాద్‌లో పెద్దమొత్తంలో దొరికిన పేలుడు పదార్థాలకు, ఢిల్లీ పేలుడుకు సంబంధం వుందని భావిస్తున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

పేలుడు పదార్థాల్లో ఏమున్నాయి?

ఎర్ర కోట సమీపంలో జరిగిన పేలుళ్లలో వాడింది అమ్మోనియం నైట్రేట్, ఇంధన ఆయిల్, డెటొనేటర్లు అయి వుండొచ్చునని ప్రాథమిక నిర్ధారణలను బట్టి తెలుస్తోందని పోలీసులు చెబుతున్నారు.

ఆందోళనకరం

- ఢిల్లీ ఘటన బాధిత కుటుంబాలకు సిపిఎం సంతాపం

న్యూఢిల్లీ : దేశ రాజధానికి నట్టనడిబొడ్డున సోమవారం రాత్రి జరిగిన భయంకరమైన బాంబు దాడిని సిపిఎం తీవ్రంగా ఖండించింది. ఈ పేలుడు ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సంతాపాన్ని తెలియచేసింది. ఈ మేరకు పొలిట్‌బ్యూరో ఒక ప్రకటన విడుదల చేసింది. ఢిల్లీకి చుట్టుపక్కల ప్రాంతాల్లో పెద్ద మొత్తంలో పేలుడు పదార్థాలు, తుపాకులు స్వాధీనం చేసుకున్నట్లు వార్తలు వస్తుండడం పట్ల తీవ్రంగా కలత చెందుతున్నామని పొలిట్‌బ్యూరో పేర్కొంది. ఇప్పుడు ఈ దాడికి ఆ పేలుడు పదార్థాల స్వాధీనానికి సంబంధం వుందని అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. దీన్నిబట్టి చూస్తుంటే ఇదంతా ఒక పథకం ప్రకారం అమలు చేసిన ప్రణాళికలా వుందని తెలుస్తోందని పేర్కొంది. ఈ నెట్‌వర్క్ వెనుక ఎవరున్నారో వారందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని సిపిఎం పేర్కొంది. ఎలాంటి రెచ్చగొట్టే చర్యలకు పాల్పడకుండా శాంతి, సామరస్యతలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

జ్యుడీషియల్ విచారణ జరగాలి

సిపిఎం ఢిల్లీ రాష్ట్ర కమిటీ కూడా ఎర్రకోట వద్ద జరిగిన పేలుళ్లను తీవ్రంగా ఖండించింది. ఈ విషాద ఘటనలో అశువులు బాసిన వారికి సంతాపం తెలియ చేస్తూ గాయపడిన వారికి, ప్రభావితులైన వారందరికీ సంఘీభావాన్ని ప్రకటించింది. ఇంటెలిజెన్స్ వర్గాల, అంతర్గత భద్రతా యంత్రాంగం ఘోర వైఫల్యాన్ని ఈ దారుణ ఘటన మరోసారి బట్టబయలు చేసిందని సిపిఎం విమర్శించింది. గతంలో అనేక సంఘటనలు జరిగినా, పదే పదే హెచ్చరికలు వచ్చినా సంబంధిత అధికారులు ఇలాంటి దాడుల నివారణలో విఫలమయ్యారని విమర్శించింది. ఈ పేలుళ్ళపై నిష్పాక్షికంగా, పారదర్శకంగా, నిర్దిష్ట కాలపరిమితిలో జ్యుడీషియల్ విచారణ జరగాలని డిమాండ్ చేసింది. నిఘా, భద్రతా వైఫల్యాలకు బాధ్యులెవరో నిర్ధారించాలని కోరింది. ఉగ్ర నెట్‌వర్క్‌ను గుర్తించి, ప్రభుత్వం దాన్ని నిర్వీర్యం చేయాలని కోరింది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఐక్యంగా నిలబడి, సమాజాన్ని విభజించాలని చూస్తున్న విద్వేష రాజకీయాలను నిరసించాల్సిందిగా ప్రజలకు పిలుపిచ్చింది.



బీహార్‌లో ముగిసిన పోలింగ్

- రెండో దశలో 67 శాతానికి పైగా ఓటింగ్
- 14న ఫలితాలు

పాట్నా : బీహార్ శాసనసభ ఎన్నికల ప్రక్రియలో కీలకమైన పోలింగ్ ఘట్టం ముగిసింది. ఈ ఎన్నికల్లో చివరి, రెండో దశ పోలింగ్ మంగళవారం జరిగింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్ సాయంత్రం 6 గంటలకు ముగిసింది. సాయంత్రం 5 గంటల సమయానికి 67 శాతానికి పైగా ఓటింగ్ నమోదయింది. 20 జిల్లాల్లోని 122 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ రెండో దశ జరిగింది. మొత్తం 1,302 మంది అభ్యర్థులు బరిలో నిలవగా దాదాపు 3 కోట్ల 70 లక్షల మంది ఓటర్లు ఈ రెండో దశలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం (ఇసిఐ) సమాచారం ప్రకారం 45,399 పోలింగ్ స్టేషన్లలో ఓటింగ్‌ను నిర్వహించారు. ఇందులో 5,326 బూత్‌లు పట్టణ ప్రాంతంలోనూ, 40,073 గ్రామీణ ప్రాంతాల్లోనూ ఉన్నాయి. మగధ్, మిథిలాంచల్, సీమాంచల్, సహబాద్, తిర్హత్ ప్రాంతాల్లో ఈ రెండో జరిగింది. బీహార్‌లో తొలి దశ ఈ నెల 6న జరిగింది. 18 జిల్లాల్లోని 121 నియోజకవర్గాల్లో పోలింగ్‌ను నిర్వహించారు. రాష్ట్ర చరిత్రలో అత్యధికంగా 64.66 శాతం ఓటింగ్ నమోదయింది.

కాగా ఓటింగ్ ముగిసిన అనంతరం వివిధ సంస్థలు వెల్లడించిన ఎగ్జిట్ పోల్స్ ఫలితాల్లో ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నేతృత్వంలోని ఎన్‌డిఎ కూటమికి అత్యధిక స్థానాలు వస్తాయని మిగతా 7లో

పాక్‌లో కోర్టు వద్ద ఆత్మాహుతి దాడి

- 12 మంది మృతి
- 27 మందికి గాయాలు

ఇస్లామాబాద్ : పాకిస్థాన్‌లో ఇస్లామాబాద్‌లో మంగళవారం జరిగిన ఆత్మాహుతి దాడిలో 12 మంది మరణించారు. మరో 27 మంది గాయపడ్డారు. ఇస్లామాబాద్ జిల్లా కోర్టు ప్రవేశద్వారం వద్ద పార్క్ చేసిన కారులో మధ్యాహ్నం 12.30 గంటలకు ఈ పేలుడు సంభవించినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. పేలుడు తీవ్రతకు సమీపంలోని పలు వాహనాలు దెబ్బతిన్నాయన్నారు. మృతులు, క్షతగాత్రుల్లో ఎక్కువ మంది న్యాయవాదులు, కోర్టులో పనిచేస్తున్న సిబ్బందే ఉన్నారని వెల్లడించారు. గ్యాస్ సిలిండర్‌ను కారులో అమర్చి పేల్చివేసినట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడయిందని పేర్కొన్నారు. బాంబు దాడి జరిగిన వెంటనే రెస్క్యూ బృందాలు ఘటనాస్థలికి చేరుకొని సహాయకచర్యలు చేపట్టారు. కాగా, ఈ దాడికి పాల్పడింది తామేనని పాకిస్తాన్ తాలిబన్ (టిటిపి) ప్రకటించింది. ఇస్లామిక్ వ్యతిరేక చట్టాల ప్రకారం తీర్పులు ఇచ్చిన జడ్జీలు, న్యాయవాదులు, అధికారులను లక్ష్యంగా చేసుకునే ఈ దాడి చేసినట్లు పేర్కొంది.

విశాఖ సమ్మిట్‌లో కార్మికుల సంక్షేమంపై చర్చించండి



సమావేశంలో మాట్లాడుతున్న వి శ్రీనివాసరావు, చిత్రంలో వై వెంకటేశ్వరరావు, ప్రభాకర్ రెడ్డి

- వి.శ్రీనివాసరావు డిమాండ్
- రాష్ట్రాభివృద్ధికి వచ్చే పెట్టుబడులను సిపిఎం ఆహ్వానిస్తుంది
- రైతులకు, ప్రజలకు నష్టం చేస్తే ఊరుకోం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విశాఖ సిఐఐ సమ్మిట్‌లో ఉపాధి, ఉద్యోగాల కల్పన, కార్మిక సంక్షేమంపైనా ప్రత్యేకంగా చర్చ జరగాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మంగళవారం విజయవాడ బాలోత్సవభవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, కె.ప్రభాకరరెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెట్టుబడులు సదస్సులో పేరుతో జరిగేవన్నీ ప్రభుత్వం, కార్పొరేట్ల భాగస్వామ్యంగా ఉంటున్నాయి తప్ప ప్రజల భాగస్వామ్యానికి చోటు ఉండటం లేదని అన్నారు. గతంలోనూ అనేక సదస్సులు జరిగాయని, వాటిద్వారా ఉపాధి ఎంత వచ్చిందో బయటపెట్టాలని అన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం వచ్చే పెట్టుబడులను సిపిఎం ఆహ్వానిస్తుందని చెప్పారు. గతంలో పెట్టుబడులు వచ్చాయని పెద్దఎత్తున ప్రచారం చేసినా ఉపాధి పెరగలేదని, స్థానికులకు పనులు దొరకలేదని అన్నారు. ఉద్యోగాలు ఇవ్వకపోగా స్టీలు ప్లాంటులో ఆరువేల ఉద్యోగాలను తీసేశారని తెలిపారు. ఇప్పటికే విశాఖ ఐటి భవనాలు పరిశ్రమలు రాక ఖాళీగా ఉన్నాయన్నారు. గంగవరం పోర్టులో స్థానికులను తీసుకుని తరువాత తొలగించారని అన్నారు. లెక్కల్లో చూపించడానికే ఇలాంటిది చేశారని పేర్కొన్నారు. నిజంగా అభివృద్ధిని కోరుకుంటే ప్రజలను, కార్మికులను అన్నింటిలో భాగస్వాములను చేయాలని అన్నారు. అప్పుడే పెట్టుబడుల సదస్సులకు విలువ ఉంటుందన్నారు. కేవలం మిగతా 7లో

16న ఎస్ఐఆర్‌పై రౌండ్‌టేబుల్

రాష్ట్రంలో ఎస్ఐఆర్ అమలును నిలిపివేయాలని కోరుతూ ఈ నెల 16న విజయవాడలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు వి. శ్రీనివాసరావు తెలిపారు. రాష్ట్రంలో కలిసొచ్చే పార్టీలతో పాటు మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, ఈ సమావేశంలో భాగస్వాములవుతారని తెలిపారు. కేంద్రం ఎన్నికల సంఘం రెండోదశ ఎస్ఐఆర్ ప్రకటించిన రాష్ట్రాల జాబితాలో మన రాష్ట్రం లేదని అయినా అమలు చేస్తున్నారని ఆయన చెప్పారు. చట్ట ప్రకారం పబ్లిక్ నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉన్నా ఇవ్వలేదన్నారు. గతంలో రాజకీయ పార్టీల సమావేశం జరిగిన సమయంలో ఎస్ఐఆర్ అనేది ఎజెండాలో కూడా లేదన్నారు. తాజాగా ఎన్నికల కమిషన్ కలెక్టర్లతో సమావేశాలు నిర్వహించి ఎస్ఐఆర్ అమలు చేయాలని ఆదేశించిందని పేర్కొన్నారు. ఇది ఎన్నికల ప్రాతినిధ్య చట్టానికి విరుద్ధమని, అప్రజాస్వామికమని తెలిపారు. బీహార్లో ఎస్ఐఆర్ చేస్తున్న సమయంలో టిడిపి దాన్ని వ్యతిరేకించిందని, ఇప్పుడు అమలు చేయడానికి అంగీకరించిందని అన్నారు. దీనిపై వైసిపి కూడా మాట్లాడటం లేదన్నారు. అసలు ఆ పార్టీ వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని కోరారు. ఎస్ఐఆర్ అంటే ఓటుహక్కుకు ప్రమాదమేనని పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలు

- మాజీ ఎమ్మెల్సీ గేయానంద్, సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఉమా మహేశ్వరరావు,
- 'అనంత'లో ఘనంగా సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ ఐదవ రాష్ట్ర మహాసభ

2

ధాన్యం విక్రయించిన 24 గంటల్లో సొమ్ము

- ఏలూరులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి నాదెండ్ల మనోహర్

3

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఏడుగురు దుర్మరణం

ప్రజాశక్తి- నెల్లూరు, ఉయ్యూరు (కృష్ణా జిల్లా)

రాష్ట్రంలో జరిగిన రెండు రోడ్డు ప్రమాదాల్లో ఏడుగురు మృతి చెందారు. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం... నెల్లూరులో కంటైనర్ లారీ బీభత్సం సృష్టించింది. చెన్నయ్ నుంచి విజయవాడ వైపు చేపల లోడుతో వెళ్తున్న ఈ లారీకి స్కూటర్‌పై వెళ్తున్న యువకుడు అకస్మాత్తుగా అడ్డువచ్చాడు. స్కూటరిస్టును తప్పించపోయిన కంటైనర్ లారీ అదుపు తప్పి మూడు స్కూటర్లను, మినీ వ్యానుతోపాటు రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొంది. దీంతో, తండ్రీ కొడుకులు నజీమ్ మొహిద్దీన్ (67), షేక్ ముజాహిద్ అలీ (36), స్కూటరిస్టు వి.సురేష్ (35) అక్కడికక్కడే మృతి చెందారు. వీరు ముగ్గురూ నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని సిరిగార్డెన్ ప్రాంతానికి చెందిన వారు. అదుపుతప్పిన మినీ లారీ చెట్ల కింద మొక్కజొన్న కంకులు అమ్ముకుంటున్న వ్యాపారస్తులపైకి దూసుకెళ్లడంతో మల్లిక, మాలకొండయ్య, అనిల్ తీవ్రంగా గాయపడ్డారు. వారిలో అనిల్ పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.



నెల్లూరుతో బీభత్సం సృష్టించిన కంటైనర్ లారీ

కృష్ణా జిల్లాలో విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారిపై సోమవారం అర్ధరాత్రి ఉయ్యూరు మండలం గండిగుంట వద్ద కారు అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో విజయవాడ మొగల్రాజపురానికి చెందిన చాట్ర గడ్డ రాకేష్ (21), ఈడ ప్రిన్స్ (22), కంకిపాడు మండలం కుందేరుకు చెందిన కొణతం చింతయ్య (19) అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన మొగల్రాజపురానికి చెందిన గొరిపర్తి పాపారావు (23) విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించారు. ఈ రెండు కేసులను పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సాధారణ వ్యక్తి కథకు బుకర్ పట్టాభిషేకం

- డేవిడ్ సలై 'ఫ్లెష్'కు పురస్కారం

లండన్ : ఒక సాధారణ వ్యక్తి ఇతివృత్తంతో సాగే కథాంశానికి బుకర్ పురస్కార పట్టాభిషేకం చేసింది. కెనడియన్-హంగరియన్-బ్రిటీష్ రచయిత డేవిడ్ సలై రచించిన 'ఫ్లెష్' నవలకు ఈ ఏడాది బుకర్ ప్రైజ్ వరించింది. సుదీర్ఘంగా సాగే ఒక సాధారణ వ్యక్తి కథ ఇది. ఈ నవల ప్రత్యేక ఏంటంటే రచయిత కొన్ని లైన్ల మధ్య ఖాళీ ఉంచాడు. పాఠకుడు ఆ వ్యక్తికి లోతైన భావాలు, సంఘర్షణలు ఊహించాల్సి ఉంటుంది. అయితే ఆ ఖాళీలు వ్యక్తి జీవితంలో ఏం జరిగి ఉంటుందో తెలిసేలా సులభంగానే రచయిత రూపకల్పన చేశారు. మొత్తం 153 నవలలు ఈ ప్రైజ్ కోసం పోటీ పడగా 51 ఏళ్ల డేవిడ్ సలైతో సహా ఆరుగురు షార్ట్‌లిస్ట్‌కు ఎంపికయ్యారు. చివరికి వీరిని అధిగమించి బుకర్ ప్రైజ్‌కు సలై ఎంపికయ్యారు. దీంతో అవార్డు కింద డేవిడ్‌కు రూ.50,000 పౌండ్లు దక్కనున్నాయి. ఐరిష్ రచయిత రాడీ డోయల్, సారా జెస్సికా పార్కర్‌లతో కూడిన బుకర్ ప్రైజ్ న్యాయనిర్ణేతలు డైవిడ్ రాసిన 'ఫ్లెష్'ను ఎంపిక చేశారు. న్యాయనిర్ణేత రాడీ డోయల్ మాట్లాడుతూ.. జీవించడం, జీవితానికి సంబంధించిన వింత గురించి 'ఫ్లెష్' పుస్తకం చెబుతుందని పేర్కొన్నారు.



ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు

- ఆరుగురు మావోయిస్టులు మృతి

బీజాపూర్ : కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నట్లుగానే దండకారుణ్యంలో భద్రత బలగాల వేట కొనసాగుతోంది. అడవితల్లి నిత్యం రక్తమోడుతూనేవుంది. తాజాగా ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో మంగళవారం భారీస్థాయిలో ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు చనిపోయారు. ఘటనా స్థలంలో భారీ ఆయుధ సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లుగా పోలీసులు తెలిపారు. బీజాపూర్ జిల్లా ఎస్‌పి జితేంద్ర కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..బీజాపూర్ నేషనల్ పార్క్ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు ఉన్నట్లు సమాచారం రావడంతో బీజాపూర్, దంతెవాడ, డిఆర్‌జి, ఎస్‌టిఎఫ్ బలగాలతో కూడిన సంయుక్త బృందం ఆపరేషన్ చేపట్టింది. మావోయిసుట్ల నుంచి ఆటోమేటిక్ ఆయుధాలు ఇన్సాస్, స్టెన్‌గన్నులు, 303 రైఫిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఇదే విషయంపై బస్తర్ రేంజ్ ఐజి సుందరరాజ్ మాట్లాడుతూ మావోయిస్టు కదలికల గురించిన సమాచారం అందండంతో అక్కడికి అదనపు బలగాలు పంపినట్లు తెలిపారు. ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని మంగళవారం సాయంత్రం ఆయన పేర్కొన్నారు. మరోవైపు గరియాబంద్ జిల్లాలోనూ నాలుగు గంటలపాటు ఎదురుకాల్పులు కొనసాగాయి. అయితే ఈ కాల్పుల నుంచి మావోయిస్టులు తప్పించుకున్నారు.

కేంద్రం ఏ పాలసీ తెచ్చినా మొదట అమలు రాష్ట్రంలోనే

- కనిగిరి ఎంఎస్ఎంఇ పార్కు ప్రారంభ సభలో చంద్రబాబు
- 17 జిల్లాల్లో వర్చువల్‌గా పారిశ్రామిక పార్కులు ప్రారంభం

ప్రజాశక్తి- ఒంగోలు బ్యూరో, పీసీపల్లి

'కేంద్రం ఏ పాలసీ తీసుకొచ్చినా దాన్ని మొదట అమలు చేస్తోంది ఎపినే. ప్రధాని మోడీ ఏది మొదలుపెట్టినా మన రాష్ట్రంలో తక్షణం అమలు చేస్తున్నాం' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయన్నారు. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పెదఈర్లపాడులో ఎంఎస్ఎంఇ పార్కును ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం ప్రారంభించారు. దీంతోపాటు 17 జిల్లాల్లో ఏర్పాటు చేసిన మరో 49 ఎంఎస్ఎంఇ పార్కులకు వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. 868 ఎకరాల విస్తీర్ణంలో రూ.873 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టులను పరిశ్రమల శాఖ చేపట్టింది. పారిశ్రామిక పార్కుల్లో భూమి పొందిన 1,597 ఎంఎస్ఎంఇ సంస్థలకు సంబంధించి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ముఖ్యమంత్రి చేశారు. వీటితో పాటు రాష్ట్రంలో రూ.25,256 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటైన 38 వివిధ మెగా పారిశ్రామిక యూనిట్లను వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి, కర్నూలు, అనంతపురం, చిత్తూరు తదితర జిల్లాల్లోని పారిశ్రామిక పార్కుల్లో ఏర్పాటు చేసిన పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్సు ద్వారా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.


ప్రకాశం జిల్లా పీసీ పల్లి మండలం పెదఈర్లపాడులో ఎంఎస్ఎంఇ పార్కును ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

సిఐఐ భాగస్వామ్య సదస్సులో రూ.10 లక్షల కోట్ల ఎంఒయులు

పరిశ్రమలకు అనువైన వాతావరణం, పాలసీలు రాష్ట్రంలో ఉన్నాయని, రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులకు ప్రభుత్వం చేయూత అందిస్తోందని చంద్రబాబు వివరించారు. 'నేడు 99 కంపెనీల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసుకున్నాం. వీటి ద్వారా రూ.2.65 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చి రెండు లక్షల మందికిపైగా యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు వస్తాయి. జనవరికి మరో 70 ఎంఎస్ఎంఇ పార్కులను ప్రారంభిస్తాం. 175 నియోజకవర్గాల్లోనూ పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేసి ప్రతి కుటుంబంలోనూ ఒక ఔత్సాహిక పారిశ్రామికవేత్తను తయారు చేస్తాం. భవిష్యత్ అంతా టెక్నాలజీదే. క్వాంటం కంప్యూటింగ్ జనవరికి అమరావతిలో ప్రారంభం అవుతుంది. ప్రపంచానికి క్వాంటం కంప్యూటర్లను మన రాష్ట్రం నుంచి ఉత్పత్తి చేసి పంపించేలా పరిస్థితి మారుతుంది. సౌర విద్యుదుత్పత్తిని ఇంటి నుంచే తయారు చేసుకునేలా ప్యానెల్స్ ఏర్పాటు చేస్తున్నాం. రిలయన్స్ బయో ఫ్యూయెల్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తోంది. తక్కువ వ్యయంతో విద్యుదుత్పత్తి చేసేలా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేస్తున్నాం. డ్రోన్ సిటీని ఓర్వకల్లులో ఏర్పాటు చేస్తున్నాం. సివిలియన్, డిఫెన్స్ అప్లికేషన్ల కోసం డ్రోన్లను ఇక్కడే తయారు చేస్తాం. రాష్ట్రంలో సెమీ కండక్టర్ పరిశ్రమ కూడా త్వరలో ఏర్పాటవుతుంది. 14, 15వ తేదీల్లో విశాఖలో జరగనున్న సిఐఐ భాగస్వామ్య సదస్సులో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఒయులు చేసుకోబోతున్నాం. ఈ ఒప్పందాల ద్వారా ఎనిమిది లక్షలకుపైగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది' అని తెలిపారు.

గత ప్రభుత్వంలో పరిశ్రమలు మూతపడ్డాయి

గత ప్రభుతంలో రాష్ట్రంలోని పరిశ్రమలు మూతపడ్డాయని, పారిశ్రామికవేత్తలు రాష్ట్రం నుంచి పారిపోయారని ముఖ్యమంత్రి అన్నారు. అన్ని విధాలుగా గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని విమర్శించారు. విశాఖకు లక్ష కోట్ల రూపాయల పెట్టుబడితో గూగుల్ కంపెనీ వస్తోందని, ఇదీ కూటమి ప్రభుత్వంపై కంపెనీలకు ఉన్న విశ్వాసమని పేర్కొన్నారు.

సంపద సృష్టిలో ప్రజల భాగస్వామ్యం

రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను తయారు చేస్తామని ముఖ్యమంత్రి అన్నారు. లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఆలోచనలే ఇప్పుడు ఆస్తి అని, రైతులు ఎఫ్‌పిఒలు పెట్టుకుని పారిశ్రామికవేత్తలుగా మారాలని సూచించారు. హార్టికల్చర్, ఆక్వా కల్చర్, సేవల రంగంతోపాటు అన్ని రంగాల్లోనూ రాష్ట్రం ముందుకు వెళ్లాలన్నారు.

ఎంఎస్ఎంఇల ద్వారానే ఐదు లక్షల ఉద్యోగాలు కల్పించాలని నిర్ణయించామని తెలిపారు. కర్నూలు తిరుపతి సహా మరికొన్ని ప్రాంతాలతో మరో రీజియన్‌గా అభివద్ధి చేస్తామన్నారు. రామాయపట్నం పోర్టుకు దగ్గరే బిపిసిఎల్ లక్ష కోట్ల రూపాయల పెట్టుబడితో రిఫైనరీని ఏర్పాటు చేస్తోందన్నారు. రాష్ట్రంలో సంపద సృష్టిస్తామని, అందులో ప్రజలందరినీ భాగస్వామ్యం చేస్తామని పేర్కొన్నారు.

వచ్చే ఏడాది 'వెలిగొండ' నీరు

2026లో వెలిగొండ పూర్తి చేసి ప్రకాశం జిల్లాకు నీళ్లిస్తామని సిఎం ప్రకటించారు. 2019లో అధికారంలోకి రాకపోవడం వల్ల ప్రాజెక్టు ఆలస్యమైపోయిందన్నారు. శ్రీశైలం నుంచే కాదు... గోదావరి నీళ్లు కూడా ఈ ప్రాంతానికి తెస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపి మాగుంట శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, ఎపిఐఐసి చైర్మన్ రామరాజు, జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.


వస్తువులను అందజేస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వి.నాగరాజు

కళత్తూరు నిర్వాసితులకు సిపిఎం బాసట

ప్రజాశక్తి - కెవిబిపురం, పుత్తూరు టౌన్

తిరుపతి జిల్లా కెవిబిపురం మండలం కళత్తూరు గ్రామంలోని నిర్వాసితులకు సిపిఎం బాసటగా నిలిచింది. కళత్తూరు దళితవాడలో సర్వం కోల్పోయిన నిర్వాసితులకు దాతల నుంచి సేకరించిన నిత్యావసర వస్తువులను పార్టీ జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, కార్యదర్శివర్గ సభ్యులు దాసరి జనార్ధన్, జిల్లా నాయకులు ఆర్ వెంకటేష్, కెవిబిపురం ప్రాంతీయ కార్యదర్శి నాగరాజు, మండల కార్యదర్శి మునిశంకర్, అంగన్‌వాడి జిల్లా కోశాధికారి రాజేశ్వరి అందజేశారు. చీరలు, బకెట్లు, జగ్గులు, ప్లేట్లు, లుంగీలు, చిన్నపిల్లల డ్రస్సులు పంపిణీ చేశారు. దాతలైన పుత్తూరు కెవెల్ టెక్స్‌టైల్స్, ఆర్కె టెక్స్‌టైల్, ఇండియన్ సిల్క్ టచ్ స్టైల్స్, జాకీర్ హుస్సేన్ టెక్స్‌టైల్స్ యాజమాన్యానికి ఈ సందర్భంగా వారు అభినందనలు తెలిపారు.

ఎస్ఎఫ్ఐ కి రిజిస్ట్రార్ అభినందన

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో కళత్తూరు గ్రామంలోని వరద బాధిత విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ భూపతినాయుడు ప్రత్యేకంగా యూనివర్సిటీ బస్సును కేటాయించి, జెండా ఊపి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రిజిస్ట్రార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లోనే కాకుండా, సేవా కార్యక్రమాల్లోనూ ముందుండాలన్నారు. ఎస్ఎఫ్ఐ చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. విపత్తులు సంభవించినపుడు ప్రతి విద్యార్థి తనవంతుగా ప్రజలకు చేయూత ఇవ్వాలన్నారు. దాదాపు 140 మంది వరద బాధిత విద్యార్థులకు పుస్తకాలను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అక్బర్, రవి, ఆఫీసు బేరర్లు అశోక్, వినోద్, పవిత్ర, రెడ్డికుమార్, నరసన్న, షేక్షావలి పాల్గొన్నారు. గ్రామంలోని విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులను ఎంఇఒ ద్వారా అందజేశారు.

నేడు 3 లక్షల మంది సామూహిక గృహప్రవేశాలు

- అన్నమయ్య జిల్లాలో వర్చువల్‌గా ప్రారంభించనున్న సిఎం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం 3లక్షల మంది లబ్ధిదారులు సామూహిక గృహ ప్రవేశాలు చేయనున్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం దేవగుడిపల్లి గ్రామంలో జరిగే ఈ కార్యక్రమంలో సిఎం చంద్రబాబునాయుడు పాల్గొని వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. లబ్ధిదారులకు ఇంటి తాళాలను అందించనున్నారు. ప్రధానమంత్రి ఆవాస్‌యోజన- బిఎల్‌సి కింద నిర్మించిన 2,28,034ఇళ్లు, పిఎంఎవై గ్రామీణ్ పథకం కింద 65,292, పిఎంఎవై జన్మన్ కింద మరో 6,866 ఇళ్లలో లబ్ధిదారులు గృహ ప్రవేశాలు చేయనున్నారు. రాష్ట్రం మొత్తం మీద 3,00,192 ఇళ్ళకు సామూహిక గృహ ప్రవేశాలు జరుగనున్నాయి. 2014 తర్వాత టిడిపి ప్రభుత్వం వివిధ విభాగాల్లో 8లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసింది. గత 17 నెలల కాలంలో 3లక్షల ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసింది. గత పాలకులు పేదల సొంతింటి కలల్ని కూల్చివేశారని, 4.73లక్షల మంది ఇళ్ళను రద్దు చేశారని ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో ప్రభుత్వం పేర్కొంది.


మురుగమ్మి గ్రామపంచాయతీలో చేపట్టిన ఉత్తమ నీటి యాజమాన్య పద్ధతులు

ఉత్తమ జల పంచాయతీగా 'మురుగమ్మి' ఎంపిక

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జాతీయ స్థాయిలో ఉత్తమ జల పంచాయతీ అవార్డుకు ప్రకాశం జిల్లా కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మురుగమ్మి గ్రామ పంచాయతీ ఎంపికైంది. ఈ నెల 18న న్యూఢిల్లీలో జరిగే అవార్డుల ప్రదానోత్సవంలో పురస్కారాన్ని అందజేయనున్నారు. ఈ సందర్భంగా జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.జోసఫ్ కుమార్ మాట్లాడుతూ.. సంస్థ ఆధ్వర్యంలో మురుగమ్మి గ్రామ పంచాయతీలో వాటర్ షెడ్ నిధులు ఇతర విభాగాల భాగస్వామ్యంతో ఉత్తమ నీటి యాజమాన్య పద్ధతులు పాటించామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని బృందం సమగ్రంగా తనిఖీ చేసిన తరువాత జాతీయ స్థాయిలో రెండవ ఉత్తమ నీటి పురస్కార అవార్డుకు ఎంపిక చేసిందన్నారు. ఈ అవార్డు జిల్లాకు రావడంలో రాష్ట్ర ప్రభుత్వం, గ్రామీణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులు, కలెక్టర్ పి.రాజాబాబు సహకారం మరువలేనిదని డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ తెలియజేశారు.

చెరువుల పునరుద్ధరణకు చర్యలు

- నీటి నిల్వలకు స్థానిక సంస్థలు కృషి చేయాలి
- కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

దేశ వ్యాప్తంగా చెరువుల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ తెలిపారు. గుంటూరుకు సమీపంలోని వెంగళాయపాలెంలో వాటర్ షెడ్ పథకం ద్వారా రూ.1.20 కోట్లతో అభివృద్ధి చేసిన 150 ఏళ్ల నాటి పురాతన చెరువును మంగళవారం కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువులను పునరద్ధరించి తగిన స్థాయిలో నీటిని నిల్వ చేయాలన్నారు. తద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని, కొన్ని గ్రామాల్లో తాగు, సాగునీటి వసతి వస్తుందని తెలిపారు. ప్రతి గ్రామంలో చెరువుల పునరద్ధరణకు స్థానిక సంస్థలు, ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.


గుంటూరు మండలం వెంగళాయపాలెం వద్ద అభివృద్ధి చేసిన 150 ఏళ్ల చరిత్ర కలిగిన చెరువును పరిశీలిస్తున్న కేంద్ర మంత్రులు శివరాజ్‌సింగ్ చౌహాన్, పెమ్మసాని చంద్రశేఖర్

అనంతరం నల్లపాడు లయోలా పబ్లిక్ స్కూలులో జరిగిన వాటర్ షెడ్ మహోత్సవ్ సభలో శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ దేశంలో 'లక్‌పతిదీది' కార్యక్రమం ద్వారా రానున్న 10 ఏళ్లలో పది కోట్లమంది మహిళలను ఏటా లక్ష నుంచి రెండు లక్షల వరకు సంపాదించే అవకాశాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ప్రధాన మంత్రి ఆవాస యోజన క్రింద ప్రతి ఒక్కరికి పక్కా గృహం ఉండాలని ప్రభుత్వం భావిస్తోందని, ఇందుకు జిల్లా కలెక్టర్, శాసన సభ్యులు సర్వే నిర్వహించి ఏ ఒక్కరు గుడిసెల్లో ఉండకుండా చూడాలన్నారు. వాటర్ షెడ్ పథకం అమలుకు కృషి చేసినందుకు జన్ భగిరథి కప్ 2025 బహుమతులులో భాగంగా చెరుకు వారి పల్లి ప్రాజెక్టు (చిత్తూరు జిల్లా), మర్రి కొమ్మ దిన్ని ప్రాజెక్టు (శ్రీ సత్య సాయి జిల్లా) టి సుండుపల్లి ప్రాజెక్టు (అన్నమయ్య జిల్లా) తువ్వా పాడు ప్రాజెక్ట్ (ప్రకాశం జిల్లా), మెరకమూడియం ప్రాజెక్టు (విజయనగరం జిల్లా), మారెళ్ల ప్రాజెక్ట్ (ప్రకాశం జిల్లా), గంగాలమ్మ చెరువు ప్రాజెక్టు (శ్రీ సత్య సాయి జిల్లా)లకు రూ. 20 లక్షలు చొప్పున ఇన్సెంటివ్ నిధులను అందజేశారు. కేంద్ర భూగర్భ వనరుల శాఖ కార్యదర్శి మనోజ్ జోషి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా వాటర్ షెడ్ పథకం ద్వారా ప్రతి ఏటా రూ.మూడు వేల కోట్లు ఖర్చు చేస్తుంటే రూ.20 వేల కోట్ల ఉత్పత్తులు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు నశీర అహ్మద్, గళ్లా మాదవి, బి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

వాటర్ షెడ్ మహోత్సవ్‌పై రెండు రోజులుగా జరుగుతున్న జాతీయ సదస్సు ముగింపు సభలో మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ జీవకోటి ప్రకృతి పరిరక్షణకు వాటర్ షెడ్ పథకం పనిచేస్తుందన్నారు. నదుల పునర్జీవనం చాలా ముఖ్యమని స్పష్టం చేశారు. పెమసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ నీటి వనరుల సంరక్షణకు ప్రతి గ్రామంలోనూ వాటర్ షెడ్ కార్యక్రమాలను మిషన్ మోడ్‌లో ముందుకు తీసుకెళ్లాలన్నారు.

జిఎస్‌డిపి కోసమే పెట్టుబడులు

- 2029 నాటికి రూ.40 లక్షల కోట్ల లక్ష్యం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

'పెట్టుబడులు పెరిగితే జిఎస్‌డిపి పెరుగుతుంది... జిఎస్‌డిపి పెరిగితే భారీగా రుణాలు తీసుకోవచ్చు... రుణాలు తీసుకుంటే సంక్షేమ పథకాలకు నిధులు సర్దుబాటు చేసుకోవచ్చు.' ఇది ప్రభుత్వ యోచన. అందుకే భారీగా పెట్టుబడులు సంపాదించాలని, తద్వారా జిఎస్‌డిపిని కూడా మెరుగుపరచుకోవచ్చునని భావిస్తోంది. సాధారణంగా ఎవరైనా అభివృద్ధి, ఉద్యోగావకాశాల కోసం పెట్టుబడులను ఆహ్వానిస్తున్నట్లు చెబుతారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం జిఎస్‌డిపి కోసమేనని తేల్చిచెబుతుండటం విశేషం. తాజాగా పెట్టుబడుల సదస్సు నేపథ్యంలో కూడా ప్రణాళిక శాఖ అధికారులుఒక నివేదిక తయారు చేశారు. ఇందులో కూడా వృద్ధి, పెట్టుబడులు వంటి అంశాలపై వివరిస్తూ 2029 నాటికి 40.43 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు లక్ష్యంగా పనిచేయాలని నిర్దేశించారు. ఇందులో నేరుగా ప్రభుత్వ పెట్టుబడులతోపాటు ప్రయివేటు భాగస్వామ్యంతో పెట్టుబడులు కూడా కీలకంగా ప్రస్తావించారు. అయితే 2029 నాటికి జిఎస్‌డిపి 15 లక్షల కోట్ల రూపాయలుగా ఉండాలన్న లక్ష్యానికి, ఈ పెట్టుబడుల లక్ష్యానికి లింకు పెట్టడం గమనార్హం. 15 లక్షల కోట్ల జిఎస్‌డిపి సాధించాలంటే 40 లక్షలకు పైగా పెట్టుబడులు రావాల్సిన అవసరం ఉంటుందని ఈ నివేదికలో పేర్కొనడం విశేషం.ప్రధానంగా సేవా రంగంలోనే ఎక్కువ పెట్టుబడులు సాధించాలని నిర్ణయించారు. ఈ రంగంలో 19.52 లక్షల కోట్ల రూపాయల వరకు పెట్టుబడులు సాధించాలని, పరిశ్రమల ద్వారా 12 లక్షల కోట్ల రూపాయలు తీసుకురావాలని భావిస్తున్నారు.

భాగస్వామ్య సదస్సులో ఇదే కీలకం

అందుకే ఈ నెల 14, 15 వ తేదీల్లో విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సులో కూడా జిఎస్‌డిపి, పెట్టుబడులపైనే ఆహూతులుగా వచ్చే పారిశ్రామిక వేత్తలకు వివరించాలని నిర్ణయించారు. ఇప్పుడున్న జిఎస్‌డిపి వృద్ధి, పెరుగుదల, భవిష్యత్తులో అంచనాలు వివరించడం ద్వారా ఎక్కువ పెట్టుబడులను ఆకర్షించాలని యోచిస్తున్నారు. ఇందుకు అనుగుణంగానే నివేదికలను కూడా సిద్ధం చేసినట్లు సమాచారం. అన్ని శాఖల అధికారులు కూడా ఇందుకు అనుగుణంగా ముందుకు సాగాలని, తమతమ శాఖల్లో పెట్టుబడులపై ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి కూడా స్పష్టమైన సూచనలు చేసినట్లు తెలిసింది.

సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలు

- సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఉమా మహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ గేయానంద్
- 'అనంత'లో ఘనంగా సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ ఐదవ రాష్ట్ర మహాసభ


మహాసభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గేయానంద్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

హక్కుల సాధన, సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలే మార్గమని, అప్పుడే ప్రభుత్వాలు స్పందిస్తాయని సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఉమామహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ ఐదవ రాష్ట్ర మహాసభ అనంతపురం జిల్లా కేంద్రంలోని గణేనాయక్ భవన్‌లో మంగళవారం ఘనంగా జరిగింది. సీతారాం ఏచూరి ప్రాంగణంలో సిఐటియు జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్.కృష్ణ అధ్యక్షతన ప్రతినిధుల సభ ప్రారంభమైంది.

ఈ సభకు ముఖ్య అతిథులుగా గేయానంద్, ఆ సంఘం గౌరవాధ్యక్షులు కె.ఉమామహేశ్వరరావు హాజరయ్యారు. తొలుత అమరులకు సంతాప తీర్మానం ప్రవేశపెట్టగా మహాసభ నివాళులర్పించింది. మూడు సంవత్సరాల్లో సంఘం ఆధ్వర్యంలో హమాలీల పక్షాన చేసిన పోరాటాలు, సాధించిన హక్కులు తదితర అంశాలపై ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కరరావు నివేదిక ప్రవేశపెట్టారు. గేయానంద్, కె.ఉమామహేశ్వరరావు, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు మాట్లాడుతూ... సివిల్ సప్లయ్ హమాలీల శ్రమకు తగ్గ వేతనం అందడం లేదన్నారు.

కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాల్సిన పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. కార్మికుల పక్షపాత ప్రభుత్వాలను గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వివరించారు. కష్టజీవులు, శ్రామికులు, కార్మికుల మధ్య ఐక్యత లేకుండా చీలిక తెచ్చి బానిసత్వంలోకి నెట్టివేసే ధోరణులను ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయని విమర్శించారు. కార్మిక లోకం ఐక్యమత్యంగా ఉండి హక్కులు సాధించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. పలు సమస్యలపై ఆయా జిల్లాల ప్రతినిధులు చర్చించారు.

రాష్ట్ర అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా కృష్ణ, శ్రీనివాసులు

25 మందితో నూతన కమిటీ : 25 మందితో ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ రాష్ట్ర నూతన కమిటీ ఎన్నికైంది. రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా కె.ఉమామహేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షులుగా ఆర్.కృష్ణ, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులు, జొన్నలగడ్డ కృష్ణ , శేఖర్ , రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎస్.ఉదయభాస్కర్‌రావు, రాష్ట్ర కార్యదర్శులుగా రత్నరాజు, బి.రమేష్ , నాగరాజు , శ్యామ్ , రమేష్ , కోశాధికారిగా ఈ.ఆంజనేయులు , కార్యవర్గ సభ్యులుగా శంకర్, ఈశ్వర్, ఎస్.వీర్రాజు, గోపాలరావు, రాజు, శ్రీనివాస్, నరేష్, వెంకటేష్ , దాదాపీరా, ఎం.రాంబాబు, గోపాల్ ఎన్నికయ్యారు.

కార్పొరేట్ కంపెనీ ఒత్తిడి తాళలేక మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఆత్మహత్య

- కలెక్షన్లు పెంచాలని దుర్భషలాడిన యాజమాన్యం


రఘువరన్ (ఫైల్)

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

కార్పొరేట్ కంపెనీ ఒత్తిడి తాళలేక మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం కర్నూలులో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు...కర్నూలు మండలం ఉల్చాల గ్రామానికి చెందిన రఘువరన్ (23) నగరంలోని ఐటిసి కంపెనీలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌గా గత కొంతకాలంగా పనిచేస్తున్నారు. కలెక్షన్లు పెంచాలని దుర్భాషలాడుతూ రఘువరన్‌ను యాజమాన్యం నిందించింది. అవమానంగా భావించి సోమవారం మధ్యాహ్నం గ్రామ శివారులో పురుగుల మందు తాగాడు. అంతకుముందు వసూలు చేసిన కలెక్షన్లు ఇవ్వాలని, ఎక్కడ ఉన్నావో చెప్పాలని, లైవ్ లోకేషన్ పెట్టాలని రఘువరన్‌కు ఐటిసి సిబ్బంది సందీప్‌కుమార్ ఫోన్ చేశారు. లోకేషన్‌కు వెళ్లిన సందీప్‌కుమార్ చౌదరికి అపస్మారక స్థితిలో ఉన్న రఘువరన్‌ను కనిపించారు. వెంటనే కర్నూలులోని ఓ ఆస్పత్రికి, మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం రఘువరన్‌ను మరణించారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కర్నూలు తాలూకా పోలీసులు కేసు నమోదు చేశారు. డివైఎఫ్ఐ మండల నాయకుడిగా రఘువరన్ పనిచేస్తున్నారు. ఆయన మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాఘవేంద్ర, అబ్దుల్లా డిమాండ్ చేశారు.


పుస్తక మహోత్సవాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గొండు శంకర్

పుస్తక మహోత్సవం సిక్కోలుకు గర్వకారణం

- ఎమ్మెల్యే గొండు శంకర్

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

పుస్తక మహోత్సవం శ్రీకాకుళం జిల్లాకే గర్వకారణమని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. శ్రీకాకుళంలోని స్థానిక ఎన్‌టిఆర్ మున్సిపల్ హైస్కూల్ మైదానంలో మంగళవారం పుస్తక మహోత్సవాన్ని ఆయన ప్రారంభించారు. పుస్తక మహోత్సవం సిక్కోలు చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. డిజిటల్ యుగంలో పుస్తకాలు చూడటమే గగనమైపోతున్న తరుణంలో ఇటువంటి కార్యక్రమాలు పుస్తక పఠనంపై ఆసక్తి పెంచడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతిఏటా ఈ తరహా ఉత్సవాలను నిర్వహిస్తే ఇప్పటి తరానికి, భావి తరానికి ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. మాజీ ఎంపి డాక్టర్ డి.వి.జి.శంకరరావు మాట్లాడుతూ.. చరిత్రకు, వాస్తవాలకు పుస్తకమే ప్రామాణికమన్నారు. అంతకుముందు అతిథులతో కలిసి ఎమ్మెల్యే గొండు శంకర్ పుస్తక ప్రదర్శనను తిలకించారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రాంగణంలో జన విజ్ఞాన వేదిక ఏర్పాటు చేసిన పలు సైన్స్ ప్రయోగాలను చూశారు. అనంతరం గంటేడ గౌరునాయుడు రచించిన 'నదికీ ఓ భాష ఉంది' పుస్తకాన్ని ప్రముఖ రచయిత నల్లి ధర్మారావు ఆవిష్కరించారు. సిరికి స్వామినాయుడు రచించిన 'శతర' అనే పుస్తకాన్ని పార్వతీపురానికి చెందిన రచయిత మానాపురం రాజా చంద్రశేఖర్ ఆవిష్కరించి సమీక్షించారు. ఈ సందర్భంగా కవి సమ్మేళనం నిర్వహించారు. అనంతరం నృత్యదర్శకురాలు నీరజా సుబ్రహ్మణ్యం శిష్య బృందం శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు చేసింది. సిక్కోలు పుస్తక మహోత్సవ కమిటీ చైర్మన్, ప్రముఖ వైద్యులు కనుగుల సుధీర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో కన్వీనర్ కె.శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

'శ్రీచైతన్య'లో విద్యార్థుల ఆత్మహత్యలను అరికట్టాలి

- డిఇఒ కార్యాలయం ఎదుట ధర్నా

ప్రజాశక్తి - కడప అర్బన్

విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలపై క్రిమినల్ కేసు నమోదు చేసి, గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కడప డిఇఒ కార్యాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాహుల్, రవి మాట్లాడుతూ.. జిల్లాలో శ్రీ చైతన్య విద్యాసంస్థలు పుట్టగొడుగుల్లా వస్తున్నాయని, చదువు పేరుతో తల్లిదండ్రుల నుంచి రూ. వేలకు వేలు ఫీజుల రూపంలో వసూలు చేస్తున్నాయని తెలిపారు. చదువుల ఒత్తిడి తాళలేక విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు జాల సుమంత్, నగర ఉపాధ్యక్షులు నవీన్, సాయి, అఖిలేష్ పాల్గొన్నారు.

యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి : సిపిఎం

నగరంలోని శ్రీ చైతన్య స్కూల్లో విద్యార్థి మృతికి కారణమైన యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం నగర కార్యదర్శి రామమోహన్ డిమాండ్ చేశారు. విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. చైతన్య స్కూల్లో హాస్టల్ నిర్వహణకు ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతీ లేదన్నారు. విద్యార్థి మృతి తర్వాత తల్లిదండ్రులకు తప్పుడు సమాచారం ఇవ్వడం, స్కూల్ ఆవరణంలోకి వచ్చిన జిల్లా విద్యాశాఖ అధికారులను ఎక్కువసేపు బయట నిలబెట్టడం లాంటి ఘటనలు యాజమాన్య అహంకార పూరిత వైఖరికి నిదర్శనమన్నారు. స్కూల్ యాజమాన్యం తీరు మారకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి వస్తోందని హెచ్చరించారు.



డిఇఒ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

స్థానిక ఎన్నికలకు వ్యూహ రచన

- జోనల్ కో-ఆర్డినేటర్ల భేటీలో నారా లోకేష్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఇన్‌ఛార్జి మంత్రులతో సమన్వయం చేసుకుంటూ స్థానిక ఎన్నికలకు జోనల్ కో-ఆర్డినేటర్లు వ్యూహ రచన చేయాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలిపారు. మంగళగిరి టిడిపి కార్యాలయంలో మంగళవారం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, జోనల్ కో-ఆర్డినేటర్లతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్తకూ పార్టీలో ప్రాధాన్యత ఉండేలా చూడాలన్నారు. కూటమిలో భాగస్వామ్యమైన జనసేన, బిజెపి ఎమ్మెల్యేలు ఉన్నచోట టిడిపి ఇన్‌ఛార్జులు సమన్వయం ఎంతో కీలకమన్నారు. పెండింగ్‌లో ఉన్న పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులు త్వరితగతిన భర్తీ చేస్తామన్నారు. ఈ సమావేశంలో జోనల్ కో-ఆర్డినేటర్లు మంతెన సత్యనారాయణరాజు, భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి, బీదా రవిచంద్ర, దామచర్ల సత్య, సుజయ్ కృష్ణ రంగారావు, దీపక్‌రెడ్డి, కోవెలమూడి రవీంద్ర, వేపాడ చిరంజీవిరావు, మందలపు రవి, పెళ్ళకూరు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

పోలవరం ముంపు గ్రామాల నిర్వాసితుల సమస్యలు పరిష్కరించండి

- ప్రజా దర్బార్‌లో మంత్రి లోకేష్‌కు నిర్వాసితులు వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పోలవరం ముంపు గ్రామాల నిర్వాసితుల సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని అల్లూరి జిల్లా దేవీపట్నం, పూడిపల్లికి చెందిన గ్రామస్తులు.. ఐటి శాఖ మంత్రి నారా లోకేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. దేవీపట్నంలో పునరావాస కాలనీల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ పునరావాసం కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిశీలించి చర్యలు తీసుకుంటామని లోకేష్.. ఆయా గ్రామస్తులకు హామీనిచ్చారు. మంగళగిరి టిడిపి కార్యాలయంలో మంగళవారం ఆయన ప్రజాదర్బార్ నిర్వహించారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలు జిల్లాల నుంచి ప్రజలు పెద్దయెత్తున వచ్చి వినతిపత్రాలు అందజేశారు. టిడిపి సానుభూతిపరుడినైన కక్షతో వైసిపి హయాంలో అప్పటి ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తనపై అక్రమంగా హత్యకేసు బనాయించి ఇబ్బందులకు గురిచేశారని, దీంతో తాము తీవ్రంగా నష్టపోయామని శ్రీసత్యసాయి జిల్లా, ముదిగుబ్బ మండలం, శిరిగారిపల్లికి చెందిన కె రవీంద్ర వినతిపత్రం అందజేశారు. మాజీ సైనికుల సేవలను గుర్తించి కడప పట్టణం లేక చింతకొమ్మదిన్నె మండలంలో 250 మంది మాజీ సైనికుల కుటుంబాలకు ఉచితంగా లేదా ప్రభుత్వ నామమాత్రపు ధరతో పదేకరాల స్థలాన్ని కేటాయించాలని కడపకు చెందిన జైజవాన్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. వంశపారంపర్యంగా తమకు సంక్రమించిన 4.86 ఎకరాల వ్యవసాయ భూమిని వైసిపి నేతలు ఆక్రమించారని, విచారించి న్యాయం చేయాలని కడప జిల్లా, వేముల మండలం, నల్లచెరువుపల్లెకు చెందిన కస్తూరి రామన్న.. లోకేష్‌కు ఫిర్యాదు చేశారు. తమ భూమిని సాగుచేసుకుండా అడ్డుకుంటున్నారని, సర్వే నిర్వహించేందుకు వచ్చిన అధికారులను బెదిరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విచారించి తమకు భూమిని తిరిగి తమకు అప్పగించాలని వారు విజ్ఞప్తి చేశారు. భవన నిర్మాణ కార్మికురాలిగా పనిచేస్తున్న తన తల్లి 9 నెలల క్రితం మరణించింది, నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమం కింద తమకు ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని గుంటూరు జిల్లా ప్రత్తిపాడుకు చెందిన కొడారు అశోక్ విన్నవించారు. పలు గ్రామాల్లో ప్రజల నుంచి పెద్దయెత్తున డిపాజిట్లు సేకరించి బోర్డు తిప్పేసిన ఒంగోలుకు చెందిన మైత్రిప్లాంటేషన్ అండ్ హార్టికల్చర్ రియల్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ బాధితులకు న్యాయం చేయాలని కర్నూలు జిల్లా మద్దికెర మండలం పెరవలికి చెందిన ఎమ్ రంగస్వామి.. మంత్రి లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు.

రూఫ్‌టాప్ సోలార్ వేగవంతం

- డిస్కమ్ అధికారులతో సిఎస్ విజయానంద్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సోలార్ రూఫ్‌టాప్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రొగ్రామ్‌ను రాష్ట్రంలో వేగవంతంగా అమలు చేయాలని అధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ ఆదేశించారు. ఎపి సచివాలయం నుండి డిస్కమ్‌ల సిఎమ్‌డిలు ఎల్ శివశంకర్, ఐ పృథ్వీతేజ్, పి పుల్లారెడ్డితోపాటు, ఎడిబి, నాబార్డు ప్రతినిధులతో మంగళవారం వర్చువల్‌గా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ.. రాష్ట్రం స్థిరమైన, హరిత ఇంధన ఉత్పత్తిని ప్రోత్సహిస్తోందని, దీనిలో భాగంగానే రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలను వేగవంతంగా అమలు చేసేందుకు కట్టుబడి ఉందన్నారు. దీనికి ఎడిబి, నాబార్డు ఆర్థిక సాయం అందిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ పథకం ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద అమలవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం పునరుత్పాదక ఇంధన రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గృహాలతోపాటు ప్రభుత్వ రంగాల్లోనూ సౌరశక్తి వినియోగం పెరుగుతుందని వివరించారు. ప్రభుత్వం కుప్పం నియోజకవర్గాన్ని 100 శాతం రూఫ్‌టాప్ సోలార్ నెట్‌జీరో నియోజకవర్గంలో మార్చడమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. అలాగే పాఠశాలలు, ప్రభుత్వ సంస్థలు, వ్యవసాయ ఫీడర్లు, ప్రభుత్వ భవనాలు సౌర రూఫ్‌టాప్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఎస్‌సి, ఎస్‌టి కుటుంబాల కోసం నాలుగు మెగావాట్ల సౌర సామర్థ్యం కేటాయిస్తారని వివరించారు. ఇప్పటికే 3.88 లక్షల రూఫ్‌టాప్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. కాంట్రాక్టర్ల ఎంపికకు టెండర్లు విడుదలయ్యాయని, 804 మెగావాట్ల ఎల్‌ఒఎ ఇచ్చామని, బమరో 200 మెగావాట్లు తుది దశలో ఉన్నాయని వివరించారు. ఎడిబి సౌత్ ఇండియా ఎనర్జీ సెక్టార్ ఆఫీసు డైరెక్టర్ సుజాతా గుప్తా సమావేశంలో ప్రెజెంటేషన్ ఇచ్చారు.

మరో వలస కార్మికుని మృతదేహం వెలికితీత

ప్రజాశక్తి - తుళ్లూరు (గుంటూరు జిల్లా)

రాజధాని అమరావతి పరిధిలోని రాయపూడి లాంచీరేవు వద్ద కృష్ణా నదిలో ఇద్దరు వలస కార్మికులు గత ఆదివారం గల్లంతైన విషయం తెలిసిందే. వారిలో మరొకరి మృతదేహాన్నిమంగళవారం వెలికి తీశారు. స్నానానికని వెళ్లిన నలుగురిలో ఇద్దరు గల్లంతవగా గజ ఈతగాళ్లు, ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం గాలింపు చేపట్టింది. రాయపూడి లాంచీ రేవు వద్ద నాగులపల్లి పవన్ గణేశ్వరరావు (22) మృతదేహాన్ని సోమవారం వెలికి తీయగా, రెండో కార్మికుడైన పమిడిమర్రి దినేష్ (23) కోసం గాలింపు కొనసాగించారు. మంగళవారం రేవుకు దిగువన లింగాయపాలెం వద్ద నదిలో దినేష్ మృతదేహం తేలియాడుతూ కనిపించడంతో బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం అమరావతి ఆస్పత్రికి తరలించారు. తూర్పుగోదావరి జిల్లా, చల్లపల్లి గ్రామం నుంచి పవన్ గణేశ్వరరావు, ప్రకాశం జిల్లా గిద్దలూరు నుంచి దినేష్ రాజధాని నిర్మాణ పనుల కోసం వలస వచ్చి మతి చెందడం తల్లిదండ్రులు, బంధువులు, తోటి కార్మికుల్లో తీవ్ర విషాదాన్ని నింపింది.

39 లక్షల మందికి కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

- మిగిలిన వారికి 6 నెలల్లో పూర్తి
- మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కేన్సర్ వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించేందుకు చేపట్టిన అసంక్రమిత వ్యాధుల (ఎన్‌సిడి) నియంత్రణ, నివారణ కార్యక్రమం 4.0 (ఎన్‌సిడి) ద్వారా ఇప్పటి వరకు రాష్ట్రంలో 39 లక్షల మందికి స్క్రీనింగ్ పరీక్షలు చేసినట్లు వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. మిగిలిన వారికి ఆరు నెలల్లోగా పరీక్షలు పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మహిళలకు నోటి, గర్భాశయ, రొమ్ము కేన్సర్ పరీక్షలు, పురుషులకు నోటి కేన్సర్ పరీక్షలు (స్క్రీనింగ్) జరుగుతున్నాయన్నారు. పరీక్షలు చేయించుకున్న వారిలో బ్రెస్ట్ కేన్సర్ 9,963 మంది, సర్వైకల్ కేన్సర్ 22,861 మంది మహిళలు అనుమానిత లక్షణాలు కలిగి ఉన్నారన్నారు. నోటి కేన్సర్ అనుమానిత లక్షణాలు కలిగిన వారు 26,639 మంది ఉన్నారని, వీరిని మరోమారు ఆయా ప్రాంతాల పిహెచ్‌సి వైద్యులు పరీక్షలు చేసిన తర్వాత అవసరమైన వారిని ఆయా జిల్లాల్లోని బోధనాస్పత్రులకుపంపుతున్నట్లు పేర్కొన్నారు.

మహిళలు సర్వైకల్ పరీక్షల కోసం ముందుకు రావాలి

మహిళలు గర్భాశయ ముఖ ద్వారా (సర్వైకల్) పరీక్షలు చేయించుకునేందుకు ముందుకు రావడం లేదని, గర్భాశయ ముఖ ద్వారా కేన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే కేన్సర్‌ను నయం చేయొచ్చని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. మహిళలు పరీక్షల కోసం ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.



చింతలపూడిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాదెండ్ల మనోహర్

ధాన్యం విక్రయించిన 24 గంటల్లో సొమ్ము

- ఏలూరులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి - చింతలపూడి

కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించిన రైతులకు 24 గంటల్లోపు బ్యాంకు ఖాతాల్లో నగదు జమవుతుందని మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. ఏలూరు జిల్లాలోని చింతలపూడి ఎఎంసి వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ... గత సంవత్సరం 34 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, ఈ ఏడాది 54 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయనున్నామని తెలిపారు. ఉదయం పది గంటలకు మిల్లు వద్దకు వెళ్లి ట్రక్ షీట్ జనరేట్ చేస్తే మధ్యాహ్నం ఒంటి గంటకు నగదు జమవుతుందన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా వాట్సాప్ నంబర్ అందుబాటులోకి తీసుకొచ్చామని, 7337359753 నంబర్‌కు హాయ్ అని మెసేజ్ పెడితే రైతులకు దగ్గరలో ఉన్న మూడు మిల్లులు, ఎన్ని బస్తాలు? ఏ సమయానికి తీసుకువెళ్లాలి? అనే వివరాలు చూపిస్తుందన్నారు. ద్వారకాతిరుమలలో రూ.210 కోట్లతో గోద్రెజ్ పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తున్నామని, 300 మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. కొత్తగా ఆయిల్ తయారు చేస్తున్నామని, దాని నుంచి చాక్లెట్, ఐస్‌క్రీమ్ వంటివి తయారు చేస్తున్నట్లు వివరించారు. చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, నూజివీడు సబ్ కలెక్టర్ వినూత్న, అగ్రికల్చర్, సివిల్ సప్లయీస్ అధికారులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్‌లో 48.47 శాతం పోలింగ్

- పలువురు ఎమ్మెల్యేలు, నేతలపై కేసులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ రాష్ట్రం జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గానికి జరిగిన ఉపఎన్నిక పోలింగ్ ప్రక్రియ చెదురుమొదురు సంఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసింది. 407 కేంద్రాల్లో పోలింగ్ జరిగింది. ఉదయం పదకొండ గంటలకు 20.76, మధ్యాహ్నం ఒంటి గంట వరకు 31.94, సాయంత్రం ఐదు గంటలకు 47.16, మొత్తంగా 48.47 శాతం పోలింగ్ నమోదైంది. ఎన్నికల ప్రవర్తనా నియామవళిని ఉల్లంఘించిన ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, రామచంద్రనాయక్, శ్రీ రాందాస్ పై మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులు, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, మెతుకు ఆనంద్‌పై బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు నమోదైందని సిపి తెలిపారు.

సంపాదకీయం

దిగ్భ్రాంతికరం


దేశ రాజధాని ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట సమీపంలో బాంబుపేలుడు దిగ్భ్రాంతికరం. 13 మంది ప్రాణాలు కోల్పోవడం, అనేక మంది క్షతగాత్రులు కావడం అత్యంత విషాదకరం. తమ పనుల్లో తలమునకలై ఉన్న అనేకమంది ఏం జరిగిందో తెలుసుకునేలోపే తమ చుట్టూ శరీర అవయవాలు తెగిపడి ప్రాణాలు కోల్పోవడమో, క్షతగాత్రులై హాహాకారాలు చేస్తూ పడిపోవడమో, అత్యంత భీతావహంగా ఆ ప్రాంతమంతా మారిపోయింది. భారీ విస్ఫోటనంతో భయపడి పరిగెడుతున్న తమపై మృతుల శరీర భాగాలు ఎగిరిపడ్డాయని, సెకన్లలోనే ఎర్రని పొగ ఆకాశమంతా కమ్మేసిందని, కిలోమీటర్ల మేర శబ్దం వినిపించిందన్న ప్రత్యక్ష సాక్షుల కథనాలు అందరినీ బాధిస్తాయి. ఈ ఘటనలో మరణించిన వారి, చావుబతుకుల మధ్య ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారి కుటుంబ సభ్యులు పడుతున్న క్షోభ హృదయవిదారకం. మృతుల శరీర భాగాలను గుర్తులు లేదా ఆభరణాలను బట్టి గుర్తించాల్సిన దుస్థితి ఏర్పడటం ఎంతటి విషాదం! ఇంతటి అమానుష కాండను దేశమంతా ముక్తకంఠంతో ఖండించింది. ఈ మారణహోమానికి బాధ్యులను అత్యంత కఠినంగా శిక్షించాల్సిందే.

గత పదేళ్లలో పుల్వామా, పహల్గాం తదితర భారీ ఉగ్రవాద దాడులు జమ్ముకాశ్మీర్‌లో జరిగాయి. తాను ముందస్తు హెచ్చరికలు చేసినా, కేంద్రంలోని హోం మంత్రిత్వశాఖ రోడ్డు మార్గంలో పంపించడం వల్లే జవాన్లు ప్రాణాలు కోల్పోయారని అప్పటి జమ్ముకాశ్మీర్ గవర్నర్ సత్యపాల్ మాలిక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ తరువాత మళ్లీ కేంద్రంలో మోడీ సర్కారు అధికారంలోకి రావడానికి ఈ ఘటన అనంతరం సాగిన విద్వేష ప్రచారం ఉపయోగపడిందనేది విశ్లేషకుల భావన. పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడికి ప్రతిస్పందనగా కేంద్రం 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. మతపరమైన విభజన రగిలించడానికే ఉగ్రఘాతుకం జరిగిందని 'పహల్గాం' అనంతరం విదేశాంగ కార్యదర్శి ప్రకటించారు. ఆ తరువాత దేశంలో సంఘ్ శ్రేణులు చేసిన ప్రచారం అనేక చోట్ల ఒక మతస్తులపై దాడికి కారణమవడం గర్హనీయం. అన్ని మతాలు శాంతి, అహింసను ప్రబోధించేవే. కాలం చెల్లిన భావజాలాన్ని మెదళ్లలో నింపి, అధికారానికి నిచ్చెనమెట్లుగా విద్వేషాన్ని వాడుకుని, కార్పొరేట్లకు వనరులను కట్టబెట్టే నయా ఉదారవాద విధానాలు ఉగ్రవాదానికి అండదండలందించేవే.

దేశ చరిత్రలో ఎన్నడూ లేనంతగా 2,900 కిలోల భారీ పేలుడు పదార్థాలను మూడు రాష్ట్రాల పోలీసులు సంయుక్తంగా స్వాధీనం చేసుకుని, ముగ్గురు వైద్యులుసహా ఎనిమిదిమందిని అరెస్టు చేసిన తరువాత రోజే ఢిల్లీలో పేలుళ్లు చోటుచేసుకున్నాయి. దేశవ్యాప్తంగా ఇటువంటి నెట్‌వర్క్‌లు వేళ్లూనుకోవడం ఆందోళనకరం. పేలుడు పదార్థాలు, ఉగ్రవాద స్థావరాల లోగుట్టును ఛేదించడం ప్రభుత్వ కర్తవ్యం. హస్తినలో విస్ఫోటానికి ఆత్మాహుతి బాంబర్ కారణమని, అదే కారులో మరొకరు ఉన్నారని ప్రాథమిక నివేదికలు చెబుతున్నాయి. ఇది కేంద్ర ప్రభుత్వ పాలనా వైఫల్యం తప్ప వేరొకటి కాదు కదా! ఢిల్లీలో శాంతిభద్రతల బాధ్యత కేంద్ర హోం మంత్రిత్వశాఖదే. కనుక సమాధానం చెప్పుకోవాల్సిన బాధ్యత వారిదే.

ఏ దేశమైనా ప్రగతి సాధించాలంటే శాంతియుత వాతావరణం అత్యవసరం. భిన్నత్వంలో ఏకత్వం, బహుళత్వంతో కూడిన సమాజమే భారతదేశం బలం. దీన్ని విచ్ఛిన్నం చేసే ఎత్తుగడలు, ఒక మతంపై విద్వేషాన్ని వ్యాపింపజేసే వాతావరణం గత పదేళ్లలో బాగా పెరిగింది. విద్వేషం పెంచే ధోరణులను అడ్డుకోవాలి. రెచ్చగొట్టే చర్యలకు లొంగిపోకుండా ఐక్యతే బలమని చాటిచెప్పాలి. అది ఏ మతానికి చెందినదైనా ఉగ్రవాదం ప్రమాదకరము, వినాశకరమైనది. ఉగ్రవాదంపై పోరాడటం అత్యవసరం. ఉగ్రవాదుల హత్యాకాండకూ, వారి విద్వేషపూరిత భావజాలానికి వ్యతిరేకంగా జరిగే పోరాటం ప్రజల సమైక్యత పైన, లౌకిక విలువలపైన ఆధారపడి సాగాలి. ఉగ్రవాదం పట్ల ప్రజలంతా అప్రమత్తంగా వుండాలి. విద్వేష విషానికి ఐక్యతే విరుగుడుగా భుజం భుజం కలిపి ముందుకుసాగితే ఉగ్ర భూతాన్ని అణగదొక్కగలం.

మహనీయుల మాట



జీవితంలో మనం నేర్చుకున్న ప్రతీదీ ఏదో ఒక రోజు ఉపయోగపడుతుంది.

- ఐన్‌స్టీన్,
ప్రపంచ ప్రసిద్ధ శాస్త్రవేత్త

Albert Einstein

అంతర్జాతీయం

అమెరికా 'షట్‌డౌన్'

సామాన్యులకే సంకటం

> **షట్‌డౌన్ చివరి రోజులలో రెండు వేల విమానాలు రద్దయ్యాయి. ఏడు వేల సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రయాణీకుల నుంచి వచ్చిన నిరసన కూడా దోహదం చేసి ఉండవచ్చు. రానున్న సెనెట్ ఎన్నికలలో ప్రతిపక్ష డెమొక్రాట్లు మెజారిటీ సాధించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. కోట్లాది మంది పేదలు, యువత ఇబ్బందులు పడిన తీరు రానున్న రోజుల్లో ట్రంప్ మీద వ్యతిరేకత పెంచేదే తప్ప మరొకటి కాదు. లక్షలాది కుటుంబాలకు వచ్చే స్వల్ప ఆదాయానికి అంతరాయం కలిగినా పెన్షన్ ఖాతాల నుంచి కుటుంబ అవసరాలకోసం డబ్బు తీసుకొనేందుకు సైతం సంకోచించారు. అప్పులు తీసుకుంటే రానున్న రోజుల్లో తీర్చలేమేమోననే భయంతో అనేక మంది వున్న దాంతోనే సర్దుకున్నారు.**





ఎం. కోటేశ్వరరావు

అక్టోబరు ఒకటవ తేదీ నుంచి అమెరికాలో కొనసాగుతున్న ఫెడరల్ ప్రభుత్వ మూత (షట్‌డౌన్)ను ఎత్తివేసేందుకు ఆదివారం నాడు నాంది పలికారు. మూత 41వ రోజు సోమవారం నాడు ఎనిమిది అంశాలపై పార్లమెంటు ఎగువ సభ సెనెట్‌లో తీర్మానాలు ఆమోదం పొందాయి. బుధవారం నాడు ప్రజాప్రతినిధుల సభ కాంగ్రెస్ ముందుకు వచ్చిన తరువాత చేసే తీర్మానంతో అధికారికంగా ప్రభుత్వ మూతకు తెరపడుతుందని భావిస్తున్నారు. గతంలో తొలిసారి అధికారానికి వచ్చినపుడు 2019లో 35 రోజుల పాటు మూత తరువాత తన రికార్డును ట్రంప్ బద్దలు కొట్టాడు. రారాజునంటూ దిగిరానని బెట్టు చేసిన డోనాల్డ్ ట్రంప్ మెట్టు దిగటంతో జనవరి 31 వరకు ప్రభుత్వానికి అవసరమైన నిధులను పొందేందుకు వీలుగా సెనెట్ 60-40 ఓట్లతో ఆదివారం నాడు ఒక తీర్మానాన్ని ఆమోదించింది. జనవరి ఒకటవ తేదీతో ముగియనున్న ఆరోగ్య సంరక్షణ సబ్సిడీ పథకాన్ని కొనసాగించేందుకు ట్రంప్ అంగీకరించటంతో ప్రతిపక్ష డెమొక్రటిక్ పార్టీకి చెందిన ఎనిమిది మంది సెనెట్ సభ్యులు మద్దతు ఇవ్వటంతో సర్కార్ గట్టెక్కింది.

కొన్ని శాఖలకు తగినన్ని నిధులు కేటాయించటంలో తలెత్తిన సమస్యల కారణంగా 1980 దశకం నుంచి ఇప్పటి వరకు 21 సార్లు ప్రభుత్వ మూతలకు దారితీశాయి. ప్రారంభంలో కొద్ది గంటలతో మొదలై ఇప్పుడు వారాల తరబడి కొనసాగుతున్నది. ప్రారంభంలో ఈ మూతల కాలంలో ప్రభుత్వ ఉద్యోగులపై ఎలాంటి చర్యలు ఉండేవి కాదు, ఇటీవలి 11 మూతల సమయంలో వారిపై వేటు పడటం సాధారణంగా మారింది. సామాన్యులకు ఇబ్బందులు కలుగుతున్నాయి. అమెరికా -మెక్సికో సరిహద్దులో ఇనుప గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలన్న డోనాల్డ్ ట్రంప్ ప్రతిపాదనకు వ్యతిరేకత వ్యక్తం కావటంతో 2018-19లో 35 రోజులు, అంతకు ముందు వివిధ సంక్షేమ పథకాలకు కోతలను ప్రతిపాదించటంతో బిల్ క్లింటన్ ఏలుబడిలో 21 రోజులు, ఆరోగ్య సంక్షేమానికి సబ్సిడీలను పెంచాలన్న బరాక్ ఒబామా ప్రతిపాదనలకు వ్యతిరేకంగా 16 రోజుల పాటు ప్రభుత్వం మూతపడింది. ఇప్పుడు అదే ఒబామా అమలు చేసిన ఆరోగ్య పథకానికి జనవరి ఒకటి నుంచి నిధులు నిలిపివేయాలనే ప్రతిపాదనకు వ్యతిరేకంగా రికార్డు సృష్టించిన మూత ప్రారంభమైంది. 2013లో షట్‌డౌన్ కారణంగా 24 బిలియన్ డాలర్లు ఆర్థిక వ్యవస్థకు దూరమైనట్లు, ఆ ఏడాది నాలుగవ త్రైమాస కాలంలో జిడిపి 0.6 శాతం నష్టపోయినట్లు అంచనా వేశారు. తాజా ఉదంతంతో నష్టం ఎంతో తెలియాల్సి ఉంది.

తెగేదాకా లాగితే రాజకీయంగా మరింత నష్టమన్న భయమే ట్రంప్‌ను దిగివచ్చేట్లు చేసింది. ప్రతిష్టాత్మకమైన న్యూయార్క్ మేయర్, రెండు రాష్ట్రాల గవర్నర్ ఎన్నికల్లో అధికార పార్టీ మట్టికరవటం, వచ్చే ఏడాది పార్లమెంటు మధ్యంతర ఎన్నికలు ఉండటంతో రిపబ్లికన్ పార్టీ మీద తీవ్ర ఒత్తిడి వచ్చిన ఫలితమే తాజా పరిణామం అని చెప్పవచ్చు. షట్‌డౌన్ చివరి రోజులలో రెండు వేల విమానాలు రద్దయ్యాయి. ఏడు వేల సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రయాణీకుల నుంచి వచ్చిన నిరసన కూడా దోహదం చేసి ఉండవచ్చు. రానున్న సెనెట్ ఎన్నికలలో ప్రతిపక్ష డెమొక్రాట్లు మెజారిటీ సాధించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. కోట్లాది మంది పేదలు, యువత ఇబ్బందులు పడిన తీరు రానున్న రోజుల్లో ట్రంప్ మీద వ్యతిరేకత పెంచేదే తప్ప మరొకటి కాదు. ఇవన్నీ తెలిసినప్పటికీ ఆ పెద్దమనిషి ఎందుకు ఇలాంటి చర్యకు పాల్పడినట్లు? పాలకవర్గాల సేవలో తరించేవారికి సామాన్య జనం పట్టరు. 'మాగా' (మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్-అమెరికాను మరోసారి గొప్పదానిగా చేద్దాం) రాజకీయాలు చెల్లవని న్యూయార్క్, న్యూ జెర్సీ, వర్జీనియా రాష్ట్రాల ఎన్నికలు స్పష్టం చేశాయి. లక్షలాది కుటుంబాలకు వచ్చే స్వల్ప ఆదాయానికి అంతరాయం కలిగినా పెన్షన్ ఖాతాల నుంచి కుటుంబ అవసరాల కోసం డబ్బు తీసుకొనేందుకు సైతం సంకోచించారు. అప్పులు తీసుకుంటే రానున్న రోజుల్లో తీర్చలేమేమోననే భయంతో అనేక మంది వున్న దాంతోనే సర్దుకున్నారు.

షట్‌డౌన్‌కు తెర పడినప్పటికీ అది ముందుకు తెచ్చిన సమస్యలకు ఇంకా పరిష్కారం దొరకాల్సి ఉంది. ఫెడరల్ ఉద్యోగులు 9 లక్షల మంది, ఇతరులు 20 లక్షల మందికి షట్‌డౌన్ సమయంలో ఎలాంటి వేతనాలు ఉండవని అధికార యంత్రాంగం పేర్కొన్నది. దాన్ని ఉద్యోగులు అంగీకరించే అవకాశం లేదు, ఎందుకంటే మూతకు వారి విధులకు ఎలాంటి సంబంధం లేదు. ఆరోగ్య సంరక్షణ సబ్సిడీ బీమా పథకం పొడిగింపునకు ట్రంప్ దిగివచ్చినా కొనసాగిస్తాడనే హామీ లేదని ఏపి వార్తా సంస్థ పేర్కొన్నది. అన్నింటికీ మించి ఫెడరల్ ప్రభుత్వ ఉద్యోగులను భారీగా తగ్గించాలన్న ట్రంప్ యంత్రాంగ ఎజెండాకు పెద్ద పరీక్ష ఎదురుకానుంది. మూత ఎత్తివేతకు కుదిరిన రాజీ ప్రకారం తొలగించిన ఉద్యోగులను తిరిగి తీసుకొనేందుకు, వేతనాలు చెల్లించేందుకు అంగీకరించినట్లు వార్తలు వచ్చాయి. ఈ ఒప్పందం జనవరి మాసం వరకు మాత్రమే గనుక వచ్చే ఏడాది బడ్జెట్ కేటాయింపుల్లో ట్రంప్‌కు అసలైన పరీక్ష ఎదురుకానుంది. ఆదివారం నాటి రాజీ రెండు పార్టీల్లో ఉన్న విబేధాలను వెల్లడించింది. న్యూయార్క్ డెమొక్రటిక్ పార్టీ సెనెటర్ షుమ్నర్ వ్యతిరేకంగా ఓటు వేశాడు. ట్రంప్‌తో జరుపుతున్న పోరాటాన్ని వదలివేయటం భయంకరమైన తప్పిదమని డెమొక్రటిక్ సోషలిస్టు పార్టీ స్వతంత్ర సెనెటర్ బెర్నీ శాండర్స్ వర్ణించాడు. రాజీకి అంగీకరించిన ఎనిమిది మంది డెమొక్రటిక్ సెనెటర్లు తమచర్యను సమర్థించుకున్నారు. మరికొన్ని వారాలు షట్‌డౌన్ కొనసాగినా ఇంతకంటే మంచి ఒప్పందం కుదిరి ఉండేది కాదని త్వరలో పదవీకాలం ముగియనున్న సెనెటర్ షాహీన్ చెప్పింది. ఇల్లలకగానే పండగ కాదన్నట్లుగా షట్‌డౌన్ ముగిసినా వివిధ శాఖలకు కేటాయింపులకు అనేక అంశాల మీద ఓటింగ్ జరగాల్సి ఉంది. ఎక్కడైనా తేడా వస్తే మద్దతు ఇచ్చిన వారు వ్యతిరేకించే అవకాశం ఉంది. ఆదివారం నాడు వ్యతిరేకంగా ఓటు చేసిన డెమొక్రాట్లు ట్రంప్ సర్కార్ మీద పోరాడిల్సిందే అంటున్నారు.


షట్‌డౌన్ కారణాలను గనుక చూస్తే రిపబ్లికన్లు ఇంకా దిగిరావాల్సి ఉంటుందన్నది స్పష్టం. 2026 సంవత్సర బడ్జెట్ కేటాయింపులపై తలెత్తిన విబేధం 40 రోజులకు పైగా మూతకు దారితీసింది. జనవరి ఒకటి నుంచి ఆరోగ్య బీమా సబ్సిడీలను ఎత్తివేస్తానని ట్రంప్ ప్రకటించాడు. దాన్ని డెమొక్రాట్లు తిరస్కరించారు. ప్రధానమైన ఈ అంశంతో పాటు వృద్ధుల సంరక్షణ, ఇతర సేవలకు కేటాయింపులు కూడా వివాదాస్పదం కావించాడు. కోట్లాది మంది కార్మికుల ఆరోగ్యాలతో ముడిపడి ఉన్న ఈ సమస్యను జటిలం చేయటానికి ట్రంప్‌దే బాధ్యత. గతంలో కూడా అనేకసార్లు షట్‌డౌన్ ఉదంతాలు జరిగాయి. కానీ ఈ సారి దానితో తనకేమీ సంబంధం లేదన్నట్లుగా వ్యవహరించాడు. దేన్నీ మానుకోలేదు. ప్రయాణాలు మానుకోలేదు, గోల్ఫ్ ఆడటం ఆపలేదు, మెక్‌డొనాల్డ్ నుంచిగాక వేరే సంస్థ నుంచి హామ్‌బర్గర్లు (పంది మాంసంతో చేసినవి) తెప్పించుకు తినటం తగ్గించలేదు. నలభై రోజులూ తన కార్యక్రమాలను ఎలాంటి ఆటంకం లేకుండా నిర్వహించాడు. ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్, మంత్రులు, ఇతర ఉన్నతాధికారులదీ అదే వరుస. సామాన్యులు తప్ప అసామాన్యులెవరూ ఇబ్బంది పడలేదు. గతంలో అధ్యక్ష భవనంలో పనిచేసే సిబ్బందిలో 61 నుంచి 70 శాతం మంది విధులకు హాజరుకాలేదు. ఈ సారి 32 శాతమే రాలేదు. అంటే ఏ సేవకూ అంతరాయం కలగలేదు. చివరి నిమిషంలో ప్రజాప్రతినిధుల సభలో ఆరోగ్య సబ్సిడీలకు ప్రభుత్వం అడ్డం తిరగవచ్చా అంటే స్పీకర్ మైక్ జాన్సన్ చెప్పిన సమాధానం కొన్ని సందేహాలకు తావిస్తున్నది. తానెలాంటి హామీ ఇవ్వలేనని, సభ్యుల మధ్య ఏకాభిప్రాయ సాధన జరగాల్సి ఉందన్నాడు. అయితే ఇప్పటికే ఇంటా బయటా అభాసుపాలైన డోనాల్డ్ ట్రంప్ పౌరుల ఆరోగ్యం విషయంలో మొరటుగా వ్యవహరిస్తే మరింతగా జనాలకు దూరం కావటం ఖాయం !

విశ్లేషణ

కనీస వేతన సలహా బోర్డు ఏర్పాటు అవసరం

> **బియ్యం, పప్పులు, నూనె వంటి అన్ని నిత్యవసర సరుకుల ధరలు అందరికీ ఒకటే కదా? కానీ వేతనాలను నిర్ణయించడంలో అసంఘటిత కార్మికులకు, సంఘటిత కార్మికులకు తేడా ఎందుకు? ఈ వివక్షత రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు అనేకసార్లు వేతనాల నిర్ణయానికి సంబంధించి హెచ్చరించింది. ప్రపంచీకరణ, సరళీకరణ, ఉద్యోగాల కల్పనకు పెట్టుబడులకు ఆహ్వానం, అభివృద్ధి పేర్లతో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, బదిలీ, క్యాజువల్, డైలీ వేజ్, ఎన్.ఎం.ఆర్. ఇలా అనేక రకాల పేర్లు పెట్టి, దోపిడీ చేయడం రాజ్యాంగ విరుద్ధమని, ఇటువంటి జిమ్మిక్కులు ఆపాలని రాజ్యాంగ అధికరణాలను పేర్కొంటూ "సమాన పనికి సమాన వేతనాలు" చెల్లించాలని సుప్రీంకోర్టు ఎన్ని తీర్పులు చెప్పినా ప్రభుత్వాలకు పట్టవా? ఈ తీర్పులన్నా, చట్టాలన్నా ప్రభుత్వాలకు గౌరవం లేదా?**





పి. వెంకటరెడ్డి

చట్టాలన్నిటికీ కనీస వేతన చట్టం మాతృక. అంతేకాక కీలకమైనది. సమాన వేతన చట్టమైనా, కార్మిక నష్టపరిహారాల చట్టమైనా, పి.ఎఫ్ చట్టమైనా, ఇ.ఎస్.ఐ చట్టమైనా, షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టమైనా, సెలవుల చట్టమైనా, బోనస్ చట్టమైనా గ్రాట్యుటీ చట్టాల ప్రకారంగా ఆర్థికపరమైన లాభాలు ఉంటాయి. కనీస వేతన చట్టం మెరుగుగా లేనిదే మిగతా చట్టాలు అంత ఉపయోగకరంగా ఉండవు. అందుకే కార్మిక వర్గం దీనిపైన కేంద్రీకరించాలి. రాజ్యాంగానికి లోబడి చట్టాలు తయారు చేయాలి. అలా లేని చట్టాలు చెల్లవు. చట్టాలకు లోబడి జీవోలు (ప్రభుత్వ ఉత్తర్వులు) ఉండాలి. ప్రభుత్వ ఉత్తర్వులకు లోబడి సర్క్యులర్లు ఉండాలి. ఈ క్రమంలో దేనిని ఉల్లంఘించినా...అటువంటి వాటిపై న్యాయపరంగా వెళ్ళవచ్చు. షెడ్యూల్ ఎంప్లాయ్‌మెంట్ వేతనాలు 2006-2007లో మాత్రమే సవరించబడ్డాయి. చట్ట ప్రకారం అప్పటి ధరలు ఆధారంగా బ్రెట్టా కాస్ కేసులో సుప్రీంకోర్టు తీర్పులో భాగంగాను, 15వ లేబర్ కాన్ఫరెన్స్ సూచనల వెలుగులో, డాక్టర్ ఆక్రాయిడ్ ఫార్ములా ప్రకారం బేసిక్ వేతనంలో కరువు భత్యాన్ని విలీనం చేసి, వెయిటేజి ఇచ్చి, 5 సంవత్సరాలకు ఒకసారి సవరించాలి. ఇప్పటికీ 3 దఫాలు పెంచాల్సి ఉంది. అయినా సవరించలేదు. కాంట్రాక్ట్ లేబర్ వేతనాలు 2012లో సవరించినవి. ఇప్పటికే 2 సార్లు పెంచాల్సి ఉంది. ఈ మేరకు కార్మికులు లక్షల రూపాయలు నష్టపోయారు. బోనస్ చెల్లింపులో, గ్రాట్యుటీ చెల్లింపులో, నష్టపరిహారం చెల్లింపులో, ఓటీ చెల్లింపులో, పి.ఎఫ్, ఇఎస్ఐ చందాలు, పెన్షన్లు చెల్లింపులో, సమాన వేతనం చెల్లింపులో, లీవు పేమెంట్ చెల్లింపులో కార్మికులు లక్షల రూపాయలు నష్టపోయారు. ఆ మేరకు యజమానులు వేల కోట్లు లబ్ధి పొందారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 5 సంవత్సరాలకు ఒకసారి పే రివిజన్ కమిషన్ల ద్వారా వేతనాలను అప్పటి ధరలకు అనుగుణంగా బేసిక్‌లో కరువు భత్యాన్ని విలీనం చేసి, ఫిట్మెంట్ ఇచ్చి, ఫిక్సేషన్ చేస్తుంటారు. మరి ఈ అసంఘటిత కార్మికుల విషయంలో ఈ "వివక్షత" ఎందుకు? ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇష్టారాజ్యంగా తమ వేదికలలో బిల్లు పెట్టి క్షణాల్లో వేతనాలు, అలవెన్సుల రూపేణా లక్షల రూపాయలను పెంచుకుంటున్నారు. ఇది ఏ రకంగా న్యాయం? దీనికి ప్రాతిపదిక ఏమిటి? ఆ ప్రాతిపదిక కార్మికుల వేతనాలు పెంపుదలలో ఎందుకు ఉండటం లేదు? బియ్యం, పప్పులు, నూనె వంటి అన్ని నిత్యవసర సరుకుల ధరలు అందరికీ ఒకటే కదా? కానీ వేతనాలను నిర్ణయించడంలో అసంఘటిత కార్మికులకు, సంఘటిత కార్మికులకు తేడా ఎందుకు? ఈ వివక్షత రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు అనేకసార్లు వేతనాల నిర్ణయానికి సంబంధించి హెచ్చరించింది. ప్రపంచీకరణ, సరళీకరణ, ఉద్యోగాల కల్పనకు పెట్టుబడులకు ఆహ్వానం, అభివృద్ధి పేర్లతో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, బదిలీ, క్యాజువల్, డైలీ వేజ్, ఎన్.ఎం.ఆర్. ఇలా అనేక రకాల పేర్లు పెట్టి, దోపిడీ చేయడం రాజ్యాంగ విరుద్ధమని, ఇటువంటి జిమ్మిక్కులు ఆపాలని రాజ్యాంగ అధికరణాలను పేర్కొంటూ "సమాన పనికి సమాన వేతనాలు" చెల్లించాలని సుప్రీంకోర్టు ఎన్ని తీర్పులు చెప్పినా ప్రభుత్వాలకు పట్టవా? ఈ తీర్పులన్నా, చట్టాలన్నా ప్రభుత్వాలకు గౌరవం లేదా? పాలకులు సమాధానం చెప్పాలి. కార్మికులు, కార్మిక సంఘాలు ప్రశ్నించాలి.

దేశమంటే మట్టి కాదోయ్. దేశమంటే మనుషులోయ్. తిండి గలిగితే కండగలదోయ్. కండగలవాడేను మనిషోయి. మంచి వేతనాలు ఉంటే మంచి పౌష్టికాహారం తింటే శక్తి వస్తుంది. శక్తి వస్తే ఉత్పత్తి పెరుగుతుంది. ఉత్పత్తి పెరిగితే సంపదలు పెరుగుతాయి. సంపదలు పెరిగితే దేశం అభివృద్ధి అవుతుంది. దేశం అభివృద్ధి అయితే ప్రపంచంలో దేశానికి గౌరవం పెరుగుతుంది. అదే వేతనాలు తక్కువ ఉంటే పౌష్టికాహారం తినలేరు. శక్తి తగ్గుతుంది. ఉత్పత్తి తగ్గుతుంది. సంపదలు తగ్గుతాయి. దేశం అభివృద్ధి కాదు.

గతంలో పెట్టుబడిదారులు, బడా వ్యాపారవేత్తలు తమ ప్రతినిధులను చట్టసభలకు పంపించేవారు. కానీ ఇప్పుడు తామే చట్టసభలకు కోట్లాది డబ్బు ఖర్చు పెట్టి వెళుతున్నారు. తమకు అనుకూలంగా చట్టాలను మార్చుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ 4 లేబర్ కోడ్‌లుగా పార్లమెంటులో బిల్లును బిజెపి ప్రవేశ పెడితే టిడిపి, వైసిపి పార్టీలు కార్మికులకు వ్యతిరేకంగా మద్దతు తెలిపాయి. ఇదీ వీరి నిర్వాకం. 'మేం పెట్టుబడిదారులకు అనుకూలంగానే చట్టాలు మార్చాము. విలువైన వనరులున్నాయి. భూమి, నీరు, విద్యుత్తు వంటి రాయితీలు ఇస్తాము. మా రాష్ట్రానికి రండి' అని ఈ మధ్య మంత్రి లోకేష్ డొంకతిరుగుడు లేకుండా చెప్పేశారు.

కనీస వేతన చట్టం-1948, సెక్షన్-5 ప్రకారం కనీస వేతన సలహా బోర్డును వెయ్యాలి. సెక్షన్-4 ప్రకారం వి.డి.ఏ తో కూడిన కనీస వేతనం నిర్ణయించాలి. కాంట్రాక్టు లేబర్ (ఆర్ అండ్ ఏ) చట్టం-1970, సెక్షన్-10 ప్రకారం పర్మినెంట్ ఉద్యోగులు చేస్తున్న శాశ్వత స్వభావం కలిగిన పనులలో, ఉత్పత్తి విభాగాలలో కాంటాక్ట్ కార్మికులను నియమించడం నిషేధం. అటువంటి చోట సెక్షన్-10(1) ప్రకారం కాంట్రాక్టు విధానాన్ని రద్దుపరిచి రెగ్యులరైజ్ చేయాలని పేర్కొన్నది. కాంట్రాక్టు లేబర్ చట్టం సెక్షన్-25 (V) (ఏ) ప్రకారం పర్మినెంట్ ఉద్యోగి చేస్తున్న అదే పనులనే కాంట్రాక్టు కార్మికులు నిర్వర్తిస్తుంటే యజమాని నియమించిన ఉద్యోగి పొందుతున్న వేతనాలు, సౌకర్యాలు కల్పించాలని అన్నది. ఇదే చట్టం ప్రకారం ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 6, క్లాజ్ నెంబరు vii కూడా ఇదే అంశాన్ని పేర్కొంది. ఇన్ని ఆయుధాలు ఉన్నా కార్మిక వర్గం ఎందుకు పోరాడదు? అందుకే ప్రభుత్వాలు ఈ కార్మిక చట్టాలు పెట్టుబడిదారులకు అడ్డంకిగా ఉన్నాయన్న కారణంతో ఏకంగా 29 చట్టాలను రద్దు చేసింది. అయితే కొన్ని మౌలిక సూత్రాలను మార్చలేదు. కాబట్టి ఉన్న మేరకు పోరాడాల్సిందే.

ఈ మధ్యనే ధరమ్ సింగ్ అండ్ అదర్స్ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఉత్తర్ ప్రదేశ్ అండ్ ఏ.ఎన్.ఆర్ కేసులో సుప్రీంకోర్టు సమాన వేతనాలు చెల్లించాలని తీర్పు చెప్పింది. ఆర్టికల్ 41 ప్రకారం సుప్రీంకోర్టు తీర్పులు దిగువ కోర్టులకు శిరోధర్యం అన్నది. ఆర్టికల్ 21 వ్యక్తి "స్వేచ్ఛగా జీవించే హక్కు" అత్యంత కీలకమైనది అన్నది. ఆర్టికల్ 14 చట్టం ముందు అందరూ సమానులే అన్నది. ఆర్టికల్ 16(1) ప్రభుత్వ ఉద్యోగాలలో అందరికీ సమాన అవకాశాలు ఉండాలన్నది. పోరాటం తప్ప కార్మిక వర్గానికి మరో మార్గం లేదు. అదే సందర్భంలో న్యాయపరమైన వేదికలలో న్యాయం కోసం ప్రయత్నమూ చేయాలి. అందువలన ప్రస్తుత ధరలకు అనుగుణంగా డి.ఏ తో కూడిన వేతనాలను పెంచాలి. అందుకోసం కనీస వేతన కమిటీ తక్షణం వెయ్యాలి. జీవోలు విడుదల చేయాలి. అందుకోసం అసంఘటిత కార్మిక వర్గం ఉద్యమించాలి.

(వ్యాసకర్త సి.ఐ.టి.యు రాష్ట్ర కమిటీ సభ్యులు)

వ్యాఖ్య

దుర్భర దారిద్ర్య నిర్మూలనకు నూతన మార్గాలు



జిజు.పి.అలెక్స్

కేరళ ప్రభుత్వం చేపట్టిన దుర్భర దారిద్ర్య నిర్మూలనా పథకం (ఇ.పి.ఇ.పి) ప్రభుత్వ జోక్యాన్ని పునర్నిర్వచించింది. ఈ పథకం అంతర్జాతీయ నమూనాగా రూపొందే అవకాశమూ ఉన్నది.

అన్నిటికన్నా ముఖ్యంగా పేదరికాన్ని గుర్తించి, దాని పరిష్కారానికి కృషి చేసేందుకు అవసరమైన నూతన పద్ధతులను ఈ పథకం వెల్లడించింది. సమ్మిళిత అభివృద్ధిని సాధించడానికి పెట్టుకున్న తొలి దశ, మలి దశ లక్ష్యాలను దాదాపుగా పూర్తి చేశాక పేదరిక నిర్మూలనలో స్థానిక సంస్థలను, కమ్యూనిటీలను, అభివృద్ధి ఏజెన్సీలను భాగస్వాములుగా చేసి... నిరంతర పర్యవేక్షణ ద్వారా వాటి తోడ్పాటును ఎలా ఉపయోగ పెట్టుకోవాలనేది కేరళ ప్రభుత్వం ఆచరణాత్మకంగా చేసి చూపింది.

పేదరికాన్ని తగ్గించడానికి కేరళ ప్రభుత్వం ఎంచుకున్న మార్గం పేదరికం నుండి బయట పడేయడానికి దేశంలో అమలు చేస్తున్న సంప్రదాయ పద్ధతులకు భిన్నమైనది. కొన్ని దశాబ్దాల క్రితమే చేపట్టిన భూసంస్కరణల అమలు, సార్వజనీన ప్రాథమిక విద్యాకల్పన, సార్వజనీన ప్రజాపంపిణీ వ్యవస్థలు ప్రజల జీవనోపాధికి రక్షణ కల్పించడంలో బలీయమైన ప్రభావం చూపించాయి.

ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ద్వారా స్థానిక సంస్థలకు స్థానిక అవసరాలకు అనుగుణంగా అనేకానేక ప్రాజెక్టులు అమలు చేసుకునే అధికారాలు దక్కాయి. దీనితోపాటు స్వయం సహాయక బృందాల (ఎస్.హెచ్.జి) పథకాన్ని పోలిన కుటుంబశ్రీ పథకం మహిళా సాధికారిత కల్పించడంతో పాటు దారిద్ర్య నిర్మూలనలో కూడా ఎంతగానో తోడ్పడింది.



1973-74 నాటికి కేరళలో 59.74 శాతంగా ఉన్న పేదరికం 2011-12 నాటికి 11.3 శాతానికి తగ్గింది. దేశంలో అత్యంత కనిష్ట పేదరికం ఉన్న రాష్ట్రం కేరళ అని నీతి ఆయోగ్ ప్రకటించింది. నీతి ఆయోగ్ రూపొందించిన బహుముఖ దారిద్ర్య సూచిక (యం.పి.ఐ) ను అనుసరించి కేరళలో 2015-16 నాటికి 0.70 శాతంగా ఉన్న పేదరికం 2019-21 నాటికి 0.55 శాతానికి తగ్గుముఖం పట్టింది.

దుర్భర పేదరికం గుర్తింపు

దుర్భర పేదరిక నిర్మూలనలో కేరళ ప్రభుత్వం అగ్రస్థానంలో ఉన్నప్పటికీ ఇంకా అక్కడక్కడా ఈ పేదరికం కొసాగుతున్నది. దీనికిగల మూల కారణాలను అన్వేషించి అందుకు తగిన పథకాలు రూపొందించాల్సిన అవసరం ఉన్నది.

యం.పి.ఐ చట్రం పరిధిలో దుర్భర పేదరికానికి దారితీసిన కారణాలను ప్రత్యక్ష భాగస్వామ్య పద్ధతిలో గుర్తించారు. పూర్తి అనారోగ్యం, అంగవైకల్యం, వయసు మళ్ళడం, ఆహారం, నిలవ నీడ, జీవనోపాధి వంటి కనీసం అవసరాలు మృగ్యం కావడం, పిల్లలలో తీవ్ర పౌష్టికాహార లోపం వంటివన్నీ దుర్భర పేదరికానికి ప్రమాణంగా పరిగణించారు. చారిత్రికంగా సమాజ విస్మరణకు గురయి పేదరికంలో మగ్గిపోతున్న ఎస్సీ, ఎస్టీ, మత్స్యకార తరగతి ప్రజానీకం, హెచ్ఐవి పీడితులు, అనాథలు, యల్.జి.బి.టి.క్యు.ఐ.ఎ తరగతికి చెందినవారిని, పట్టణ పేదలను గుర్తించారు.

కుటుంబశ్రీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారగణం, స్థానికులతో కూడిన కమిటీలు స్థానిక సంస్థల సహకారంతో ఇంటింటి సర్వే చేపట్టి దుర్భర పేదరికంలో ఉన్నవారిని గుర్తించారు.

ఇలా 1,18,309 కుటుంబాలను గుర్తించిన మీదట స్థానిక సంస్థలు 87,158 కుటుంబాలకు తగిన సాయం అందించాలని ప్రభుత్వానికి నివేదించాయి. మొబైల్ అప్లికేషన్ల ద్వారా ఈ కుటుంబాలను ఇంటర్వ్యూ చేసిన మీదట 73,747 కుటుంబాలను అత్యంత ప్రాధాన్యతా క్యాటగిరీ కింద వర్గీకరించారు. ఈ జాబితాను గ్రామ సభల ఆమోదానికి పంపారు. అనర్హులను తప్పించి 64,006 కుటుంబాలు దుర్భర పేదరికంలో మగ్గుతున్నట్లు గ్రామసభలు నిర్ణయించాయి.

సూక్ష్మ లక్ష్యాలు-నిర్దిష్ట ప్రణాళికలు

కేరళ ప్రభుత్వం అమలు చేసిన ఇ.పి.ఇ.పి పథకంలో వున్న సృజనాత్మక అంశం ఏమంటే అందరికీ ఒకే సంక్షేమ పథకం అని కాకుండా... ఏ కుటుంబానికి తగినట్లుగా ఆ సంక్షేమ పథకాన్ని రూపొందించడం. ఈ పథకాన్ని తక్షణ పథకం, మధ్యంతర పథకం, దీర్ఘకాలిక పథకం పేరిట మూడు దశలుగా విభజించారు.

తక్షణ పథకం కింద ఆహారం, వైద్య అవసరాలు తీర్చడంతోపాటు సామాజిక భద్రతా పథకాలకు అర్హులుగా గుర్తించే డాక్యుమెంట్లు అందించారు. మధ్యంతర పథకం కింద వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు, స్వావలంబనకు తగిన చర్యలు చేపట్టారు. తాత్కాలిక ఆవాసం కల్పించారు. దీర్ఘకాలిక పథకం కింద శాశ్వత నివాస గృహాలు అందించడంతో పాటు జీవనోపాధికి తగిన సాయం అందించారు. ఇవన్నీ నిర్దిష్ట కాలపరిమితిలో అందరికీ అందేలా చూడడంతో పాటు అందుకు జవాబుదారీతనాన్ని కూడా నిర్దేశించారు.

మును ముందుకు

బహుముఖ దారిద్ర్య సూచిక ప్రమాణాలను అనుసరించి వికేంద్రీకృత పాలనా సౌలభ్యంతో దుర్భర పేదరిక నిర్మూలనా పథకాన్ని కేరళ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేసింది. మరి, తదుపరి కర్తవ్యం ఏమిటి?

ఈ కుటుంబాలు తిరిగి పేదరికంలోకి జారిపోకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ వుండాలి. దుర్భర పేదరికంలో ఉన్న కుటుంబాలను గుర్తించడానికి నియమించిన కమిటీల బృందం ఏ కుటుంబం అయినా ఆర్థికంగా పట్టుదప్పి తిరిగి పేదరికంపాలబడే ప్రమాద సూచనలను ముందుగానే గుర్తించాలి. ఈ విజయాన్ని శాశ్వతంగా నిలబెట్టుకోవడానికి అంకితభావంతో కూడిన సంస్థాగత యంత్రాంగాన్ని రూపొందించుకోవాలి.

(వ్యాసకర్త కేరళ రాష్ట్ర ప్రణాళికా సంఘ సభ్యుడు)

'వక్ఫ్'కు రక్షణ కల్పిస్తాం

- మైనార్టీ బాలికలకు 3 రెసిడెన్షియల్ స్కూల్స్
- సిఎం చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వక్ఫ్ ఆస్తులకు రక్షణ కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టాన్ని సవరించినా, రాష్ట్రంలో మాత్రం వక్ఫ్ బోర్డులో మైనార్టీలనే నియమిస్తామన్నారు. 4,700 ఆస్తులకు, సర్వే పూర్తి చేసి రక్షణ కల్పిస్తామని, వాటి వివరాలను డిజిటలైజ్ చేస్తామని తెలిపారు. భారతరత్న మౌలానా అబుల్ కలాం జయంతి సందర్భంగా మైనార్టీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవాన్ని విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి ఎన్ఎమ్‌డి ఫరూక్, ఇతర మైనార్టీ నాయకులు తొలుత మౌలానా అబుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. రూ.200 కోట్లతో మైనార్టీల ప్రార్థనా మందిరాలు, షాదీఖానాలను పునరుద్ధరించనున్నట్లు తెలిపారు. అబుల్ కలాం దేశభక్తుడిగా స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడని తెలిపారు. దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా తొలి ఐఐటిని స్థాపించి సాంకేతిక విద్యకు బీజం వేశారన్నారు. ఈ సందర్భంగా అబుల్ కలాం సేవలను కొనియాడారు. మరోవైపు అబ్దుల్ కలాంను రాష్ట్రపతిగా నియమించేందుకు అప్పటి ప్రధాని వాజ్‌పేయికి తానే సిఫార్సు చేసినట్లు చెప్పారు. రాష్ట్ర విభజన అనంతరం కర్నూలులో ఉర్దూ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రాలో 13 జిల్లాల్లో ఉర్దూను ద్వితీయ భాషగా గుర్తించినట్లు పేర్కొన్నారు. వక్ఫ్ బోర్డు, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఉర్దూ అకాడమీలు ఏర్పాటు చేశానని వెల్లడించారు. సూపర్ సిక్స్‌లో భాగంగా ఇచ్చిన హామీలన్నీ అమలు చేశామన్నారు. 15 మైనార్టీ రెసిడెన్షియల్ స్కూళ్లను ప్రారంభించామని, త్వరలోనే వీటిని పూర్తి చేస్తామన్నారు. మైనార్టీ బాలికల కోసం ప్రత్యేకంగా 3 రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తామన్నారు. 10 నెలలుగా మౌజాం, ఇమామ్‌లకు గౌరవ వేతనం బకాయిలు ఉన్నాయని, ఈ నెల 12వ తేదీన ఈ మొత్తం విడుదల చేయనున్నట్లు తెలిపారు. హజ్ హౌస్‌ను నిర్మించనున్నట్లు చెప్పారు. నూర్ బాషాల కార్పొరేషన్‌కు రూ.100 కోట్లు కేటాయించనున్నట్లు చెప్పారు. మైనార్టీ పిల్లలందరినీ చదివించి గ్లోబల్ లీడర్లుగా తయారు చేస్తానన్నారు. ఉర్దూ భాష నేర్చుకునేవారి కోసం ప్రత్యేకంగా ఉపాధ్యాయులను నియమిస్తామని చెప్పారు. నోటిఫైడ్ వక్ఫ్ ఆస్తులను, వక్ఫ్ బోర్డు ఆస్తులుగా గుర్తిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు మ్యాచింగ్ గ్రాంట్ విడుదల చేసి అమలు చేస్తామని తెలిపారు. ఎన్నికల హామీల్లో భాగంగా ప్రతి మసీదుకు రూ.5 వేలు ఇస్తామన్నారు. ఈ సందర్భంగా ఉర్దూ అకాడమీ ఆధ్వర్యాన ఉర్దూ భాషాభివృద్ధికి, ఇతర రంగాల్లో కృషి చేసిన మైనార్టీలకు పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఎన్ఎమ్‌డి ఫరూక్, మైనార్టీ సంక్షేమశాఖ సలహాదారు ఎంఎ షరీఫ్, ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు పాల్గొన్నారు.



మౌలానా అబుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు

హైకోర్టు తీర్పును అమలు చేయాలి

- గవర్నమెంట్ కాలేజెస్ కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కాంట్రాక్టు లెక్చరర్లను క్రమబద్ధీకరించే విషయంలో హైకోర్టు తీర్పును అమలు చేయాలని ప్రభుత్వాన్ని, అధికారులను ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ కాలేజెస్ కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. 2023లో ప్రభుత్వం ఇచ్చిన జిఓ 114 ప్రకారం హైకోర్టు తీర్పు మేరకు ఏడుగురు కాంట్రాక్ట్ లెక్చరర్లను క్రమబద్ధీకరించాలని అసోసియేషన్ కార్యనిర్వాహక కార్యదర్శి బిజె గాంధీ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. 2023లో గత ప్రభుత్వం కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణను అన్ని శాఖల్లో అమలు చేసినా, విద్యాశాఖలో మాత్రమే నిలిపి వేశామన్నారు. దీనిపై కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ అమలు చేయకపోవడంతో విధిలేని పరిస్థితిలో హైకోర్టులను ఆశ్రయించాల్సి వచ్చిందని పేర్కొన్నారు.

'అసైన్డ్' సవరణ తగదు : కెవిపిఎస్

అమరావతి బ్యూరో:

దళితులు, బలహీనవర్గాలకు చెందిన అసైన్డ్ భూములను అక్రమంగా, దౌర్జన్యంగా ఆక్రమించుకున్న పెత్తందారులకు దొడ్డిదారిన 99 ఏళ్లకు లీజు ఇచ్చేందుకు అనుకూలంగా అసైన్డ్ చట్ట సవరణకు మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోవడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు కెవిపిఎస్ పేర్కొంది. ఈ మేరకు కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేబినెట్ ఆమోదాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా దళిత, గిరిజన ప్రజా సంఘాలను కలుపుకుని ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు.

మదనపల్లెలో కిడ్నీ రాకెట్

ప్రజాశక్తి-మదనపల్లె (అన్నమయ్య జిల్లా)

అన్నమయ్య జిల్లా మదనపల్లెలో కిడ్నీ రాకెట్ వ్యాపారం బట్టబయలైంది. మహిళ మృతి చెందడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను, ఆస్పత్రి నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నారు. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు...డబ్బు కోసం తన కిడ్నీ ఇచ్చేందుకు విశాఖపట్నానికి చెందిన మహిళ మదనపల్లి ఎస్‌బిఐ కాలనీ ఉన్న గ్లోబల్ ఆసుపత్రికి వచ్చారు. ఆపరేషన్ వికటించి ఆమె మరణించారు. మృతురాలి భర్త పోలీసులకు ఫిర్యాదు చేశారు.అన్నమయ్య జిల్లా డిసిహెచ్ఎస్‌గా ఉన్న డాక్టర్ ఆంజనేయులు కుమారుడు, కోడలు ఆధ్వర్యంలో మదనపల్లి పట్టణం ఎస్‌బిఐ కాలనీలో గ్లోబల్ హాస్పిటల్ నిర్వహిస్తున్నారు. ఆంజనేయులు కోడలు ప్రభుత్వ డయాలసిస్ సెంటర్‌లో వైద్య సేవలందిస్తున్నారు. బాగా డబ్బున్న డయాలసిస్ పేషెంట్లకు నిరుపేదలైన మహిళలను, పురుషులను ఎరగా చూపించి కిడ్నీ రాకెట్ నడిపేవారు. వీరికి సహాయంగా పుంగనూరు ప్రభుత్వ హాస్పిటల్‌లో డయాలసిస్ సెంటర్‌లో పనిచేస్తున్న బాలాజీ నాయక్, మదనపల్లి హాస్పిటల్ డయాగ్నోస్టిక్ సెంటర్‌లో పనిచేస్తున్న బాల రంగడు మీడియేటర్లు పద్మ, సత్య, వెంకటేశులు ఉన్నారు. వీరందరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ప్రజాశక్తి - ఉక్కునగరం, కలెక్టరేట్

స్టీల్‌ప్లాంట్ బ్లాస్ట్ ఫర్నేస్ జిఎం సస్పెన్షన్

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో అత్యంత అనుభవం కలిగిన బ్లాస్ట్ ఫర్నేస్ విభాగం జిఎం ఉద్ధం నాగ్ సస్పెన్షన్‌కు గురయ్యారు. ఉక్కు యాజమాన్యం తీసుకున్న ఈ చర్య ప్లాంట్‌లో మంగళవారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రొడక్షన్ విషయంలో కొన్ని రోజులుగా ఉన్నతాధికారులకు, నాగ్‌కు మధ్య అంతర్గత వివాదం కొనసాగుతున్నట్లు సమాచారం. బ్లాస్ట్ ఫర్నేస్ విభాగాన్ని అభివృద్ధి చేయడంలో ఉద్ధం నాగ్ విశేషంగా కృషి చేశారు. అటువంటి అధికారిపై చర్యలు తీసుకుంటూ స్టీల్‌ప్లాంట్ ఇన్‌ఛార్జి సిఎమ్‌డి సక్సేనా ఆదేశాలు ఇవ్వడంతో కలకలం రేగింది. సస్పెండ్‌కు కారణాలను యాజమాన్యం బయటపెట్టలేదు. స్టీల్‌ప్లాంట్‌లో నాణ్యత లేని మెటీరియల్ వాడుతున్నట్లు ఆరోపణలున్నాయి. నాణ్యత లేని మెటీరియల్‌తో నాణ్యమైన స్టీల్ ఉత్పత్తి ఎలా సాధ్యమని, ఉత్పత్తి ఎలా పెరుగుతుందని అధికారులను ప్రశ్నించినందకు ఉద్ధం నాగ్‌ను యాజమాన్యం సస్పెండ్ చేసినట్లు కార్మికుల్లో చర్చ జరుగుతోంది.

భయభ్రాంతులకు గురిచేస్తున్న ఉక్కు యాజమాన్యం : సిహెచ్.నర్సింగరావు

స్టీల్‌ప్లాంట్‌లో కార్మికులను, అధికారులను భయభ్రాంతులకు గురి చేస్తున్న యాజమాన్యం తక్షణం తన వైఖరిని మార్చుకోవాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్లాంట్‌లోని బ్లాస్ట్ ఫర్నేస్ విభాగంలో మూడు దశాబ్దాలుగా అధికారుల ప్రశంసలు, కార్మికుల అభిమానం పొందిన జిఎం ఉద్ధం నాగ్‌పై ఉక్కు యాజమాన్యం సస్పెన్షన్ చర్యలు తీసుకుంటూ ఉత్తర్వులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు. బ్లాస్ట్ ఫర్నేస్ ఉత్పత్తి పెరగడం లేదని, కోల్ వాడకం తగ్గించలేదని కార్మికులను, అధికారులను బాధ్యులను చేయడం దుర్మార్గమన్నారు. వినియోగదారుల నమ్మకాన్ని దెబ్బతీయాలన్న కుట్ర కోణం ఇందులో దాగి ఉందని పేర్కొన్నారు. ఈ విషయమై టిడిపి కూటమి ప్రభుత్వం, ప్రధానంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కలుగజేసుకొని తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

పోక్సో కేసులో నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

బాలికను మాయ మాటలు చెప్పి లోబరచుకుని, మూడేళ్లపాటు సహజీవనం చేసిన ప్రైవేటు స్కూల్ టీచర్‌ను ఈస్ట్ పోలీసులు అదుపులోకి తీసుకుని పోక్సో కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు... ఓ ప్రైవేటు స్కూల్లో సోషల్ టీచర్‌గా పనిచేస్తున్న చెన్నంపల్లి జలపతిరెడ్డి తన వద్ద చదువుకుంటున్న బాలికను మాయమాటలు చెప్పి లోబరచుకున్నాడు. బాలిక తీరులో మార్పును గమనించిన తల్లిదండ్రులు కూతురిని నిలదీయడంతో అసలు విషయం చెప్పింది. దీంతో తల్లిదండ్రులు ఈస్ట్ పోలీసులను ఆశ్రయించారు. డిఎస్‌పి భక్తవత్సలం ఆధ్వర్యంలో విచారణ చేపట్టి, మంగళవారం నిందితుని అదుపులోకి తీసుకున్నారు. ఈస్ట్ పోలీసు స్టేషన్ నుంచి కొంత దూరం నిందితుని రోడ్డుపై నడిపించుకుంటూ తీసుకెళ్లారు. న్యాయమూర్తి ఆదేశంతో నిందితున్ని తిరుపతి సబ్ జైలుకు తరలించారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT NARASARAOPET/PALNADU DISTRICT. DISPUTE NO.25/2025

Between:
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Narasaraopet Branch, Rep. by its Manager/Foreman ...Disputant
Vs.
Mr.M.Venkata Narasaiah & Others ..... Opponents
3. Godavarthy David Vijaya Kumar, S/o. G. Prasada Rao, Aged About 56 Years, Working as Secondary Grade Teacher, M.P.P.School, K B Thandamadipadu (PO), Atchampet, Palanadu Dist, Residing D.No: 5-16,, Kottur, Ketanakona (PO), Ibrahimpatnam(MD), N.T.R Dist..
4. AthotaSubbarao, S/o. A. Luther, Aged About 49 Years, Working as Secondary Grade Teacher, M.P.P.School, Kothapalem (PO), Machavaram, Palanadu Dist, Residing D.No: 8-25-20, Mahendra Colony, Balajiraopeta, Tenali, Guntur Dist.

Please take notice that the above dispute is filed againstOpp. No. 3,4 of you and others for recovery of Rs. 13,49,348/- (Rupees Thirteen Lakhs Fourty Nine Thousand Three Hundread Fourty Eight Only) and the same is posted on 29-11-2025 for the appearance of you before the hon'ble deputy registrar of chits, narasaraopet at 10-30 AM either in person or through an advocate. If you fail on that day the matter will be heard and decided Ex-Parte basis on the material available.

(By the order of the Deputy Registrar of Chits)
For Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt.Ltd., Manager/Foreman
D.No. 10-11-11.2nd Floor, Palnadu Road, Beside, Govt. Hospital, Narasaraopet-522601. Palnadu (Dt)

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT NARASARAOPET/PALNADU DISTRICT. DISPUTE NO.21/2025

Between:
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Narasaraopet Branch, Rep. by its Manager/Foreman ...Disputant
Vs.
Ms.P.Vijaya Kalyani & Others...Opponents
2. EpuriKoteswara Rao, S/O. E.PedaNagaiah, aged about 54 Years, Working as School Assistant(PE), Z.P.H School, Penumuli (PO), Duggirala(MD), Guntur Dist, Residing D.No: 4-119, S.C Colony, Krishnayapalem (PO), Mangalagiri(MD), Guntur Dist.
3. Tadepalli Venkateswarlu, S/O T.Seethaiah, aged about 53 Years, Working as Senior Auditor, O/O.Assistant Audit(PA), State Audit Office Muncipal Corporation, Vijayawada-1 Town, N.T.R Dist, Residing D.No: 34-3-26/1, Yalamandaiah Street, Kasturibaipet, Vijayawada.

Please take notice that the above dispute is filed againstOpp. No.2,3 of you and others for recovery of Rs. 10,64,992/- (Rupees Ten Lakhs Sixty Four Thousand Nine Hundread Ninty Two Only) and the same is posted on 29-11-2025 for the appearance of you before the hon'ble deputy registrar of chits, narasaraopet at 10-30 AM either in person or through an advocate. If you fail on that day the matter will be heard and decided Ex-Parte basis on the material available.

(By the order of the Deputy Registrar of Chits)
For Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt.Ltd., Manager/Foreman
D.No. 10-11-11.2nd Floor, Palnadu Road, Beside, Govt. Hospital, Narasaraopet-522601. Palnadu (Dt)

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT NARASARAOPET/PALNADU DISTRICT. DISPUTE NO.18/2025

Between:
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Narasaraopet Branch, Rep. by its Manager/Foreman...Disputant
Vs.
Mr.K.Koteswara Rao & Others...Opponents
1) Kumba Koteswara Rao S/o K. Edukondalu Aged years, Residing D.No. 4-70, 9th Line, SRKT Colony, Kesanapalli (P), Narasaraopet (M), Palnadu Dist.
2) Poosapati Venkata Krishna Prasad, S/o P.Parameswara Rao, Aged 47 years, Working as 2) Junior.Asst, O/o ESI. Dispensary, Kondapalli (P), Vijayawada (Rural), NTR. Dist. Residing D.No.23-8-6, Sesadri Stret, Near AKTP School, Satyanarayanapuram, Vijayawada.
3) Simhadri Ramu S/o S.Bhogeswara Rao, Aged 45 years, Working as Library Asst. S.V.K.M. Z.P High School, Chandarlapadu (P & M), NTR Dist. Residing D.No.1-6, K.Tadepalli (P), Vijayawada (Rural), NTR Dist.

Please take notice that the above dispute is filed againstOpp.No.1,2,3 of you and others for recovery of Rs. 3,29,986/-(Rupees Three Lakhs Twenty Nine Thousand Nine Hundread Eighty Six Only) and the same is posted on 29-11-2025 for the appearance of you before the hon'ble deputy registrar of chits, narasaraopet at 10-30 AM either in person or through an advocate. If you fail on that day the matter will be heard and decided Ex-Parte basis on the material available.

(By the order of the Deputy Registrar of Chits)
For Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt.Ltd., Manager/Foreman
D.No. 10-11-11.2nd Floor, Palnadu Road, Beside, Govt. Hospital, Narasaraopet-522601. Palnadu (Dt)

సిట్ విచారణకు హాజరైన మాజీ ఇఒ ధర్మారెడ్డి

- 15న వైవి సుబ్బారెడ్డిని విచారించే అవకాశం



సిట్ కార్యాలయం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుమల కల్తీ నెయ్యి కేసులో సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని సిట్ విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విచారణను 'సిట్' ముమ్మరం చేసింది. అలిపిరి బాలాజీ ఇన్స్టెంట్ సమీపంలోని తాత్కాలిక సిట్ కార్యాలయానికి టిటిడి మాజీ ఇఒ ఎవి ధర్మారెడ్డి మంగళవారం విచారణకు హాజరయ్యారు. ఇఒగా ధర్మారెడ్డి ఉన్నప్పుడే కల్తీ నెయ్యి అక్రమాలు చోటు చేసుకున్నాయన్న ఆరోపణలతో సిట్ డిఐజి మురళీ లంబ సుదీర్ఘంగా ఉదయం నుంచి రాత్రి 9.30 గంటల వరకూ విచారించారు. మధ్యలో భోజనానికి అరగంట విరామం ఇచ్చారు. విచారణలో బృందంతో ఆయనతోపాటు తిరుపతి జిల్లా ఎస్‌పి వెంకట్రావు, అలిపిరి సిఐ రామ్ కిషోర్ కూడా... ధర్మారెడ్డిని కల్తీ నెయ్యి వ్యవహారంపై పలు ప్రశ్నలు సంధించారు. సిట్ బృందం అడిగిన ప్రశ్నల్లో కొన్నింటికి సమాధానం చెప్పగా, మరికొన్నింటికీ తనకు తెలియదని ధర్మారెడ్డి చెప్పినట్లు సమాచారం. బుధవారం కూడా విచారణకు హాజరు కావాలని ఆయనను సిట్ అధికారులు ఆదేశించారు. సిట్ ఎదుట విచారణకు హాజరైన ధర్మారెడ్డి మీడియాతో మాట్లాడేందుకు తొలుత సిద్ధపడ్డారు. అయితే, జనసేన తిరుపతి ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్ శ్రీవారి లడ్డూ చూపిస్తూ రెచ్చగొట్టేందుకు ప్రయత్నించడంతో మీడియాతో మాట్లాడకుండానే ఆయన వెళ్లిపోయారు. దీనిపై కిరణ్‌రాయల్ స్పందిస్తూ, లడ్డును తీసుకునేందుకు ధర్మారెడ్డి నిరాకరించారని మీడియాకు తెలిపారు. ఇదే కేసులో వైవి సుబ్బారెడ్డిని సైతం 13వ తేదీ విచారణకు రావాలని ఆన్‌లైన్‌లో నోటీసులు జారీ చేశారు. అయితే తాను వ్యక్తిగత కారణాలతో విచారణకు 15వ తేదీ వస్తానని సుబ్బారెడ్డి చెప్పారు. దీంతో 15పైన తాము పిలిచినప్పుడు తప్పక హాజరుకావాలని సిట్ అధికారులు సూచించారు.

ఈజ్ ఆఫ్ డ్యూయింగ్ బిజినెస్‌లో
అగ్రస్థానంలో కేరళ

- కార్మికులకు భద్రత, హక్కులు అమలు
- చిన్న పరిశ్రమలకు ప్రోత్సాహం
- అవార్డును అందజేసిన కేంద్ర ప్రభుత్వం

న్యూఢిల్లీ : ఈజ్ ఆఫ్ డ్యూయింగ్ బిజినెస్‌లో కేరళ అగ్ర స్థానంలో నిలిచింది. కార్మికుల భద్రతకు, వారి హక్కులకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చిన కేరళ రెండోసారి మొదటి స్థానంలో నిలిచింది. చిన్న పరిశ్రమలను ప్రోత్సహిస్తూ, సులభతర వ్యాపారంకు స్నేహపూర్వక వాతావరణం కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం సాధించిన పురోగతికిగాను కేంద్రం అవార్డును ప్రకటించింది. ఈ అవార్డును మంత్రి పియూష్ గోయల్ రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి పి.రాజీవ్‌కు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి రాజీవ్ మాట్లాడుతు కేంద్రం సిపార్సు చేసిన 434 సంస్కరణల్లో 430 అమలు చేసిందని, దీనిలో మొత్తం 99.3% స్కోర్ సాధించిందని ఆయన ప్రకటించారు. దేశంలో అగ్ర స్థానంలో కేరళ నిలవడం ఇది రెండోసారని తెలిపారు. పారిశ్రామిక సంస్కరణ కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ప్రతి రాష్ట్రం తీసుకున్న చర్యలను పరిగణలోకి తీసుకుని ఈజ్ ఆఫ్ డ్యూయింగ్ బిజినెస్ ర్యాంకింగ్‌ను ప్రకటిస్తారు. లెఫ్ట్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాల్లో తీసుకున్న చర్యల కారణంగా కేరళ మొదటి స్థానంలో నిలిచింది. 2020లో కేంద్ర వాణిజ్యశాఖ ప్రకటించిన స్థానాల్లో కేరళ 28 వ స్థానంలో ఉంది. 2021లో 13 స్థానాలు ఎగబాకి 15వ స్థానానికి చేరుకుంది. 2023-24 సంవత్సరంలో 14 స్థానాలను అధిగమించి ఏకంగా మొదటి స్థానంలో నిలిచింది. తాజాగా ఈ సంవత్సరం మొదటి స్థానాన్ని నిలుపుకుంది. పారిశ్రామిక విధానాలను సరళతరం చేయడం, కార్మికులకు అధిక వేతనాలు కల్పించడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం, పర్యావరణాన్ని కాపాడే చర్యలు తీసుకోవడంతో పాటు చిన్న, మధ్యతరగతి, సూక్ష్మ పరిశ్రమలకు వెన్నుదన్నుగా వంటి చర్యలను పినరయ్ విజయన్ ప్రభుత్వం తీసుకుంది. దీంతో గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక వంటి పెద్ద రాష్ట్రాలను సైతం ప్రక్కకునెట్టి కేరళ మొదటి స్థానంలో నిలిచింది....

భూటాన్ పర్యటనలో ప్రధాని మోడీ

థింపు : రెండు రోజుల భూటాన్ పర్యటన కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మంగళవారం థింపు చేరుకున్నారు. థింపులోని పారో అంతర్జాతీయ విమానాశ్రయంలో మోడికి భూటాన్ ప్రధానమంత్రి షెరింగ్ టోబ్గే స్వాగతం పలికారు. కాగా, ఈ పర్యటనలో భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యాల్ వాంగ్‌చుక్‌తో సమావేశం కానున్నారు. భారత్, భూటాన్ సంయుక్తంగా అభివృద్ధి చేసిన 1020 మెగావాట్ల పునత్సంగ్చు-2 జలవిద్యుత్ ప్రాజెక్టును రాజు వాంగ్‌చుక్‌తో కలిసి ప్రారంభించనున్నారు. అలాగే భూటాన్ మాజీ రాజు 70వ జయంతి వేడుకల్లో పాల్గొంటారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT NARASARAOPET/PALNADU DISTRICT. DISPUTE NO.62/2024

Between:
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Narasaraopet Branch, Rep. by its Manager/Foreman...Disputant
Vs.
Mr.SK.Nagur & Others .... Opponents
2) Gera David S/o G.John, aged 54 years, working as second grade teacher, MPP School (HW), Gundipadu Po, Phirangipuram M, Guntur dt. Residing d.no.45-29-135, 2/3, Vidya Nagar, Guntur.
3) Garlapati Prasad S/o G.Israel, aged 39 years, working asst. (Works), SSE/IOW/Engg/SC railway, Vijayawada. Residing D.No.625/A, Green Park Colony, Bogguline Quarters, Nr Railwaystation, Vijayawada.
4) Pilleli Suresh Babu S/o P.Anjaneyulu, aged 40 years, working as Technician-2, Chief Div.Eng.Coaching. SC Railway, Vijayawada. Residing D.No.20-11-112, Harijanawada, Gollapudi Po & M, Vijayawada.

Please take notice that the above dispute is filed againstOpp.No.2,3,4 of you and others for recovery of Rs.12,66,146/- (Rupees Twelve Lakhs Sixty Six Thousand One Hundred Forty Six Only) and the same is posted on 29-11-2025 for the appearance of you before the hon'ble deputy registrar of chits, narasaraopet at 10-30 AM either in person or through an advocate. If you fail on that day the matter will be heard and decided Ex-Parte basis on the material available.

(By the order of the Deputy Registrar of Chits)
For Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt.Ltd., Manager/Foreman
D.No. 10-11-11.2nd Floor, Palnadu Road, Beside, Govt. Hospital, Narasaraopet-522601. Palnadu (Dt)

Chola చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Enter a better life

కార్పొరేట్ ఆఫీసు చిరునామా: చోల క్రెస్ట్, సి 54 మరియు 55 సూపర్-బి-4 తిరు వి క ఇండస్ట్రీయల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
బ్రాంచ్ ఆఫీసు : 1వ మరియు 2వ అంతస్తు, డో.నెం.44-65/ఎ, టౌన్ వార్డు నెం.2, టి.ఎస్.నెం.1847, ఎస్ఎల్‌వి ఆర్కేడ్, కొల్లా ఫారమ్ సెంటర్, చంద్రమౌళి నగర్ ఎక్స్‌టెన్సన్, గుంటూరు (ఎ.పి)-522007.

నియమం 8 (1) కింద స్వాధీనం నోటీసు

అయితే, క్రింద సంతకం చేసిన వ్యక్తి మెస్సస్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, ఇకపై చట్టం అని పిలువబడే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్స్ 3తో చదవబడిన సెక్షన్ 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, కాలమ్ (డి)లో పేర్కొన్న తేదీలలో దిగువ కాలమ్ (డి)లో సూచించిన బకాయి మొత్తాన్ని వడ్డీతో సహా తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు జారీ చేశారు. రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, క్రింద సంతకం చేసిన వ్యక్తి క్రింద ఉన్న కాలమ్ (ఇ)లో వివరించిన కంపెనీతో తనఖా పెట్టిన ఆస్తులను కాలమ్ (ఎఫ్)లో పేర్కొన్న సంబంధిత తేదీలలో సింబాయ్ స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది, అక్కడ రూపొందించబడిన నిబంధనలలోని నిబంధన 8 తో చదవబడిన చట్టంలోని సెక్షన్ 13(4) కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకోవడంలో. ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు సాధారణంగా ప్రజలు క్రింద ఉన్న కాలమ్ (ఇ)లో పేర్కొన్న ఆస్తులతో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు అటువంటి లావాదేవీలు ఎమ్/ఎస్.చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఛార్జీకి లోబడి ఉంటాయి, కాలమ్ (డి)లో పేర్కొన్న మొత్తానికి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో పాటు. సెక్యూరిటైజేషన్ చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం, రుణగ్రహీతలు అమ్మకానికి నోటిఫికేషన్ ఇచ్చే ముందు అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో సహా మొత్తం బకాయిలను చెల్లించడం ద్వారా సెక్యూర్డ్ ఆస్తిని రీడీమ్ చేసుకోవచ్చు.

క్ర. సం. [A]	రుణగ్రహిత పేరు మరియు చిరునామా [B]	డిమాండ్ నోటీసు తేది [C]	బకాయి మొత్తం [D]	ఆస్తి వివరాలు [E]	స్వాధీనం తీసుకున్న తేది [F]
1)	లోన్ అకౌంట్ నెం : **ML01GUN0000068935** 1. రాకేష్ రోషన్ కొలకలూరి (దరఖాస్తుదారు), టి2, స్వాతి బిల్డింగ్, పండరీపురం, గుంటూరు, టి.ఎస్.నెం.21,20/1, డో.నెం.92,93/సి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006. 2. ఎమ్/ఎస్.మానస పౌల్ట్రీ ఫామ్ (సహ-దరఖాస్తుదారు), డోర్ నెం.7-246, తక్కెళ్లపాడు గ్రామం, పెదకాకాని మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ -522509. 3. రాకేష్ రోషన్ కొలకలూరి (దరఖాస్తుదారుడు), 4. మానస ఓరుగంటి (సహ-దరఖాస్తుదారులు), 5. రాధిక కొలకలూరి (సహ-దరఖాస్తుదారులు), డోర్ నెం.5-72-58, 2/2 లేన్, పండరీపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002.	14-07-2025	రూ.24,83,694/- 14/07/2025 నాటికి దానిపై వడ్డీ	ఆస్తి శ్రీ కోలకలూరి రాకేష్ రోషన్ (దరఖాస్తుదారుడు) కు చెందినది: అంశం 1: డోర్ నెం.5-72-58, ఓల్డ్ వార్డ్-2, బ్లాక్-1, టౌన్ సర్వే నెం.21, 20/1, 93/సి, 92, 28/ఇ వద్ద ఉన్న ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు పార్సిల్ స్వాతి భవనాలు 3వ అంతస్తు, ఫ్లాట్ నెం.టిఎఫ్-2, పండరీపురం, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, గుంటూరు నగరం, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ 522438 విస్తీర్ణం: 382.5 చదరపు గజాలు ఖాళీ స్థలం సరిహద్దులు: ఉత్తరం : అత్తోట జానకమ్మ స్థలం 60-6 అడుగులు, తూర్పు : మల్లాడి రాధాకృష్ణ మూర్తి స్థలం 57-6 అడుగులు, దక్షిణం : 30 అడుగుల వెడల్పు మున్సిపల్ రోడ్డు 59-0 అడుగులు, పశ్చిమం : 23 అడుగులు మున్సిపల్ రోడ్డు 57-7 అడుగులు. అంశం 2: డోర్ నెం.5-72-58, ఓల్డ్ వార్డ్-2, బ్లాక్-1, టౌన్ సర్వే నెం.21, 20/1, 93/సి, 92, 28/ఇ వద్ద ఉన్న ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు పార్సిల్ స్వాతి భవనాలు 3వ అంతస్తు, ఫ్లాట్ నెం.టిఎఫ్-2, పండరీపురం, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, గుంటూరు నగరం, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522438 విస్తీర్ణం: 750 చదరపు అడుగుల విభజించబడని వాటా 35 చదరపు గజాలు విస్తీర్ణంలో 382.5 చదరపు గజాలు సైట్ సరిహద్దులు, సరిహద్దులు: ఉత్తరం : టిఎఫ్ 3 ఫ్లాట్ మరియు జాయింట్ వాల్, తూర్పు : కామన్ కారిడార్, దక్షిణం : మున్సిపల్ రోడ్ హద్దు, పశ్చిమం : మునిసిపల్ రోడ్ హద్దు.	07.11.2025
2)	లోన్ అకౌంట్ నెం : **HE01GUN0000052036** 1. లక్ష్మీ కళ్యాణి కటికల (దరఖాస్తుదారు) 2.రవితేజ కటికల (సహ-దరఖాస్తుదారు): ఇద్దరూ ఇక్కడ ఉన్నారు. ఫ్లాట్ నెం.102, లివెన్ పామ్ గ్రోవ్ అపార్ట్‌మెంట్, సంతోష్ నగర్ 2వ లైన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522002. 3. ఎమ్/ఎస్.శ్రీ లక్ష్మీ గణపతి ఎంటర్‌ప్రైజెస్, (సహ-దరఖాస్తుదారు), 26-33-18,7/1, వద్ద. అగ్రహారం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ 522004.	17-07-2025	రూ.31,02,631 17/07/2025 నాటికి దానిపై వడ్డీ	ఆస్తి శ్రీమతి కటికళ లక్ష్మి కళ్యాణి (దరఖాస్తుదారు) కి చెందినది:-అంశం: 1 : గుంటూరు జిల్లా, నల్లపాడు ఉప జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, గుంటూరు నగరం, వెంకటరమణ కాలనీ, సంతోష్ నగర్, 2వ లేన్, నల్లపాడు గ్రామం, సర్వే డి. నం. 157/ఎ, ప్లాట్ నం. 5, డోర్ నంబర్: 26-45-16/50, పాలం గ్రోవ్ అపార్ట్‌మెంట్, విస్తీర్ణం: 407 చదరపు గజాలు సరిహద్దులు: ఉత్తరం: నూకవరపు సూర్యనారాయణ ఆస్తి 45 అడుగులు, తూర్పు: దుగ్గెంపూడి రుక్మిణమ్మ ఆస్తి 82 అడుగులు, దక్షిణం: 30 అడుగుల వెడల్పు గల రోడ్డు 44.5 అడుగులు, పశ్చిమం: దుగ్గెంపూడి వీరారెడ్డి ఆస్తి 82 అడుగులు. అంశం: 2: గుంటూరు జిల్లా, నల్లపాడు ఉప జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, గుంటూరు నగరం, వెంకటరమణ కాలనీ, సంతోష్ నగర్, 2వ లేన్, నల్లపాడు గ్రామం, సర్వే డి. నం. 157/ఎ, ప్లాట్ నం. 5, డోర్ నంబర్: 26-45-16/50, పామ్ గ్రోవ్ అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నం. 102, గ్రౌండ్ ఫ్లోర్, విస్తీర్ణం 1150 చదరపు అడుగులు, 407 చదరపు గజాలలో 40-7 చదరపు గజాల విభజించబడని వాటా, అన్ని సౌకర్యాలతో సరిహద్దులు: సరిహద్దులు: ఉత్తరం: ఆకాశానికి తెరవమబడింది, తూర్పు: ఆకాశానికి తెరవబడింది, దక్షిణం: కామన్ కారిడార్, లిఫ్ట్ మరియు ఫ్లాట్ నం. 101, పశ్చిమం: ఆకాశానికి తెరవబడింది.	07.11.2025

తేదీ : 12.11.2025, స్థలం : గుంటూరు.
అధీకృత అధికారి, మెస్సర్స్ చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకోవాలి

- వైసిపి ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మొంథా తుపానులో నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకోవాలని వైసిపి ప్రధాన కార్యదర్శి ఎంవిఎస్ నాగిరెడ్డి కోరారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ తప్పిదంతోనే రైతులకు పంటల బీమా పరిహారం రాలేదని అన్నారు. ఇన్సూరెన్స్ చేసుంటే ఎంతోకొంత పరిహారం వచ్చేదని తెలిపారు. వైసిపి హయాంలో ఇన్సూరెన్స్ చేయడం వల్ల రూ.99,734 కోట్ల లబ్ధి కలిగిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో వ్యవసాయరంగం దారుణంగా దెబ్బతిందని తెలిపారు. 20 ఏళ్లలో ఎన్నడూ చూడనంత సంక్షోభం వచ్చిందని, అన్నదాతలకు అంతా నష్టం వాటిల్లుతోందని, అప్పుల్లో కూరుకుపోయారని వివరించారు. ఇన్‌పుట్ సబ్సిడీ నమోదుకు కండీషన్ పెట్టారన్నారు. అది తీసుకుంటే పంటలు సేకరించబోమని చెబుతున్నారని, ఒకటి తీసుకుంటే మరొకటి కట్ చేస్తున్నారని విమర్శించారు.

నేటి ర్యాలీలను విజయవంతం చేయాలి : సజ్జల

ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో జరిగే ర్యాలీలను జయప్రదం చేయాలని వైసిపి రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నాడు పార్టీ నాయకత్వంతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ముఖ్యమంత్రి కొత్త మెడికల్ కళాశాలలు తీసుకురాకపోగా ఉన్నవాటిని అమ్మేస్తున్నారని అన్నారు. దీనికి వ్యతిరేకంగా జరిగే ఆందోళనల్లో అందరూ పాల్గొనాలని, ప్రజా ఉద్యమంగా మార్చాలని డిమాండ్ చేశారు.

అంగన్‌వాడీ సెంటర్లను ప్రభుత్వ పాఠశాలల్లో విలీనం ఆపాలి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అంగన్‌వాడీ సెంటర్లను ప్రీ స్కూల్ పిల్లలతో బలోపేతం చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విలీనం ఆపాలని ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బేబీరాణి, సుబ్బరావమ్మ కోరారు. ఈ మేరకు ఐసిడిఎస్ ప్రిన్సిపల్ సెక్రటరీకి మంగళవారం వినతిపత్రం పంపించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ పిల్లలు తగ్గిపోతున్నారని, దీన్ని కారణంగా చూపి వాటిని విలీనం చేయాలని ప్రభుత్వం చూస్తోందన్నారు. సెంటర్లలో ప్రీ స్కూల్ బలోపేతం చేయాలంటే మూడు నుంచి ఆరేళ్లలోపు పిల్లలను రాష్ట్ర వ్యాప్తంగా సెంటర్లలో నమోదయ్యే విధంగా చూడాలని అక్కడే ఉండే విధంగా ప్రైవేటు కాన్వెంట్లకు కూడా జిఓ ఇవ్వాలని కోరారు. ప్రీ స్కూల్ పిల్లలకు తల్లికి వందనం అమలు చేయాలని, మెనూ క్యాంటిటీని పెంచాలని కోరారు. యూనిఫాం, టై, బెల్ట్, బూట్లు ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం పిల్లలకు బియ్యం 75 గ్రాములు, పప్పు 15 గ్రాములు, ఆయిల్ 5 గ్రాములు ఇస్తున్నారని తెలిపారు. గుడ్లు, పాలు, భోజనం ఉదయం 12 గంటలకే పూర్తవుతుందని వివరించారు. పిల్లలందరూ సాయంత్రం నాలుగు గంటల వరకూ సెంటర్లలోనే ఉంటున్న సందర్భంగా స్నాక్స్, బిస్కెట్లు అందించాలని కోరారు. అంగన్‌వాడీలకు అదనపు పనులు అప్పగించొద్దని డిమాండ్ చేశారు.

లౌడ్ స్పీకర్లు వినియోగిస్తున్నందుకు
మసీదు నిర్వాహకులు, మత పెద్దలపై యుపిలో కేసులు

బల్లియా : లౌడ్ స్పీకర్లు వినియోగించడం, ప్రభుత్వ మార్గదర్శకాలను ఉల్లంఘించడం.. వంటి ఆరోపణలతో ఉత్తరప్రదేశ్‌లోని బల్లియా జిల్లాలో మసీదు నిర్వహకులు, మత పెద్దలపై కేసులు నమోదు చేశారు. మతపరమైన ప్రదేశాల్లో హై డెసిబెల్ లౌడ్ స్పీకర్ల వినియోగానికి వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా మొత్తం 17 ఎఫ్ఐఆర్‌లు నమోదైనట్లు పోలీసులు వెల్లడించారు. గోథులి, శోధన్‌పూర్,జమువా వంటి మసీదుల నిర్వాహకులు, మతపెద్దలుపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు.

సెన్సెక్స్ 336 పాయింట్ల పెరుగుదల

ముంబయి : కొనుగోళ్ల మద్దతుతో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో సానుకూల సంకేతాలకు తోడు ఐటి, ఆటో, మెటల్ షేర్లలో కొనుగోళ్ల మద్దతులో బిఎస్‌ఇ సెన్సెక్స్ 336 పాయింట్లు పెరిగి 83,871కు చేరింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 121 పాయింట్ల లాభంతో 25,695 వద్ద ముగిసింది. సెన్సెక్స్-30లో బిఇఎల్, అదానీ పోర్ట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఎటెర్నల్ షేర్లు అధిక లాభాల్లో ముగియగా.. బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫైనాన్స్ సర్వీసెస్, టిఎంపివి, కొటాక్ మహీంద్రా, పవర్ గ్రిడ్ షేర్లు అధిక నష్టాలను చవి చూసిన వాటిలో ఉన్నాయి.

సిగ్నేచర్ గ్లోబల్ స్టాక్‌కు సిఫార్సు

సిగ్నేచర్ గ్లోబల్ స్టాక్‌పై ఐసిఐసిఐ సెక్యూరిటీస్, యాక్సిస్ క్యాపిటల్, నువమా బ్రోకరేజీ సంస్థలు కొనుగోలుకు సిఫారసు చేశాయి. సిగ్నేచర్ గ్లోబల్ (ఇండియా) లిమిటెడ్‌పై 'బై' రేటింగ్‌ను సిఫార్సు చేశాయి. కంపెనీ స్థిరమైన వ్యాపార వేగం, దీర్ఘకాలిక వృద్ధి సామర్థ్యాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ సిఫార్సు చేస్తున్నట్లు తెలిపాయి. ఇది ప్రస్తుత స్టాక్ ధర నుండి 75 శాతం వరకు వృద్ధికి అవకాశం ఉందని సూచించాయి. సేల్స్ బుకింగ్‌లలో ప్రతీ ఏడాది సగటున 57 శాతం చొప్పున పెరగొచ్చని పేర్కొన్నాయి.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

భారతినగర్ బ్రాంచి-64060
డి.నెం.54-15-9/1, సర్వీస్ రోడ్డు, భారతినగర్ రింగు రోడ్డు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్.

ఈ వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) నిబంధనతో పాటు చదవబడిన సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 కింద స్థిరాస్తుల అమ్మకానికి ఈ-వేలం అమ్మకపు నోటీసు.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **భారతినగర్ బ్రాంచి (64060)** కు తనఖా/ఛార్జ్ చేయబడిన, దిగువ వివరించబడిన స్థిరాస్తులను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్నారు. దిగువ స్థిరాస్తులను ఈ-వేలం అమ్మకం **"ఎక్కడ ఏది ఉన్నదో, అది ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి రావలసిన దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఖర్చులు/ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే ఈ-వేలం అమ్మకం ద్వారా **ది.28-11-2025**న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేదీ: ఈ-వేలం ప్రారంభానికి ముందు వరకు.

ఈ వేలం తేది మరియు సమయం : 28-11-2025, మ॥ 12.00 గం. నుండి సా॥ 05.00 గం. వరకు (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపులతో)

1) ఋణగ్రహీత(లు)/సహ-అప్లికెంట్(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు): 1) శ్రీ సురేష్ గోపి, తండ్రి: రాఘవేంద్రరావు, డోర్ నెం.1-4-186/3, ఆర్.టి.సి వర్క్‌షాప్ రోడ్డు, రేపాకవారి వీధి, విజయవాడ-520012. (లేదా) **2) శ్రీ సురేష్ గోపి,** తండ్రి: రాఘవేంద్రరావు, ఫ్లాట్ నెం. 401, 3వ అంతస్తు, ఆర్.ఎస్. నెం. 83/5, కృపా రెసిడెన్సీ, ప్రసాదంపాడు, విజయవాడ-520009. **3) శ్రీమతి అర్జా చందన,** భర్త: సురేష్ గోపి, డోర్ నెం. 1-4-186/3, ఆర్.టి.సి వర్క్‌షాప్ రోడ్డు, రేపాకవారి వీధి, విజయవాడ-520012. **4) శ్రీమతి అర్జా చందన,** భర్త: సురేష్ గోపి, ఫ్లాట్ నెం.401, 3వ అంతస్తు, ఆర్.ఎస్. నెం. 83/5, కృపా రెసిడెన్సీ, ప్రసాదంపాడు, విజయవాడ-520009. **హామీదారులు: నిల్.**

బకాయి మొత్తం: రూ.39,63,657.87 (అక్షరాలా ముప్పై తొమ్మిది లక్షల అరవై మూడు వేల ఆరు వందల యాభై ఏడు రూపాయల ఎనభై ఏడు పైసలు మాత్రమే) ఒప్పందం చేసుకున్న రేటు ప్రకారం **ది. 29-07-2024** నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

స్థిరాస్తి వివరములు: 1: కృష్ణాజిల్లా సబ్-రిజిస్ట్రార్ ఫైల్, విజయవాడ తూర్పు (గుణదల), ప్రసాదంపాడు గ్రామం మరియు పంచాయతీ, ఆర్.ఎస్.నెం. 83/5, డోర్ నెం.10-4/3 కి సమీపంలో దక్షిణ భాగంలో 1045.63 చ.గ.లలో పెద్ద విస్తీర్ణంలో 484.44 చ.గ.లలో విభజించబడని మరియు పేర్కొనబడని వాటాలో గల 34.60 చ.గ.ల ఇంటి స్థలం, మరియు పెద్ద విస్తీర్ణం 484.44 చ.గ.ల స్థలం శ్రీ గోపి సురేష్ మరియు శ్రీమతి అర్జా చందన గార్ల పేరున కలదు. **హద్దులు: తూర్పు:** 30 అడుగుల వెడల్పు గల రోడ్డు, **దక్షిణం:** కేతేపల్లి సావిత్రి దేవి గారి ఆస్తి, **పడమర:** బోయపాటి శ్రీనివాసరావు మరియు అప్పారావు గారి ఆస్తులు, **ఉత్తరం:** పోతునూరి రాజ్యలక్ష్మి గారి ఆస్తి.
2. ప్రసాదంపాడు పంచాయతీ ఫైల్‌పై ఏ షెడ్యూల్‌లో ఆస్తి, డిఐఎస్.నెం.120/2013, ఆమోదించబడిన ప్లాన్ ప్రకారం నిర్మించబడిన కృపా రెసిడెన్సీ అనే గ్రూప్ హౌస్, మూడవ అంతస్తులో 840.0 చ.అ.ల ప్లింత్ ఏరియా, 90 చ.అ.ల కామన్ ఏరియా, 20 చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియాతో నీరు, డ్రైనేజీ, మార్గాలు మరియు మెట్లు మొదలైన వాటిపై సాధారణ వినియోగాలు గల ఫ్లాట్ నెం.401 లో గల శ్రీ గోపి సురేష్ మరియు శ్రీమతి అర్జా చందన పేరున గల ఫ్లాట్ ఈ దిగువ హద్దులలో: **ఫ్లాట్ హద్దులు: తూర్పు:** కామన్ కారిడార్, **దక్షిణం:** ఖాళీ స్థలం, **పడమర:** ఖాళీ స్థలం, **ఉత్తరం:** ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ నెం.402 మధ్య ఉమ్మడి గోడ.

రిజర్వు ధర (రూ.) : రూ. 30,48,000/-, ధరావత్తు ధర (రూ.) : రూ. 3,04,800/-, బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

2) ఋణగ్రహీత(లు)/సహ-అప్లికెంట్(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు): 1) శ్రీ నల్లా సురేంద్ర నాథ్, డోర్ నెం.26-11-19, హిందీ వీధి, గాంధీనగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520003. (లేదా) **2) శ్రీ నల్లా సురేంద్ర నాథ్,** ఫ్లాట్ నెం. 403, 3వ అంతస్తు, వైష్ణవి ఎన్‌క్లేవ్, బైపాస్ రోడ్డు, గ్యాస్ గోడౌన్ దగ్గర, కంకిపాడు గ్రామం మరియు పంచాయితీ, కంకిపాడు మండలం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-522501.

బకాయి మొత్తం: ది.29.02.2020 నాటికి రూ. 7,80,547.76/- (అక్షరాలా ఏడు లక్షల ఎనభై వేల ఐదు వందల నలభై ఏడు రూపాయల డెబ్బై ఆరు పైసలు మాత్రమే) ఒప్పందం చేసుకున్న రేటు ప్రకారం **ది.01-03-2020** నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా సబ్-రిజిస్ట్రార్ ఫైల్, కంకిపాడు గ్రామం & పంచాయతీ, సబ్ డివిజన్ తరువాత గల ఆర్.ఎస్.నెం.75/1బి & 82/1సి, 4694.8 చ.గ.ల పెద్ద విస్తీర్ణంలో విభజించబడిన మరియు పేర్కొనబడని వాటా గల 46.94 చ.గ.లలో ఇంటి స్థలంకు హద్దులు: **తూర్పు:** బయన వెంకట సాంబశివరావు మరియు ఇతరుల భూమి, **దక్షిణం:** ఎస్. కమల కుమారి గారి భూమి కొంత వరకు మరియు బి.వెంకట సాంబశివరావు మరియు ఇతరుల భూమి, **పడమర:** 200 అడుగుల వెడల్పు బై-పాస్ రోడ్డు, **ఉత్తరం:** ఈ ఆస్తి యొక్క పంట బోదే మరియు ఇతరుల ఆస్తి.
షెడ్యూల్-బి: వైష్ణవి ఎన్‌క్లేవ్, 3వ అంతస్తు, 756 చ.అ.ల ప్లింత్ ఏరియా, 167 చ.అ.ల కామన్ ఏరియా, 100 చ.అ.ల పార్కింగ్ ఏరియా, సాధారణ సౌకర్యాలతో నిర్మించబడిన ఫ్లాట్ నెం.403కు హద్దులు: **తూర్పు:** ఖాళీ స్థలం కొంత వరకు మరియు మెట్లు కొంత వరకు, **దక్షిణం:** ఖాళీ స్థలం, **పడమర:** కారిడార్, **ఉత్తరం:** ఖాళీ స్థలం.

రిజర్వు ధర (రూ.) : రూ. 15,64,000/-, ధరావత్తు ధర (రూ.) : రూ. 1,56,400/-, బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://baanknet.com** మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్: **https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx** నందు చూడగలరు. అధీకృత అధికారి గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం పైన పేర్కొన్న తేదీ నందు బ్రాంచి హెడ్ నెం. 8572889616 (మేనేజర్), మెయిల్ ఐడి: ubin0564061@unionbankofindia.bank లలో సంప్రదించవచ్చు.

తేది: 11-11-2025
ప్రదేశము: విజయవాడ
అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

వలపర్ల బ్రాంచ్, మార్టూరు మండలం, బాపట్ల జిల్లా. ఫోన్: 77803 35618

బంగారు నగల వేలము ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ దిగువ ఖాతాదారులు మా బ్యాంకు నందు బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణము గడువు తీరిననూ చెల్లించలేదు. సదరు వ్యక్తులకు నోటీసులు పంపియున్నాము. సదరు నోటీసులను పంపినప్పటికీ ఖాతరు చేయనందున వారి బకాయిలను రాబట్టుకొనుటకు బ్యాంక్ నిబంధనలు అనుసరించి **తేది.18-11-2025 అనగా మంగళవారం మధ్యాహ్నం గం.3-00 లకు** బ్యాంకు ఆవరణలో బహిరంగంగా వేలం వేయుటకు నిర్ణయించడమైనది. **షరతులు : 1)** నోటీసులు చేరని వారు ఇదే ఆఖరు నోటీసుగా భావించవలెను. **2)** ఎటువంటి కారణములు తెలుపకనే వేలము వేయుటకు, నిలుపుదల చేయుటకు పూర్తిగా / పాక్షికంగా రద్దు చేయుటకు బ్యాంకు వారికి సర్వహక్కులు కలవు. **3)** ఈ ప్రకటన ఖర్చు అప్పుదారే భరించవలెను. **4)** వేలములో పాల్గొనువారు తప్పనిసరిగా **రూ.10,000/-** ధరావత్తు సొమ్ము చెల్లించవలెను. వేలము పాడిన వెంటనే పూర్తిగా సొమ్ము చెల్లించి నగలను స్వాధీనం చేసుకోవలెను. లేనిచో ధరావత్తు సొమ్ము కోల్పోవుదురు.

అకౌంట్ నెం.	అకౌంట్ పేరు	బరువు గ్రా॥లలో
40795964494	షేక్ గౌస్ లాజమ్, తండ్రి : బాబు, వలపర్ల	70.00

తేది: 11-11-2025, ప్రదేశం: వలపర్ల
సం/- బ్రాంచ్ మేనేజర్

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

बैंक ऑफ महाराष्ट्र Bank of Maharashtra ONE FAMILY ONE BANK (A Government of India Undertaking)

జోనల్ ఆఫీస్, విజయవాడ
1వ అంతస్థు, ఇన్ఫినిటీ ప్లాజా, డి.నెం.59ఎ-21-7/3, హై స్కూల్ రోడ్డు, పటమట, విజయవాడ, ఆం.ప్ర.-520007. ఫోన్: 0866-2431225. ఈ-మెయిల్: zmvijayawada@mahabank.co.in

AX76/Vijayawada/SARFAESI/2025-26 **06/10/2025**

(రూల్ 8 (1)) స్వాధీనత ప్రకటన

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, చీఫ్ మేనేజర్, విజయవాడ జోన్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారుడు, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి రూలు 8 తో చదివే సదరు యాక్ట్‌లోని సబ్ సెక్షన్ (12) సెక్షన్ 13 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు & హామీదారులు : 1. శ్రీ పిన్నెబోయిన రామ కృష్ణ (ఋణగ్రహీత/ తనఖాదారు),** 9వ వార్డు, తిరుపతమ్మ దేవాలయం పక్కన, నెమలిపురి గ్రామం, రాజుపాలెం మండలం, పల్నాడు జిల్లా 522413. **2. శ్రీ వర్ల పూర్ణచంద్రరావు (హామీదారు),** డి.నెం.4-46ఎ, మంలాపురైల్ జిల్లా. 522413. **3. శ్రీ మల్లవరపు విక్రమ్ (హామీదారు),** డి.నెం.11-16-21/4బి, రామిరెడ్డి పేట్, నరసరావు పేట్, పల్నాడు జిల్లా-522601. **4. శ్రీ అనమల బసవయ్య (హామీదారు),** ప్లాట్ నెం. 262, 3వ అంతస్తు, వివి నగర్, అల్లాపూర్, బోరబండ, బాలానగర్, కెవి రంగారెడ్డి-500018 వారి ఋణం **మొత్తం రూ.78,31,567/- (అక్షరాల డెబ్బై ఎనిమిది లక్షల ముప్పై ఒక్క వేల ఐదు వందల అరవై ఏడు రూపాయలు మాత్రమే)** ప్లస్ **తేది.18.06.2025** నుండి వర్తించని వడ్డీ అంగీకరించిన వడ్డీ రేటు ప్రకారం భవిష్య వడ్డీ & ఇతర ఖర్చులతో సహా కలిపి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.20.06.2025న డిమాండ్ నోటీసు** జారీ చేయడమైనది. ఈ నోటీసు రిజిష్టర్డు అక్నాలెడ్జ్‌మెంట్ పోస్టు మరియు స్పీడ్ పోస్టు ద్వారా బట్వాడ చేయబడినది.

సదరు నోటీసు రిజిష్టర్డు పోస్టు మరియు స్పీడ్ పోస్టు ద్వారా బట్వాడ చేయబడినది. ఋణగ్రహీత/ తనఖాదారులు/హామీదారులు సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారుడు సదరు రూల్సు నందలి రూలు 8తో చదివే సదరు చట్టములోని సెక్షన్ 13(4) ప్రకారము **తేది.06.10.2025** న దిగువ పేర్కొన్న ఆస్తిని **లాంఛనాత్మకంగా / భౌతికంగా స్వాధీనం** చేసుకోవడమైనది.

ప్రత్యేకించి ఋణగ్రహీత/తనఖాదారులు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, ఈ ఆస్థి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, జరిపినయెడల ఋణం మొత్తం **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర** వారి ఛార్జికి లోబడి వుండునని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

ఋణగ్రహీత'లు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) లోని నిబంధనలు గమనించగలరు.

తనఖా చేయబడిన ఆస్తుల వివరములు

పల్నాడు జిల్లా, పిడుగురాళ్ళ సబ్ జిల్లా, రాజుపాలెం మండలం, నేమాలపురి గ్రామం, డి.నెం.220 & 226 లలోని 290.40 చ.గ.లు విస్తీర్ణంగా ఏర్పడిన భూమి యావత్తునందు రెసిడెన్షియల్ భవనము పిన్నెబోయిన రామకృష్ణగారి యాజమాన్యంలో కలదు. **హద్దులు : ఉత్తరం :** ఆర్ & బి రోడ్డు, **దక్షిణం :** వెన్నా శ్రీనివాస రెడ్డి గారి ఆస్థి, **తూర్పు :** వెన్నా శ్రీనివాస రెడ్డి గారి ఆస్థి, **పడమర :** కమ్మేశెట్టి వెంకటేశ్వర్లు గారి ఆస్థి.

ఇందలి 290.40 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న నివాస / వాణిజ్య భూమి మరియు జతపరచబడిన జాబితా ప్రకారం దానికి జోడించిన అన్ని అతికింపులతో సహా కలదు.

తేది : 06-10-2025 బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర తరపున
ప్రదేశం : విజయవాడ సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, విజయవాడ జోన్.

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

MANAPPURAM HOME FINANCE LTD.

గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
సిఐఎన్ : U65923K12010PIC039179, యూనిట్ నం.301 నుండి 315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియ వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్ల రోడ్, అంధేరి తూర్పు, ముంబై- 400093.

డిమాండ్ నోటీసు

ఏదైతే, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకపై "ఎమ్ఎహెచ్ఓఎఫ్ఐఎన్"గా పిలువబడుతుంది) యొక్క అధీకృత అధికారి IV/470A (పాతది)W/638A (కొత్తది) మణప్పురం హౌస్ వలపడ్ త్రిస్సూర్, కేరళ-680567 మా నమోదిత కార్యాలయం ఉంది మరియు వివిధ ప్రదేశాలలో దీని శాఖా కార్యాలయాలు ఉన్నాయి, కంపెనీల యాక్ట్ 1956 క్రింద నమోదు చేయబడిన కంపెనీ మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 (ఇకపై యాక్ట్ గా సూచించబడుతుంది) యొక్క సెక్షన్ 2 యొక్క సబ్ సెక్షన్ (1) యొక్క క్లాజ్ (ఎమ్) యొక్క సబ్ క్లాజ్ (4) అర్థం ఆర్థిక సంస్థ నం.ఎస్.ఓ.3466 (ఇ)తో చదువుతూ నిర్మాణం మరియు / లేదా నివాస యూనిట్ల కొనుగోలు కోసం అడ్వాన్సింగ్ లోన్‌ల వ్యాపారాన్ని నిర్వహిస్తోంది మరియు దిగువ కాలమ్ నం. 2లో పేర్కొన్న విధంగా రుణగ్రహీత / సహ రుణగ్రహీతలు ఎమ్ఎహెచ్ఓఎఫ్ఐఎన్ నుండి రుణం పొందినట్లు పేర్కొన్న చార్ట్ తేది 18 డిసెంబర్, 2015న గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, ఆర్థిక సేవల విభాగం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, న్యూ ఢిల్లీ ద్వారా జారీ చేయబడింది మరియు ఏదైతే సెక్యూర్డ్ క్రెడిటార్ గా ఉన్న ఎమ్ఎహెచ్ఓఎఫ్ఎన్ సర్ఫేసీ యాక్ట్ క్రింద, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 2తో చదువుతూ సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద అతనికి అందించిన అధికారాలను వినియోగించుకుంటూ నోటీసు తేది నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తంతో పాటు దానిపై తదుపరి వడ్డీతో చెల్లించమని రుణగ్రహీత/సహ రుణగ్రహీతలను పిలుస్తూ డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. అయితే వివిధ కారణాల వల్ల కొందరికి నోటీసులు అందజేయలేదు. దానితో పాటు క్రింద పేర్కొనబడిన రుణగ్రహీతల సమాచారం యొక్క ప్రయోజనాల కొరకు ఈ పబ్లిక్ నోటీసు ద్వారా పేర్కొన్న రుణగ్రహీతలకు తెలియజేయబడుతోంది.

క్ర సం	రుణగ్రహీత/సహ-రుణగ్రహీతల పేరు/ఎల్ఏఎన్/శాఖ	సృష్టించబడిన వడ్డీ విషయంలో సెక్యూర్డ్ అస్సెట్ వివరణ	ఎన్‌పిఎ తేది	నోటీసు పంపిన తేది మరియు బకాయి మొత్తం
1	ఈదే లక్ష్మి దుర్గా, ఈదే నాగ ప్రసాద్/ MHL00310017518/ విజయవాడ	డోర్.నం.3/84, మూల్యాంకనం నం.474, ఆర్ఎస్ నం 287/1, విస్తీర్ణత 96 చ.గజాలు, అంగలూరు గ్రామం, గుడ్లవల్లేరు మండలం, అంగలూరు సెంటర్ దగ్గర, అంగలూరు పంచాయతీ, గుడ్లవల్లేరు, పి.ఒ. అంగలూరు, కృష్ణ, ఆంధ్రప్రదేశ్, పిన్: 521330. తూర్పు-అనగని రాంబాబు సైటు, పడమర-ఈదే లావణ్య సైటు, దక్షిణం-దుగ్గిరాల బ్రహ్మారావు యొక్క మిగితా సైటు, ఉత్తరం-పంచాయతీ బజార్	11-10-2025	14-10-2025 & Rs.405827/-

గమనిక, ఈ నోటీసును ప్రచురించిన 60 రోజులలోపు సంబంధిత రుణగ్రహీత / సహ-రుణగ్రహీతకు వ్యతిరేకంగా ఇక్కడ చూపిన మొత్తం బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా వారిని పిలుస్తూ పైన పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలకు నోటీసు ఇవ్వడమైనది. సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత తదుపరి వడ్డీతో పాటు మొత్తం బకాయి మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైతే, పైన వివరించిన విధంగా చట్టం మరియు ఇక్కడ రూపొందించిన నియమాల క్రింద సూచించబడిన ఇతర పద్ధతులలో నోటీసు సర్వీస్ కొరకు ఆస్తులపై సెక్యూరిటీ ఇంట్రెస్ట్ అమలు చేయడం కోసం ఎమ్ఎహెచ్ఓఎఫ్ఐఎన్ సెక్షన్13(4) ని తీసుకోవలసి ఉంటుంది. సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13(8)లో వివరించిన విధంగా విక్రయం, పబ్లిక్ వేలం లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా బదిలీ చేయడానికి నోటీసును ప్రచురించే తేదీకి ముందు ఏ సమయంలోనైనా ఎమ్ఎహెచ్ఓఎఫ్ఐఎన్ ద్వారా అయ్యే ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు చెల్లించాల్సిన మొత్తం మొత్తాన్ని చెల్లించిన తర్వాత పేర్కొన్న తనఖా రీడీమ్ చేయబడుతుందని మీరు గమనించాలి.
సర్ఫేస్ యాక్ట్ యొక్క సెక్షన్ ఎస్-13 (13) ప్రకారం, మీరు సెక్యూర్డ్ అసెట్స్‌ను ఏ పద్ధతిలోనైనా అమ్మకం, లీజు లేదా మరే ఇతర పద్ధతిలో బదిలీ చేయకుండా మరియు/లేదా వ్యవహరించకుండా నిరోధించబడ్డారని గుర్తుంచుకోగలరు.

ప్రదేశం : కృష్ణ, తేది : 12-11-2025 **సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**



చెన్నయ్‌లో ఎస్‌ఐఆర్‌కు వ్యతిరేకంగా నిర్వహించిన భారీ ర్యాలీకి హాజరైన ప్రజలు

ఎస్‌ఐఆర్‌పై ఆగ్రహజ్వాల

- తమిళనాడులో భారీ ప్రదర్శనలు
- మైనారిటీ ఓట్ల తొలగింపే లక్ష్యమని విమర్శలు

చెన్నై : ఎన్నికల కమిషన్ తమిళనాడులో చేపట్టిన ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్‌ఐఆర్)ను నిరసిస్తూ పాలక డిఎంకె, దాని మిత్రపక్షాలు మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శనలు నిర్వహించాయి. నిజమైన ఓటర్లను ముఖ్యంగా మైనారిటీ కమ్యూనిటీలకు, ఎస్‌సి, ఎస్‌టిలకు చెందిన వారిని తొలగించే ఉద్దేశ్యంతోనే ఎస్‌ఐఆర్ చేపట్టారని ఆ పార్టీలు విమర్శించాయి. అనవసరమైన తొందరపాటుతో ఎన్నికల కమిషన్ ఈ ప్రక్రియను నిర్వహిస్తోందని వారు విమర్శించారు.

ఎస్‌ఐఆర్‌ను నిలువరించడం మనకు అత్యంత ప్రాధాన్యత కలిగిన కర్తవ్యమని ముఖ్యమంత్రి, డిఎంకె అధ్యక్షుడు ఎం.కె.స్టాలిన్ వ్యాఖ్యానించారు. 'ఒకవైపు ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన ఓటు హక్కును లాక్కునే ప్రమాదం పొంచి వున్నందున ఆ ముప్పునకు వ్యతిరేకంగా చట్టబద్ధమైన, కిందిస్థాయి పోరాటం జరుగుతుంది. మరోవైపు, ఇప్పటికే ప్రారంభమైన ఎస్‌ఐఆర్ ప్రక్రియలో అవకతవకలను నివారించేందుకు వార్ రూమ్, హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశాం." అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

మదురైలో జరిగిన నిరసనల్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి షణ్ముగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానిక అన్నాడిఎంకె కౌన్సిలర్ ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశారని చెప్పారు. సిపిఎం నేతల్లో ఒకరు దీని గురించి ప్రస్తావించగా.. బూత్ లెవల్ ఆఫీసర్ (బిఎల్ఓ) నుండి తనకు ఈ ఫారాలు అందాయని చెప్పారన్నారు.

ఆ ఫారాలను ఆయన ఇచ్చినా వాటిని ఎలా పూర్తి చేయాలో ఆయనకే తెలియదని షణ్ముగం చెప్పారు. ఇదంతా బిజెపి రహస్య ప్రణాళిక అని న్యాయ శాఖ మంత్రి ఎస్.రఘుపతి విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి, అన్నాడిఎంకె నేత కె.పళనిసామి ఎస్‌ఐఆర్ ద్వారా సిఎఎను రూపొందించేందుకు బిజెపి ప్రభుత్వానికి సాయపడుతున్నారని విమర్శించారు. దీనివల్ల తమ పార్టీకి కూడా లాభం వుంటుందని వారు భావిస్తున్నారని వ్యాఖ్యానించారు. కేవలం ప్రతిపక్షాలు పాలిస్తున్న రాష్ట్రాల్లోనే ఎస్‌ఐఆర్‌ను ప్రారంభించారని డిఎంకె నేత పొన్ముడి విమర్శించారు.

అక్షరయోధునికి కడసారి వీడ్కోలు

- ప్రభుత్వ లాంఛనాలతో అందెశ్రీ అంత్యక్రియలు
- పాడె మోసిన తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి



అందెశ్రీ పాడె మోస్తున్న తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి


ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ అంత్యక్రియలు మంగళవారం పూర్తయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో పోలీసుల గౌరవ వందనం మధ్య అంతిమసంస్కారాలు నిర్వహించారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కనున్న స్మృతివనంలో నిర్వహించిన అంతిమ సంస్కారాలకు తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డితోపాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. వేలాదిగా తరలివచ్చిన అభిమానులు, సాహితీప్రియులు అక్షర యోధునికి కడసారి వీడ్కోలు పలికారు. అందెశ్రీ పాడెను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పలువురు మోశారు. అందెశ్రీ గుండెపోటుతో సోమవారం మృతిచెందగా, ఆయన అంతిమ యాత్ర మంగళవారం లాలాపేట జయశంకర్ స్టేడియం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్‌కేసర్ మున్సిపాల్టీలోని ఎన్‌ఎస్‌పి నగర్‌లో అందెశ్రీ నూతనంగా నిర్మించుకుంటున్న ఇంటి వరకు సాగింది. అంబేద్కర్ కూడలి వద్ద రాజకీయ నాయకులు సంతాపం తెలిపారు. అక్కడి నుంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఉన్న స్మృతి వనం వరకు అంతిమయాత్ర సాగింది. అందెశ్రీ సతీమణి మల్లుబాయి, కుమార్తెలు వాక్కులమ్మ, వెన్నెల, వేకువ, కుమారుడు దత్తు దహనసంస్కారాలు నిర్వహించారు.

అందె శ్రీ పేరుతో స్మృతి వనం ఏర్పాటు : రేవంత్‌రెడ్డి

ప్రముఖ కవి, రచయిత అందె శ్రీని కోల్పోవడం తెలంగాణకు తీరని నష్టమని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అందె శ్రీ అంత్యక్రియల్లో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడారు. తన గళాన్ని, కలాన్ని తెలంగాణ సమాజానికే అంకితమిచ్చిన అందె శ్రీ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని ప్రకటించారు. అందెశ్రీ పేరుతో స్మృతివనం ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఆయన రచించిన 'జయ జయహే తెలంగాణ' పాట తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి నింపిందని, ఈ పాటను రాష్ట్ర గీతంగా గుర్తించామని తెలిపారు. ఈ పాటను పాఠ్యాంశంలో చేర్చేందుకు మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఆయన పాటల సంకలనం "నిప్పుల వాగు" ఒక భగవద్గీతగా, బైబిల్‌గా, ఖురాన్‌గా తెలంగాణ సమస్యలపై పోరాడే వారికి గైడ్‌గా ఉపయోగపడుతుందని అనానరు. 20 వేల నిప్పుల వాగు పుస్తకాలను ముద్రించి తెలంగాణలోని ప్రతి లైబ్రరీలో అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ఆయన రచనలను పుస్తకరూపంలో తీసుకొచ్చి అన్ని లైబ్రరీల్లో ఉండేలా చర్యలు తీసుకుంటామనీ, అందెశ్రీ పేరు, స్ఫూర్తి శాశ్వతంగా ఉండేలా చూస్తామని తెలిపారు. అందెశ్రీ పాట, మాట గొప్ప స్ఫూర్తినిచ్చిందని, ఎన్నో సందర్భాల్లో ఇద్దరం కలిసి అనేక కీలక అంశాలపై చర్చించామని గుర్తు చేసుకున్నారు. గద్దర్‌తో పాటు అందెశ్రీ తెలంగాణ ఉద్యమానికి ఎంతో బలాన్నిచ్చారని తెలిపారు. అందెశ్రీకి పద్మశ్రీ ఇవ్వాలని గతేడాది కేంద్రానికి లేఖ రాశామన్నారు. ఈ ఏడాది కూడా మరోసారి లేఖ రాస్తామని, అందెశ్రీకి పద్మశ్రీ గౌరవం దక్కేలా కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి సహకరించాలని కోరారు.

డాక్టర్ ఉమర్ ఫోటో రిలీజ్



న్యూఢిల్లీ : ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో చోటుచేసుకున్న కారు పేలుడు ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపుతోంది. ఈ ఘటనలో తొమ్మిది మంది మృతి చెందగా, దాన్ని ఆత్మాహుతి దాడిగా పోలీసులు భావిస్తున్నారు. తాజా దర్యాప్తులో, సూసైడ్ బాంబర్‌గా డాక్టర్ ఉమర్ మహమ్మద్‌ను గుర్తించినట్లు సమాచారం. కారులోనే ఉన్న ఉమర్ ...
తెలుపు రంగు హుందాయ్ ఐ20 (నంబర్ హెచ్ ఆర్ 26 సిఈ 7674) కారు ఉమర్‌దేనని నిర్ధారించారు. ఘటనాస్థలంలో మూడు గంటలపాటు ఆ కారు పార్క్ చేసినట్లు సీసీటీవీ ఫుటేజ్‌లో బయటపడింది. మధ్యాహ్నం 3.19 గంటలకు పార్కింగ్‌లోకి వచ్చిన కారు సాయంత్రం 6.30 వరకు అక్కడే నిలిచి ఉన్నట్లు రికార్డుల ద్వారా తేలింది. ఉమర్ కారులో నుంచి బయటకు రాలేదని సీసీటీవీ వీడియోలు సూచిస్తున్నాయి. అతను బ్లూ అండ్ బ్లాక్ టీషర్ట్ ధరించి డ్రైవర్ సీట్లో కూర్చుని ఉన్నట్లు ఫోటోలు చెబుతున్నాయి. పేలుడు సంభవించిన సమయంలో డెటోనేటర్ కారులో అమర్చినట్లు అనుమానం వ్యక్తమవుతోంది.

వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ తో సంబంధం

దర్యాప్తులో మరో ముఖ్యమైన విషయం బయటపడింది. ఉమర్‌కు జమ్మూ కాశ్మీర్, హర్యానాలో బస్తయిన వైట్ కాలర్ టెరర్ మాడ్యూల్‌తో సంబంధాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ మాడ్యూల్‌లో ఉన్న డాక్టర్ అదీల్ అహ్మద్ రాథర్, డాక్టర్ ముజమ్మిల్ షకీల్‌లను ఇప్పటికే అరెస్టు చేశారు. వారిని అరెస్టు చేసినట్లు సమాచారం తెలుసుకున్న ఉమర్ ఫరీదాబాద్ నుంచి పరారైనట్లు సమాచారం.

దేశవ్యాప్తంగా బిసిఎఎస్ హైఅలర్ట్

న్యూఢిల్లీ : ఢిల్లీలోని కారు పేలుడు ఘటన తర్వాత పౌర విమానయాన భద్రతా సంస్థ (బిసిఎఎస్) హైఅలర్ట్ ను ప్రకటించింది. దేశంలోని అన్ని విమానాశ్రయాలకు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసింది. ఎయిర్‌పోర్టులు, పైలట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించింది. ప్రయాణికులు, వారి సామాను, అలాగే విమానాలపై మరింత కఠినమైన తనిఖీలు నిర్వహించాలని సూచించింది. భద్రతా సిబ్బందిని పెంచి, అదనపు సెక్యూరిటీ ఏర్పాట్లు చేయాలని బీసీఏఎస్ ఆదేశించింది.

బీహార్‌లో ముగిసిన పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

జోస్యం చెప్పాయి. ఆ కూటమికి సగటున 133 నుంచి 150 స్థానాలు వరకు వస్తాయని పేర్కొన్నాయి. అలాగే ఆర్‌జెడి, కాంగ్రెస్, వామపక్షాలతో కూడిన వేదిక 'మహాగట్బంధన్'కు 80 నుంచి 105 స్థానాలకు వరకు వచ్చే వీలుందని పేర్కొన్నాయి. కాగా ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ నేతృత్వంలోని జన్ సురాజ్ పార్టీ 10 శాతం ఓట్లు సాధించే అవకాశముందని, కానీ 5 స్థానాల లోపే ఆ పార్టీ పరిమితం కానున్నట్లు వెల్లడించాయి. జర్నో మిర్రర్ అనే సంస్థ మాత్రం మహాఘట్ బంధన్‌కు అత్యధిక స్థానాలు వస్తాయని అంచనా వేసింది. అధికారికంగా ఓట్ల లెక్కింపు, ఫలితాలు ఈ నెల 14న వెల్లడిస్తారు.

ప్రశాంతంగా ఉప ఎన్నికలు

తెలంగాణలోని జూబ్లీహిల్స్ సహా దేశవ్యాప్తంగా 8 అసెంబ్లీ స్థానాల్లో మంగళవారం ఉప ఎన్నికలు జరిగాయి. జమ్మూకాశ్మీర్‌లోని బుద్గాం, నగ్రోత స్థానాలు, రాజస్థాన్‌లోని అంత, జార్ఖండ్‌లోని ఘత్శిల, తెలంగాణలోని జూబ్లీహిల్స్, పంజాబ్‌లోని తర్న తరన్, మిజోరంలోని డంప, ఒడిషాలోని నౌపడ స్థానాల్లో ప్రశాంత ఉప ఎన్నికలు జరిగాయి.

ఇసికి సుప్రీం నోటీసులు

న్యూఢిల్లీ : కేంద్ర ఎన్నికల కమిషన్ నిర్వహిస్తున్న ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర పరిశీలన (ఎస్‌ఐఆర్)ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు మంగళవారం విచారించింది. ఈ పిటిషన్లపై స్పందించాలని ఇసికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 26కి వాయిదా వేసింది. అక్టోబర్ 28 నుంచి 12 రాష్ట్రాల్లో రెండో దశ ఎస్‌ఐఆర్‌ను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. దీన్ని వ్యతిరేకిస్తూ డిఎంకె, అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఎడిఆర్) వంటి రాజకీయ పార్టీలు, ఎన్‌జిఓలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. దేశంలో గతంలో కూడా ఎస్‌ఐఆర్ ప్రక్రియ జరిగింది కదా.. అని జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం విచారణలో పిటిషనర్లను ప్రశ్నించింది. దీనికి పిటిషనర్ల తరుపున న్యాయ వాదులు స్పందిస్తూ 'గతంలో ఎస్‌ఐఆర్‌ను నిర్వహించినా.. అప్పుడు ఇది జాగ్రత్తగా, సుదీర్ఘంగా జరిగిందని, దాదాపు మూడు సంవత్సరాలు పట్టింది' అని చెప్పారు. 'కానీ, ఎన్నికల సంఘం ఇప్పుడు దీన్ని కేవలం ఒక్క నెలలోనే పూర్తి చేయాలనుకుటుంది. లక్షలాది మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించనున్నారు' అని సమాధానం ఇచ్చారు.

సురేందర్ కోలీ నిర్దోషి

- నిఠారీ వరుస హత్యల కేసులో సుప్రీంకోర్టు సంచలన తీర్పు

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2005-06 నిఠారీ వరుస హత్యల కేసులో సుప్రీం కోర్టు మంగళవారం కీలక తీర్పు వెలువరించింది. ఈ ఘటనకు సంబంధించిన పలు కేసుల్లో దోషిగా తేలి మరణశిక్ష ఎదుర్కొంటున్న సురేందర్ కోలీని నిర్దోషిగా తేల్చింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్‌లతో కూడిన ధర్మాసనం సురేందర్ కోలీని తక్షణమే విడుదల చేయాల్సిందిగా అధికారులను ఆదేశించింది.

నిఠారీ హత్యల్లో ఒకటైన 15 ఏళ్ల బాలిక హత్య కేసులో సురేందర్ కోలీ ప్రస్తుతం జీవిత ఖైదు అనుభవిస్తున్నాడు. ఈ కేసుపై తాజాగా విచారణ జరిపిన సుప్రీంకోర్టు కేవలం ఒక కత్తి ఆధారంగా అతడిని నిందితుడిగా భావించలేమని పేర్కొంది. ఇప్పటికే 12 కేసుల్లో అతడు నిర్దోషిగా తేలినందువల్ల సురేందర్ కోలీని విడుదల చేయాలని ఆదేశించింది. 2006లో నొయిడాలోని నిఠారీ వద్ద మోనిందర్‌సింగ్ పంధేర్ ఇంటి వెనుక మురుగుకాల్వలో 16 మంది చిన్నారుల అస్థికలు బయటపడటం దేశవ్యాప్తంగా కలకలం సృష్టించింది. ఈ కేసుల్లో దర్యాప్తు చేపట్టిన సిబిఐ పంధేర్‌తోపాటు అతడి ఇంట్లో సహాయకుడైన కోలీని అరెస్టు చేసింది. ఈ వ్యవహారంలో మొత్తం 19 కేసులను 2007లో నమోదు చేసింది. వాటిలో మూడింటిని మూసివేసింది. మిగతా 16 కేసులకుగాను పన్నెండింటిలో కోలీని నిర్దోషిగా 2023 అక్టోబరు 16న అలహాబాద్ హైకోర్టు తేల్చింది. అప్పటికి పంధేర్‌పై మూడు కేసులు మిగిలి ఉండగా.. వాటిలోనూ అతణ్నీ నిర్దోషిగా నిర్ధారించింది.

హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో సిబిఐ, మృతుల తరపు బంధువులు పిటిషన్లు వేశారు. వాటన్నింటినీ సుప్రీంకోర్టు ఈ ఏడాది జులైలో కొట్టివేసింది. అయితే- నిఠారీ హత్యల్లో ఒకటైన 15 ఏళ్ల బాలికకు సంబంధించిన హత్య కేసులో నిర్దోషిగా తేలకపోవడంతో ఇప్పటి వరకూ కోలీ జైల్లోనే ఉన్నాడు.

బ్రిటన్‌లో అత్యధిక స్థాయికి నిరుద్యోగ రేటు

లండన్ : బ్రిటన్‌లో అత్యధిక స్థాయికి నిరుద్యోగ రేటు పెరిగిందని ఆఫీస్ ఫర్ నేషనల్ స్టాటిస్టిక్స్ (ఒఎన్ఎస్) సంస్థ ప్రకటించింది. బడ్జెట్‌కు ముందు ఒఎన్ఎస్ అధికారిక గణాంకాలను ప్రకటించింది. దీని ప్రకారం గత నెలలో నిరుద్యోగ రేటు 4.8 శాతంగా నమోదుకాగా నవంబర్‌లో 5 శాతానికి చేరుకుందని, ఆర్థిక వేత్తల అంచనాలకు మించి నమోదు అయిందని ఆసంస్థ తెలిపింది. దీంతో అనేక మంది ఉపాధి కోల్పోయారని, వేతనాలు పడిపోయాయని ఆ సంస్థ డైరెక్టర్ లిజ్ మెక్‌కీన్ తెలిపారు. ఈ గణాంకాలు బలహీనమైన కార్మిక మార్కెట్‌లను సూచిస్తుందని, ప్రైవేటు రంగంలో వేతన వృద్ధి రేటు గణనీయంగా తగ్గిందని కూడా తెలిపారు. అమెరికా టారీఫ్‌ల ప్రభావంతో వాణిజ్యం బాగా తగ్గిందని వెల్లడించింది. అయితే డిసింబర్ 18న జరిగే బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ ద్రవ్య విధాన కమిటీ సమావేశంలో వడ్డీ రేట్లు తగ్గింపు ఉంటుందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

పర్యావరణ పరిరక్షణకు దిక్సూచి చైనా

- కర్బన ఉద్గారాల నియంత్రణలో మేటి
- అంతర్జాతీయ మీడియా ప్రశంసలు



చైనాలో సముద్ర జలాల ఉపరితలంపై నెలకొల్పిన సౌర విద్యుత్ కేంద్రం

బెలెమ్ (బ్రెజిల్) : అమెరికా లేకుండానే కాప్ 30 వాతావరణ సదస్సు కొనసాగుతోంది. కాగా, ఇప్పుడు చాలా మంది కళ్లు చైనా వైపు మళ్ళాయి. చైనాలో పునర్వినియోగ ఇంధన రంగం వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఈ నేపథ్యంలో చైనా సాధించిన పురోగతి పట్ల అంతర్జాతీయ మీడియా ప్రశంసలు కురిపించింది. చైనాలో గత 18 మాసాలుగా కర్బన ఉద్గారాలు బాగా క్షీణించాయని గార్డియన్‌లో వచ్చిన ఒక వ్యాసం పేర్కొంది. చైనా నుండి వచ్చిన హరిత సాంకేతిక పరిజ్ఞానం అంతర్జాతీయ వాతావరణ రాజకీయాలను బాగా ప్రభావితం చేస్తోందని న్యూయార్క్ టైమ్స్ వ్యాఖ్యానించింది. ఈ పురోగతి గ్లోబల్ వార్మింగ్‌ను అణచివేయడానికి సరిపోతుందా అని లాస్ ఏంజెల్స్ టైమ్స్ విస్మయం వ్యక్తం చేసింది. మరోవైపు 'ప్రపంచ ఫ్యాక్టరీ ఫ్లోర్'ను ఇది డీ కార్బొనైజ్ చేయగలుగుతుందా లేదా అని ఫైనాన్షియల్ టైమ్స్ చర్చిస్తోంది. ఇక చైనా పర్యావరణ దిక్సూచిగా ఆవిర్భవిస్తోందని, అంతర్జాతీయ వాతావరణ మార్పులకు సంబంధించి నాయకత్వ పాత్రను పోషించే స్థాయికి చైనా ఎదిగిందని ఆ దేశ సిజిటిఎన్ పత్రిక వ్యాఖ్యానించింది.

గత 18మాసాలుగా చైనాలో కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలు పూర్తిగా క్షీణించడమో లేదా బాగా తగ్గుతూ రావడమో జరిగిందని విశ్లేషణలో వెల్లడైంది. సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్ ఎయిర్ (సిఆర్ఇఎ) ఈ విశ్లేషణ చేపట్టింది. సైన్స్ అండ్ క్లైమేట్ పాలసీ వెబ్‌సైట్ కార్బన్ బ్రీఫ్ కోసం ఈ విశ్లేషణ నిర్వహించారు. దాదాపు ఏడాది కాలంగా చైనాలో కర్బన ఉద్గారాల్లో మార్పు లేదు. దీన్ని బట్టి చూస్తుంటే ప్రపంచంలోనే అతిపెద్ద కాలుష్య కారక శక్తిగా వున్న చైనా షెడ్యూల్ కన్నా ముందుగానే తన కర్బన ఉద్గారాల లక్ష్యాన్ని చేరుకోగలుగుతుందనే ఆశకు ఆధారాలు కనిపిస్తున్నాయి.

చైనాలో సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి అత్యంత వేగంగా పెరిగింది. ఈ ఏడాది మూడో త్రైమాసికంలో వరుసగా 46, 11శాతం పెరిగాయి. దీనివల్లే విద్యుత్ డిమాండ్ పెరుగుతున్నప్పటికీ ఇంధన రంగంలో కర్బన ఉద్గారాల పరిస్థితి తగ్గింది. ఈ ఏడాది తొలి 9 మాసాల కాలంలో అదనంగా 240 గిగా వాట్‌ల సౌర విద్యుత్ సామర్థ్యం పెరిగింది. 61గిగావాట్‌ల మేరకు పవన విద్యుత్ సామర్థ్యం పెరిగింది. గతేడాది మిగిలిన ప్రపంచ దేశాలన్నీ కలిపిన దానికన్నా ఎక్కువగా 333 గిగావాట్‌ల సౌర విద్యుత్ సామర్థ్యాన్ని చైనా ఏర్పాటు చేసింది.

2005తో పోలిస్తే 2030 నాటికి కర్బన ఉధృతిని 65 శాతం మేరా తగ్గించాలన్న లక్ష్యాన్ని సాధించాలంటే మరింత ఎక్కువగా కాలుష్యాన్ని తగ్గించుకోవాల్సిన అవసరం వుంది. ప్రస్తుతం చైనాలో అందరి కళ్లు 15వ పంచవర్ష ప్రణాళికపైనే వున్నాయి.

2026-2030 కాలానికి ప్రభుత్వ ప్రాధాన్యతలు, విధానాలపై ఈ ప్రణాళిక దృష్టి కేంద్రీకరిస్తుంది. వచ్చే ఏడాదికి గాని ఈ ప్రణాళిక పూర్తి సారాంశం ప్రచురితం కాదు. అయితే తక్కువ కాలుష్యం క లిగించే ఇంధన వ్యవస్థలపైనే ఈ ప్రణాళికలో ప్రధానంగా దృష్టి కేంద్రీకరించారని అధికార వర్గాలు చెబుతున్నాయి.

రాజకీయ రంగంలో అతి మితవాదం అదృశ్యం

- వెనిజులా అధ్యక్షుడు మదురో వ్యాఖ్యలు



కారకస్ : దేశ రాజకీయ రంగం నుండి అతి మితవాదం పూర్తిగా అదృశ్యమైందని వెనిజులా అధ్యక్షుడు నికొలస్ మదురో వ్యాఖ్యానించారు. ఇకపై దేశంలో అతి మితవాదం చురుకైన రాజకీయ శక్తిగా వుండబోదని చెప్పారు. సామ్రాజ్యవాదం నుండి ఎదురయ్యే ముప్పులు, బెదిరింపులను ఎదుర్కొనడమే మితవాదులకు మిగిలిన పని అని ఆయన వ్యాఖ్యానించారు. సమగ్ర బొలివారియన్ బేస్ కమిటీలు (సిబిబిఐ) ఏర్పాటు సమావేశం సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. యునైటెడ్ సోషలిస్టు పార్టీ ఆఫ్ వెనిజులా (పిఎస్‌యువి) సభ్యులు ఈ సమావేశానికి హాజరయ్యారు. వెనిజులా ప్రజలు ఎల్లప్పుడూ శాంతినే కోరుకుంటారని ఆయన పునరుద్ఘాటించారు. ఈ భావనను వీధుల్లోకి, సోషల్ మీడియాలోకి, దేశ, అంతర్జాతీయ వేదికలపైకి తీసుకెళ్ళాల్సిందిగా ఆయన ప్రజలను కోరారు. అప్పుడే ప్రతిపక్షాల అసలు ఉద్దేశ్యాలు బహిర్గతమవుతాయన్నారు. "మనం నిజాయితీగా మాట్లాడుకుందాం. ఆ అతి మితవాద శక్తులకు మిగిలిందేమిటి? బాంబు దాడులు జరపాలంటూ కేకలు, అమాయకులైన ప్రజలను హతమార్చాలంటూ నినాదాలు ఇవేగా వారికి మిగిలింది? అని మదురో ప్రశ్నించారు. ఇటువంటి అతి మితవాద శక్తులకు అంతర్గతంగా ఎలాంటి రాజకీయ శక్తి లేదన్నారు. అలాగే వారికి సామాజిక లేదా నైతిక బలం కూడా లేదన్నారు. వారికి నాయకత్వం కూడా లేదన్నారు. ఇటువంటి బూటకపు, క్రిమినల్ ఫాసిజం మళ్లీ తలెత్తకుండా మనం చర్యలు తీసుకోవాలని మదురో పిలుపిచ్చారు.

కాప్ 30 సదస్సులో ఆదివాసీలకు ప్రాధాన్యత!

- బ్రెజిల్ తరపున పాల్గొంటున్న 3 వేల మంది ఆదివాసీలు



బెలెమ్ : ఆదివాసీల ప్రాతినిధ్యాన్ని బలోపేతం చేసేందుకు బ్రెజిల్ అనేక చొరవలు, కార్యక్రమాలను చేపట్టింది. ఈ నేపథ్యంలో దాదాపు 3వేలమంది ఆదివాసీలు ఇక్కడ బెలెమ్‌లో 12 రోజుల పాటు జరగనున్న వాతావరణ సదస్సుకు హాజరవుతారని భావిస్తున్నారు. పర్యావరణాన్ని కాపాడేందుకు, గ్లోబల్ వార్మింగ్‌ను ఎదుర్కొనేందుకు ఆదివాసీ కమ్యూనిటీలు, వారి ప్రాంతాల సరిహద్దులను గుర్తించడం చాలా కీలకమని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. అమెజాన్ అటవీ ప్రాంత నగరమైన బెలెమ్‌లో తొలిసారిగా కాప్ సదస్సుకు ఆతిథ్యం ఇవ్వడం వల్ల ఆదివాసీల పాత్రను ప్రముఖంగా తెలియచెప్పడానికి ఇదొక విశిష్టమైన అవకాశంగా వుంది. కాప్ 30లో స్థానికుల వాణి మరింత బిగ్గరగా వినిపించడానికి బ్రెజిల్ ప్రభుత్వం పలు చొరవలు తీసుకుంది. మొత్తంగా 3వేల మంది ఆదివాసీలు పాల్గొంటుండగా దాదాపు వెయ్యిమంది బ్లూ జోన్ కింద ప్రతినిధి బృందాల మధ్య జరిగే అధికార చర్చల్లో ప్రత్యక్షంగా పాల్గొననున్నారు. మిగిలిన 2వేల మంది గ్రీన్ జోన్ కింద పౌర సమాజ సంస్థలు, యువజన గ్రూపులు, కార్యకర్తలు, ప్రజలకు కేటాయించిన కార్యక్రమాల్లో పాల్గొంటారు.

బ్రెజిల్ ఆదివాసీ ప్రజల వ్యవహారాలు చూసే మంత్రి సోనియా గుజ్జారా యూరోన్యూస్‌తో మాట్లాడుతూ, నిర్ణయాక క్రమంలో, అంతర్జాతీయ వేదికలపై ఆదివాసీలను కూడా పాల్గొనేలా చేయాలన్నది తమ ప్రయత్నమన్నారు. వాతావరణ సంక్షోభాన్ని తగ్గించడానికి పరిష్కార మార్గాలను మనం అన్వేషిస్తున్నాం. ఈ ఆదివాసీలు, వారు నివసించే భూభాగాల్లో వారు జీవ వైవిధ్యాన్ని బాగా పరిరక్షిస్తున్నారని, అడవులను సంరక్షిస్తున్నారని రుజువైంది కనుక వారికి కూడా ఇందులో పాత్ర వుండాలని కోరుకుంటున్నామన్నారు.

రాష్ట్రానికి 3 జాతీయ వాటర్ అవార్డులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌కు 3 జాతీయ వాటర్ అవార్డులొచ్చాయి. మంగళవారం నాడిక్కడ కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్ ఆరో జాతీయ వాటర్ అవార్డులు-2024 జాబితాను విడుదల చేశారు. మొత్తం 10 విభాగాల్లో 46 అవార్డులను ప్రకటించారు. రాష్ట్రానికి ఉత్తమ గ్రామ పంచాయతీ విభాగంలో అన్నమయ్య జిల్లా దుబ్బిగానిపల్లికి మొదటి బహుమతి, ప్రకాశం జిల్లా మురుగుమ్మికి రెండో బహుమతి వచ్చింది. సౌత్ జోన్‌లో నీటి రంగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పొదిలి రాజశేఖరరాజుకు మొదటి బహుమతి వచ్చింది.

2 జెఎస్‌జెబి అవార్డులు

రాష్ట్రానికి రెండు జల్ సంచయ్ జన్ భగీదారి (జెఎస్‌జెబి) అవార్డులు వరించాయి. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ఇచ్చే ఈ అవార్డులను ఈ నెల 18న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అందజేయనున్నారు. 5,502 పనులు పూర్తి చేసిన నెల్లూరు జిల్లాకు అవార్డు వరించింది. మున్సిపల్ కార్పొరేషన్ విభాగంలో రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ 13,298 పనులను పూర్తి చేసింది. అందుకు నాలుగో ర్యాంకు వరించింది. దీనికి గానూ రూ.2 కోట్ల నగదు బహుమతి అందజేయనున్నారు.

కార్మికుల సంక్షేమంపై చర్చించండి

(మొదటి పేజీ తరువాయి)

కార్పొరేట్ల కోసమే సదస్సులు నిర్వహించేలా ప్రభుత్వం వ్యవహరించకూడదని, రాష్ట్రం, ప్రజల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకోవాలని అన్నారు.

బాంబ్ బ్లాస్ట్ కారకులకు కఠినంగా శిక్షించాలి

ఢిల్లీలో ఎర్రకోట సమీపంలో బాంబ్ బ్లాస్ట్ ఘటనలో మృతులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని చెప్పారు. ఈఘాతుకానికి కారకులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని కోరారు. బాధితులను ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందన్నారు.. ఉగ్రవాదాన్ని నిర్మూలించడంలో ఇంటిలిజెన్స్, రాజకీయ వైఫల్యం ఉందని తెలిపారు. పుల్వామా, పెహల్గాంతోపాటు అనేకచోట్ల ఉగ్రదాడులు జరిగాయని వీటిని గుర్తించడంలోనూ ప్రజల ప్రాణాలు కాపాడటంతోనూ కేంద్రం పూర్తిగా నిర్లక్ష్యంగా ఉందని అన్నారు. పెహల్గాం ఉగ్రవాదులను ఇప్పటి వరకూ పట్టుకోలేదని పేర్కొన్నారు. సర్జికల్ స్ట్రైక్స్ చేశామని, ఉగ్రవాదాన్ని అంతమొందించామని బిజెపి ప్రచారం చేసుకుంటోంది మినహా వాస్తవంగా అణచివేయలేదని పేర్కొన్నారు.

ఉగ్రదాడులు జరుగుతాయనే సమాచారంతో తనిఖీలు చేస్తున్న కేంద్రం ముందుగానే వాటిని ఎందుకు గుర్తించలేదని ప్రశ్నించారు. ఇలాంటి సమయాల్లో మతాన్ని టార్గెట్ చేసుకుని ప్రచారం చేయడం వల్ల వైషమ్యాలు పెరుగుతున్నాయి మినహా ఉగ్రవాదం తగ్గదని చెప్పారు.. ఇప్పటికైనా కేంద్రం స్పందించి అఖిలపక్షం ఏర్పాటు చేసి ఉగ్రవాద నివారణకు అవసరమైన సలహాలు సూచనలు తీసుకుని వాటిని అమలు చేయాలని కోరారు.

నష్టపోయిన రైతులకు పరిహారం ఎగ్గొట్టేలా చర్యలు : కె. ప్రభాకర రెడ్డి

మొంథా తుఫానులో నష్టపోయిన రైతులకు పరిహారం ఎగ్గొట్టేలా ప్రభుత్వ చర్యలు ఉన్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకరరెడ్డి అన్నారు. పెద్దఎత్తున నష్టం వాటిల్లిందని తొలుత చెప్పిన ప్రభుత్వం ఎన్యుమరేషన్లో తగ్గించుకుంటూ వస్తోందని అన్నారు. వరి, అరటి, మొక్కజన్న, పసుపు వంటి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ఎన్యుమరేషన్ సమయంలో రైతుల సంఖ్యను తగ్గిస్తున్నారని తెలిపారు. గతంలో ఉచిత పంటల బీమా వల్ల రైతులకు ఉపయోగం కలిగందని, ప్రస్తుతం అది లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. అలాగే సిసిఐ అనుసరిస్తున్న విధానం వల్ల పత్తిరైతులకు అన్యాయం జరుగుతోందని, నిబంధనలు మార్చాలని డిమాండు చేశారు. మొక్కజన్న రైతులను ఆదుకోవాలని కోరారు. పంటలు దెబ్బతిన్న రైతులు, కౌలు రైతులు అందరినీ ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఎస్‌ఐఆర్ లేదన్నారు అమలు చేస్తున్నారు : వై. వెంకటేశ్వరరావు

ఇటీవల రాజకీయ పార్టీల సమావేశం నిర్వహించిన సమయంలో ఎస్‌ఐఆర్ లేదని స్పష్టంగా చెప్పారని, కేంద్రం ఇచ్చిన లిస్టులోనూ రాష్ట్రం పేరు లేదని అన్నారు. అయినా ఇప్పుడు అమలు చేస్తున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు అన్నారు. ఎస్‌ఐఆర్ ఆలోచనను విరమించుకోవాలని తెలిపారు. దీనిపై ఇప్పటికే రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి విజ్ఞాపనపత్రం ఇచ్చామని పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతోందని తెలిపారు. బెల్టుషాపులు ఎత్తేస్తామని చెప్పారని, ఆచరణలో ఎద్దఎత్తున వ్యాపారాలు జరుగుతున్నాయన్నారు. వీటిపై మహిళల్లో ఆగ్రహం వ్యక్తమవుతోందని అన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నామని, వాటిపై జరిగే ఆందోళనలకు సిపిఎం సంపూర్ణ మద్దతు ఇస్తుందని ప్రకటించారు.





మీ కోసం

తరిగిన ఉల్లిపాయ ముక్కల్లో కొంచెం టూత్‌పేస్ట్ వేసి నీళ్లు పోసి బాగా గిలక్కొట్టాలి. 15 నిమిషాల తరువాత ఈ ద్రావణాన్ని వడబోసి గ్యాస్‌స్టౌ, స్టీలు పంపులు తోమితే బాగా శుభ్రపడతాయి.

జీవన సౌరభం

నిర్లక్ష్యం చేయడం వల్ల కోల్పోయిన అవకాశం జీవితకాలం వేచి ఉన్నా దక్కకపోవచ్చు.

టామి, టాని




రెండు చిన్న కుక్క పిల్లలు తల్లి నుంచి వేరుపడ్డాయి. పాపం ఎక్కడెక్కడో తిరుగుతున్నాయి. అవి వీధులలో తిరుగుతుంటే పెద్ద కుక్కలు వెంట పడి రక్కేవి. పాపం అవి కుయ్ కుయ్ అంటూ పరుగెత్తుకుని వెళ్ళేవి. ఒకరోజు అలా పరుగెత్తుకుంటూ ఓ పాఠశాల గోడ కింద భయంతో నక్కి ఉన్నాయి. అప్పుడే పాఠశాల వదిలారు. పిల్లలు బిలబిలమంటూ బైటకు వచ్చారు. వాళ్లలో రాము ఆ కుక్క పిల్లలను చూశాడు. ఒకటి నల్లది, మరొకటి తెల్లది. 'చిన్ని పిల్లలు భలే ముద్దొస్తున్నాయి' అనుకుని వాటిని పట్టుకుని ఇంటికి వెళ్ళాడు. వెళ్ళగానే ఒక పాత్రలో వాటికి పాలు పోశాడు. బాగా ఆకలిగా ఉన్నాయేమో.. ఆవురావురమని తాగేశాయి. కుక్కపిల్లలు రెండూ తోక ఊపుకుంటూ రాము వెంటే తిరిగేవి. రాము కూడా వాటిని దువ్వుతూ తన దగ్గరే పడుకోబెట్టుకునేవాడు.

కుక్క పిల్లలతో కొడుకు ఉండటం చూసి, రాము తల్లిదండ్రులు చాలా సంతోషించారు. 'రాము నీ కుక్క పిల్లలు బాగున్నాయి. వాటికి ఏ పేర్లు పెట్టావు' అని ఒక రోజు తండ్రి అడిగాడు. రాము ఆలోచించి, 'నల్ల దానికి టామి, తెల్ల దానికి టాని' అని టక్కున చెప్పాడు. 'భలే భలే పేర్లు బాగున్నాయి. మూగ జీవాల పట్ల నీకున్న ప్రేమ కూడా బాగుంది. వాటిని బాగా చూసుకో, అలాగే చక్కగా చదువుకో' అని తండ్రి ఆప్యాయంగా రాముని దగ్గరకి తీసుకున్నాడు.

- కనుమ ఎల్లారెడ్డి, తాడిపత్రి, 93915 23027.

బంతి



బంతి బంతి బంతి
చెండు చెండు చెండు
భూమి వలె గుండ్రంగుండు
ఆటల్లో బంతి ఆట బాగుండు!

బంతి అంటే వింత కాదు
బంతి ఆట కథ కొంత కాదు
బాల్యం ఆటల సోపతి బంతి
భారతంలో నూతిలో పడ్డ బంతి!

బాలచంద్రుని బొంగరం ఆట
తిట్లు తినిపించే అన్నమ్మ నోట
వీధిలో క్రికెట్ ఆట
వచ్చి పోయే వారితో తంట!

ఆటల్లో వుంటాయి
గెలుపోటముల్
అవి జయాపజెయాల
నైపుణ్యముల్
క్రికెట్, పుట్బాల్, వాలీబాల్,
షటిల్
బంతి ఆటలో బంతికే తన్నుల్!

ఆటలో బంతి ఒకటే
వ్యక్తిత్వ వికాస సిద్ధాంతమొకటే
ఆటలో అటో పక్షం ఇటో పక్షం
గెలుపే వారి లక్ష్యం!

- పట్లొళ్ళ బక్కారెడ్డి, 97053 15250.

నేను గీసిన బొమ్మ





కె.కోవల దర్శిని,
10వ తరగతి,
అరవింద హైస్కూల్
సీబీఎస్ఈ,
కుంచనపల్లి,
గుంటూరు.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

అవగాహన, వ్యాక్సినేషన్‌తో నిమోనియా నివారణ

ప్రపంచవ్యాప్తంగా ఏటా 10 కోట్ల మంది కొత్తగా నిమోనియా బారిన పడుతున్నారు. 2030 నాటికి ఈ వ్యాధి మరణాలే లేకుండా చేయాలనే లక్ష్యంతో 2009, నవంబర్ 12న గ్లోబల్ కోయలిషన్ ప్రపంచ నిమోనియా దినోత్సవాన్ని ప్రారంభించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌ఒ) పిలుపు మేరకు చైల్డ్ నిమోనియాకు వ్యతిరేకంగా, ఈ వ్యాధిని నియంత్రించే దిశగా, అధిక మరణాల రేటును తగ్గించటం, ప్రజానీకానికి అవగాహన కల్పించటమే లక్ష్యంగా ఏటేటా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు పలు కార్యక్రమాలు కొనసాగిస్తున్నాయి.



నేడు ప్రపంచ నిమోనియా దినోత్సవం

నిమోనియా (నిమ్ము) అనేది ఊపిరితిత్తులకు సంబంధించిన ఇన్ఫెక్షన్. నిమోనియాతో ఊపిరితిత్తుల్లో అవరోధం ఏర్పడి శ్వాసలో ఇబ్బందులు తలెత్తుతాయి. బ్యాక్టీరియా లేదా వైరస్‌ల వద్ద ఇది సోకుతుంది. పిల్లల నుంచి పెద్దల వరకూ ఎవ్వరికైనా ఈ వ్యాధి సోకే అవకాశాలు ఉన్నాయి. ఈ వ్యాధి ఎక్కువగా చిన్న పిల్లలు, వృద్ధులు, తక్కువ రోగ నిరోధక శక్తి (ఇమ్యూనిటీ) ఉన్న వారికి త్వరగా వ్యాప్తిస్తుంది. బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్ వంటి వివిధ సూక్ష్మ క్రిములు కారణం. నివారించటానికి సరైన వ్యాక్సినేషన్, మంచి ఆహారం, శుభ్రమైన వాతావరణం, సమయానికి వైద్యం అందించటం చాలాముఖ్యం. యాంటీబయోటిక్స్, వ్యాక్సినేషన్, వెంటిలేషన్ వంటి చికిత్సలు అందిస్తే త్వరగా కోలుకునే అవకాశం ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగానూ, మనదేశంలోనూ 20 శాతం పిల్లలు ఈ వ్యాధి భారినపడుతున్నారు. ఏటేటా మనదేశంలో ఐదేళ్లలోపు చిన్నారులు ఈ వ్యాధి భారినపడి సుమారు 70 వేలమందికిపైబడి మరణిస్తుండగా అందులో 17.1 శాతం నిమోనియా మృతులే ఉంటున్నారు. సగటున ప్రతి 1000 ఐదేళ్లలోపు చిన్నారుల్లో 37 మంది మృతి చెందుతున్నారు. మన రాష్ట్రంలోనూ 35 మంది మృత్యువాత పడుతున్నట్లుగా గణాంకాలు చెబుతున్నాయి. న్యూమోసిల్ టీకా రాకతో చిన్నారుల మరణాలకు అడ్డుకట్ట వేయొచ్చు. నిమోనియా చికిత్సతో తగ్గించగలిగిన వ్యాధే. లక్షణాలను గమనించటం, సకాలంలో వైద్యులను సంప్రదించటం, సరైన చికిత్సలు తీసుకోవటం ద్వారా ఆరోగ్యానికి హాని కల్గించే పరిస్థితుల నుంచి బయటపడొచ్చు. ముందు జాగ్రత్తలు కూడా ముఖ్యమే. వ్యాధి నిరోధక వ్యాక్సిన్లు, సరైన ఆరోగ్య సంరక్షణ ద్వారా ఈ వ్యాధిని చాలావరకూ నియంత్రించొచ్చు. సరైన సమయంలో చికిత్సలు తీసుకోకపోతే సెప్సిస్, మాడ్స్ (ఇన్ఫెక్షన్ ఇతర అవయవాలకు పాకడం) వంటివి వచ్చే అవకాశం ఉంది.

చలికాలం మరింత ఉధృతం

మిగతా కాలాలతో పోలిస్తే నిమోనియా బాధితులు చలికాలం మరింత ఇబ్బందులను ఎదుర్కొంటారు. విపరీతమైన మంచు, చలివాతావరణంతో జలుబు, దగ్గు పెరిగి శ్వాసతీసుకోవటంలో తరచూ ఇబ్బందులు ఎక్కువవుతుంటాయి. ఇలాంటి సమయంలో కాస్త వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవటం, కాచి చల్లార్చిన నీటిని తాగటం ఎంతో ముఖ్యం. కాలుష్య ప్రాంతాలకు వెళ్లటాన్ని తగ్గించాలి. ఇంటి పరిసరాల్లో మంచి పరిశుభ్రతా వాతావరణం ఉండేలా చూసుకోవాలి. స్వచ్ఛమైన గాలి వచ్చేలా ఇంటి వాతావరణంలో మార్పులు చేసుకోవాలి. రక్షిత మంచినీటినే తాగాలి. కలుషిత, పాడైన ఆహార పదార్థాలను తీసుకోవద్దు. ధుమ్మూ, ధూళి వాతావరణానికి దూరంగా ఉండాలి.

కారకాలు ఏమిటంటే...

నిమోనియా వివిధ రకాల సూక్ష్మజీవులు, ప్రధానంగా బ్యాక్టీరియా, వైరస్‌లు, ఫంగస్ కారణంగా కల్గుతుంది.

బ్యాక్టీరియా: స్ట్రెప్టోకోక్కస్ న్యుమోనియా, టిబి

వైరస్‌లు : ఇన్ఫ్లుయెంజా వైరస్, రేస్పిరేటరీ సింకిటియల్ వైరస్ (ఆర్ఎస్‌వి), సార్స్-కోవ్-2 (కరోనా వైరస్)

ఫంగస్ : హిస్టోప్లాస్మోసిస్, కోక్సిడియోమైకోసిస్, క్రిప్టోకోక్కోసిస్.

బాక్టీరియల్ న్యుమోనియా లక్షణాలు ఇవీ...

- అధిక జ్వరం (102 ఫా.హీ కంటే ఎక్కువ)
- కఫంతో కూడిన దగ్గు
- ఊపిరితిత్తుల్లో నొప్పి (ఛాతీనొప్పి)
- శరీరంలో కండరాల నొప్పులు, శక్తి తగ్గడం
- శ్వాసలో ఇబ్బంది, ఊపిరి తీసుకోవటానికి కష్టమవ్వడం

వైద్యపరీక్షలు

శారీరక పరీక్షలు : రోగి ఆరోగ్య వివరాలు, లక్షణాలు, శారీరక పరీక్షలు

ఛాతీ ఎక్స్-రే : ఛాతీలో ఇన్ఫెక్షన్ లేదా ఇన్ఫ్లమేషన్ ఉందో లేదో నిర్ధారించటానికి చేస్తారు

కఫ పరీక్షలు : కఫంలో ఉన్న సూక్ష్మజీవులను గుర్తించటం

రక్త పరీక్షలు : సిబిపి, సిఆర్‌పి ఇన్ఫెక్షన్ స్థాయి

హైరిస్క్ గ్రూపులివే...

ఐదేళ్లలోపు చిన్నారుల్లో ఛాతీనొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటే వెంటనే పెద్దలు అప్రమత్తం కావాలి. ఊపిరితిత్తుల్లోని ఇన్ఫెక్షన్ శరీరమంతటా వ్యాపించడానికి రోజుల నుంచి వారాల వరకు పట్టొచ్చు. 65 సంవత్సరాలపైబడిన వారిలోనూ, ఐదేళ్లలోపు పిల్లలు, ఆస్తమా వంటి వ్యాధులతో బాధపడే పడేవారు, ఎయిడ్స్, క్యాన్సర్ రోగులు, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండేవారు త్వరగా ఈ వ్యాధికి ప్రభావితమవుతారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- దీర్ఘకాలిక రోగులు క్రమం తప్పకుండా మందులు వాడాలి
- విశ్రాంతి ఎక్కువగా తీసుకోవాలి
- ఒత్తిడి రహిత జీవితాన్ని గడపాలి
- దగ్గేటప్పుడు, తుమ్మేటప్పుడు మాస్క్ ధరించాలి
- చేతులను తరచూ కడుక్కోవాలి
- ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండాలి
- కాలుష్యానికి దూరంగా ఉండాలి
- క్రమం తప్పకుండా వ్యాక్సినేషన్ చేయించుకోవాలి (నిమోకోకల్, ఫ్లూవ్యాక్సిన్)




చికిత్సలు

బాక్టీరియల్ : యాంటీబయాటిక్స్. లక్షణాల తీవ్రత తగ్గించటానికి అదనపు చికిత్సలు కూడా ఇవ్వొచ్చు.

వైరల్ : విశ్రాంతి, ద్రవ పదార్థాలతోపాటు లక్షణాలను తగ్గించేందుకు మందులు దోహదపడతాయి. కొంతమందిలో యాంటీ వైరల్ మందులు కూడా ఉపయోగపడతాయి.

ఫంగల్ : యాంటీ ఫంగల్ మందులు వాడాలి. ఫంగల్ ఇన్ఫెక్షన్ తీవ్రతను తగ్గించడానికి ప్రత్యేక చికిత్సలు అవసరం.

రోగిలో తీవ్రమైన నిమోనియా లక్షణాలున్నప్పుడు ఆక్సిజన్ సహాయం అవసరం. ఎన్ఐవి, ఇంకా తీవ్రమైన సందర్భాల్లో ఐసియు, వెంటిలేటర్ సహాయం ఇస్తారు.



-డాక్టర్
ఎస్.వి.శివప్రసాద్‌రెడ్డి
MD, FIP (Italy),
కన్సల్టెంట్ ఇన్టర్వెన్షనల్ పల్మనాలజిస్ట్, అలర్జీ స్పెషలిస్ట్, సెంటినీ సిటీ హాస్పిటల్స్, విజయవాడ.
సెల్ : 9885371468

పారిశ్రామిక సమ్మిట్ పేరిట

కార్పొరేట్లకు వరాలు.. కార్మికులపై భారాలా ?

- 'ఆంధ్రప్రదేశ్ లేబర్ సమ్మిట్-2025'లో పలువురు వక్తలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

పారిశ్రామిక సమ్మిట్ పేరిట కార్పొరేట్లకు వరాలు అందిస్తూ కార్మికులపై భారాలు మోపుతున్నారని పలువురు వక్తలు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తోన్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మికులంతా ఐక్యమై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ నెల 14, 15 తేదీల్లో విశాఖలో జరుగుతున్న పారిశ్రామికవేత్తల సమ్మిట్‌కు ప్రత్యామ్నాయంగా సిఐటియు విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో, సిఐటియు అఖిల భారత మహాసభ సందర్భంగా మంగళవారం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో 'ఆంధ్రప్రదేశ్ లేబర్ సమ్మిట్- 2025' పేరిట సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ద్రవిడ యూనివర్సిటీ పూర్వ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ కెఎస్.చలం మాట్లాడుతూ... రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తూ కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందన్నారు. అందువల్ల దేశంలోని వివిధ సంస్థలలో పనిచేస్తున్న 31 కోట్ల మంది కార్మికులకు ఎటువంటి రక్షణ, భద్రత లేకుండా పోయిందన్నారు. కర్మాగారాల్లో పని చేసే వారు మాత్రమే కార్మికులు కాదని, శ్రమను నమ్ముకొని పనిచేస్తూ, మానవ వనరుల అభివృద్ధికి దోహదపడే వారంతా కార్మికులేనని తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ప్రారంభంలో అనేక పరిశ్రమలు ప్రభుత్వ రంగంలో వచ్చాయని, వీటితో దేశానికి ఆదాయం వచ్చిందని వివరించారు. కేంద్రంలో బిజెపి వచ్చిన తర్వాత వాటిని నిర్వీర్యం చేస్తూ పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తోందని విమర్శించారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేసేందుకు పూనుకోవడం దుర్మార్గమన్నారు. 'కష్టం మాది - సంపద మీదా' అన్న నినాదంతో కార్మిక వర్గం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.



లేబర్ సమ్మిట్‌లో మాట్లాడుతున్న ప్రొఫెసర్ కెఎస్.చలం

మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ మాట్లాడుతూ... రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలతో నిర్వహిస్తున్న సమ్మిట్ ద్వారా పెట్టుబడులు వస్తాయని, లక్షలాది మందికి ఉపాధి వస్తుందని చెప్పడం పూర్తిగా అబద్ధమన్నారు. గత పదేళ్లలో విశాఖపట్నంలో అనేక సమ్మిట్లు నిర్వహించారని, వాటి కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేశారని అన్నారు. ఈ క్రమంలో ఎన్ని పరిశ్రమలు వచ్చాయి ? ఎంతమందికి ఉపాధి లభించింది ? అని ప్రశ్నించారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో ఉద్యోగులను బలవంతంగా తొలగిస్తోందన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్పొరేట్ కంపెనీలకు కారు చౌకగా భూములను కట్టబడుతోందన్నారు. రైటర్స్ అకాడమీ చైర్మన్ వివి.రమణమూర్తి మాట్లాడుతూ... వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను మూసివేయాలని కుట్ర పన్నుతూ ప్రైవేటు మిట్టల్ కంపెనీకి ఆగమేఘాల మీద అన్ని అనుమతులు ఇస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ అధ్యక్షతన సాగిన ఈ సమ్మిట్‌లో ప్రొఫెసర్ నిర్మల, ఎఐటియుసి జాతీయ ఉపాధ్యక్షులు డి.ఆదినారాయణ, జిల్లా కార్యదర్శి జిఎస్‌జె.అచ్యుతరావు, ఐఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నాగభూషణం, స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జె.అయోధ్యరామ్, పలు కార్మిక, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సాధన షురూ

- 14నుంచి దక్షిణాఫ్రికాతో తొలిటెస్ట్
- రెండో టెస్ట్ అరగంట ముందే ప్రారంభం





కోల్‌కతా: ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యుటిసి) టైటిల్ విజేత దక్షిణాఫ్రికాతో టెస్ట్ సిరీస్‌కు టీమిండియా సిద్ధమవుతోంది. ఆస్ట్రేలియా పర్యటనలో టి20 సిరీస్‌లో నిరాశపరిచిన కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సుదీర్ఘ ఫార్మాట్‌లో భారీ స్కోర్లు చేయాలనే పట్టుదలతో ఉన్నాడు. దీంతో మంగళవారం ఉదయం సహచరుల కంటే ముందే నెట్స్‌లో బ్యాటింగ్ ప్రాక్టీస్‌తో చెమటోడ్చాడు. ఓపెనర్ యశస్వీ జైస్వాల్ కూడా బ్యాటింగ్ సాధన చేశాడు. బుమ్రా, సిరాజ్, కుల్దీప్, జడేజా, సుందర్ బౌలింగ్ ప్రాక్టీస్ చేయగా.. మిగిలిన వారు పిచ్ స్వభావాన్ని పరిశీలించారు. కరోనా తర్వాత ఈడెన్స్‌లో ఒక టెస్ట్ జరగడం ఇదే తొలిసారి. దాంతో.. అభిమానులు భారీగా స్టేడియానికి తరలివచ్చే అవకాశముంది. రెండో దఫా బెంగాల్ క్రికెట్ సంఘం అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన సౌరవ్ గంగూలీ మ్యాచ్‌కు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించాడు. తొలి టెస్టుకు మరో రెండు రోజులే మిగిలి ఉన్న నేపథ్యంలో కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ పిచ్‌ను కోచ్ గంభీర్‌తో కలిసి గిల్ పరిశీలించాడు. స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో క్లీన్‌స్వీప్ తర్వాత మళ్లీ విజయాల బాట పట్టాలని టీమిండియా దృఢ సంకల్పంతో ఉంది. డబ్ల్యుటిసి తొలి పోరులో ఇంగ్లండ్ గడ్డపై సిరీస్ సమం చేసిన శుభ్‌మన్ గిల్ బృందం.. వెస్టిండీస్‌పై క్లీన్‌స్వీప్ చేసి డబ్ల్యుటిసి పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో నిలిచింది. ఇక తెంబా బవుమా నేతృత్వంలోని పటిష్టమైన సఫారీల జట్టుకు చెక్ పెడితే సమీకరణాలు మారనున్నాయి. భారత్, దక్షిణాఫ్రికాల జట్ల మధ్య నవంబర్ 14న ఈడెన్ గార్డెన్స్‌లో తొలి టెస్టు ప్రారంభం కానుంది.

గౌహతి టెస్ట్ అరగంట ముందే ప్రారంభం

గౌహతి వేదికగా జరిగే రెండో టెస్ట్ అరగంట ముందే ప్రారంభం కానుంది. ఈశాన్యప్రాంతమైన గౌహతిలో తొందరగా చీకటి పడనుంది. అందుకే.. మ్యాచ్ వేళల్లో మార్పులు చేశామనిబిసిసిఐ కార్యదర్శి దేవజిత్ సైకియా మంగళవారం తెలిపారు. అలాగే ఉదయం 11కే లంచ్ అంటే ఆటగాళ్లు కొంత అసౌకర్యానికి గురవుతారని, ముందే టీ బ్రేక్‌ను ఇవ్వా లని నిర్ణయించామన్నారు. 'చలికాలం కాబట్టి ఈశా న్య ప్రాంతంలో సూర్యోదయం, సూర్యాస్తమయం త్వరగా జరుగుతాయి. సాయంత్రం నాలుగుకే చీకటి పడడం మొదలవుతుంది. కాబట్టి.. మ్యాచ్ వేళల్లో మార్పులు చేయాల్సివచ్చింది' అని సైకియా వెల్లడించాడు.


8:30 గంటలకే టాస్..

ఇప్పటివరకూ టి20లకు మాత్రమే వేదికైన గౌహతిలో టెస్ట్ జరగడం ఇదే తొలిసారి. నవంబర్ 22 శనివారం మ్యాచ్ అరగంట ముందుగానే ప్రారంభించనున్నారు. ఉదయం 8:30 గంటలకు టాస్ వేస్తారు. 9 గంటలకు తొలి బంతి పడుతుంది. ఆపై రెండు గంటలకు అంటే.. 11 గంటలకు టీ బ్రేక్ 20 నిమిషాలు ఇస్తారు. అనంతరం.. మధ్యాహ్నం1:20 గంటలకు భోజన విరామం ప్రకటిస్తారు. నలభై నిమిషాల బ్రేక్ తర్వాత ఆట

'ఎస్ఎస్ఎంబి 29' 'సంచారీ-సంచారీ'



రాజమౌళి, మహేష్ బాబు కాంబినేషన్‌లో వస్తోన్న 'ఎస్-ఎస్ఎంబి 29' చిత్ర 'గ్లోబ్ ట్రాటర్' ఈవెంట్ నవంబర్ 15న జరగనుంది. ఈ సందర్భంగా తాజాగా ఈ చిత్రం నుండి 'గ్లోబ్ ట్రాటర్' థీమ్ సాంగ్‌ని చిత్రబృందం విడుదల చేసింది. ఎం.ఎం. కీరవాణి స్వరపరిచిన ఈ థీమ్ సాంగ్‌ని శ్రుతి హాసన్ ఆలపించారు. 'సంచారీ-సంచారీ' అంటూ సాగే ఈ పాటని లిరిసిస్ట్ చైతన్య ప్రసాద్ రాశారు.



టైటిల్ ప్రోమో విడుదల

రామ్ పోతినేని హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'ఆంధ్ర కింగ్ తాలూకా'. ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఉపేంద్ర కీలక పాత్రలో కనిపించబోతున్నారు. తాజాగా చిత్రబృందం ఈ సినిమా టైటిల్ ప్రోమోను విడుదల చేసింది. 'ఫస్ట్ డే ఫస్ట్ షో' సాంగ్ ప్రోమోను నేడు(బుధవారం) విడుదల చేయబోతున్నట్టు ప్రకటించింది. ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుండగా, పి.మహేశ్ బాబు ('మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి" ఫేమ్) దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీని నవంబర్ 28న థియేటర్లలో రిలీజ్ చేయనున్నారు.

ఐశ్వరీ థోమర్‌కు రజతం

- ప్రపంచ రికార్డు సమం
- ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ షూటింగ్



కైరో: ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత షూటర్లు అదరగొడుతున్నారు. మంగళవారం జరిగిన పురుషుల 50మీ. రైఫిల్-3 పొజిషన్‌లో ఐశ్వరీ థోమర్ రజత పతకంతో మెరిసాడు. ఈ క్రమంలో ప్రపంచ రికార్డు స్కోర్‌ను సమం చేశాడు. అర్హత రౌండ్‌లో ఐశ్వరీ థోమర్ రెండో స్థానంలో నిలిచి ఫైనల్‌కు చేరి.. ఆ స్థాయి ప్రదర్శనను ఫైనల్లోనూ కనబరిచాడు. చైనాకు చెందిన యుకున్ లీ(467.1పాయింట్లు) స్వర్ణ పతకాన్ని ఖాయం చేసుకోగా.. ఐశ్వరీ థోమర్ 466.9పాయింట్లు రెండోస్థానంలో నిలిచి రజత పతకాన్ని సాధించాడు. ఇక ఫ్రాన్స్‌కు చెందిన రోమన్ అప్రెరీ(454.8) కాంస్య పతకాన్ని చేజిక్కించుకున్నాడు. భారత్‌కే చెందిన నీరజ్ కుమార్ 432.6 పాయింట్లు ఐదోస్థానానికి పరిమితమయ్యాడు. 24ఏళ్ల ఐశ్వరీ థోమర్ క్వాలిఫికేషన్ రౌండ్‌లో 597.40పాయింట్లతో ప్రపంచ రికార్డును సమం చేయగా... నీరజ్ 592పాయింట్లతో పతక పోరుకు అర్హత సాధించాడు.

అబుదాబిలో ఐపిఎల్ 2026 వేలం?

- 15న ఫ్రాంచైజీలు విడుదల చేసే ఆటగాళ్ల ప్రకటన



ముంబయి: అబుదాబి వేదికగా డిసెంబర్‌లో ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్) సీజన్-2026 వేలం జరగనుంది. అదే జరిగితే ఐపిఎల్ వేలం విదేశాల్లో జరగడం మూడోసారి అవుతుంది. 2023లో దుబాయ్, 2024లో జెడ్డా(సౌదీ అరేబియా) వేదికగా ఐపిఎల్ వేలం నిర్వహించగా.. ఈసారి కూడా విదేశాల్లో నిర్వహిస్తే టోర్నీకి మరింత ఆదరణ పెరుగుతుందని బిసిసిఐ భావిస్తోంది. డిసెంబర్ 14 నుంచి 17వరకు వేలం నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు సమాచారం. ఈనెల 15లోపు 10 ఫ్రాంచైజీలు విడుదల చేసే ఆటగాళ్ల జాబితాను ప్రకటించాల్సి ఉంది. చెన్నై సూపర్ కింగ్, రాజస్తాన్ రాయల్స్ జట్ల మధ్య రవీంద్ర జడేజా, సంజు శాంసన్‌ల మధ్య హై ప్రొఫైల్ ట్రేడ్ జరిగిన క్రమంలో ఈసారి జరిగే మినీ వేలానికి ప్రాధాన్యత సంతరించుకుంది. వీరు రూ.18కోట్ల బ్రాండ్ విలువను కలిగి ఉన్నారు.

ఐదుగురు ఆటగాళ్లను విడుదల చేయనున్న పంజాబ్

2025 సీజన్ రన్నరప్ పంజాబ్ కింగ్స్ మినీ వేలానికి ముందు ఐదుగురు ఆటగాళ్లను విడుదల చేయనున్నట్లు సమాచారం. కోచ్ రికీ పాంటింగ్, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తాము విడుదల చేసే ఆటగాళ్లపై ఒక అవగాహనకు వచ్చినట్లు సమాచారం.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68